ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 20.10.2024 | సంపుటి : 11 సంచిక : 99 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## కెనడాది అదే పంథా..

**భారత దౌత్యవేత్తలపై నిఘా ఉంచాం**

**విదేశాంగమంత్రి మెలానీ జోలీ ప్రకటన**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్‌తో దౌత్యసంబంధాలు తీవ్ర స్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పులేదు. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై

మిగతా 2లో..

# మోసగాళ్ల ఉచ్చులో నిరుద్యోగ యువత పడొద్దు

## తరచూ పరీక్షల వాయిదా మంచిది కాదు



- నోటిఫికేషన్ ఇచ్చాక నిబంధనలు మారిస్తే కోర్టులు కొట్టివేస్తాయి
- ఉద్యోగాల భర్తీపై చిత్తశుద్ధి చూపని గత ప్రభుత్వం
- ఎవరూ బాధపడొద్దనే వేగంగా నియామకాల భర్తీ చేస్తున్నాం
- శాంతిభద్రతలు బాగున్నాయి కాబట్టే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయ్..
- పోలీస్ డ్యూటీమీట్ ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** గ్రూప్ 1విద్యార్థులు ఆందోళనలు విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మోసగాళ్ల మాటలు విని నిరుద్యోగులు మోసపోవద్దని కోరుతున్నానని అన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించవద్దని ఆదేశించారు. నిరుద్యోగుల పట్ల మానవత్వంతో మెలగాలని కోరుతున్నానని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమిలో పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమం జరగ్గా, ముగింపు కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనపై స్పందించారు. తరచూ పరీక్షల వాయిదాల వల్ల విద్యార్థులు నష్టపోతారు. గతంలో అభ్యర్థులు ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లు, లైబ్రరీల చుట్టూ తిరిగారు. వాయిదాల వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఉంటుంది. ఏళ్ల తరబడి పరీక్షలకు సిద్ధమవుతుంటే తల్లిదండ్రులు బాధపడతారు. ఎవరూ బాధపడొద్దనే వేగంగా

మిగతా 2లో..

## మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగానే రైతుభరోసా

**వచ్చే సీజన్ నుంచి పంటబీమా**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ మంత్రివర్గ ఉపసంఘం నివేదిక వచ్చిన తర్వాత రాబోయే సీజన్ నుంచి రైతుభరోసా పథకం అమలు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట బీమా పథకం వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని వెల్లడించారు.

మిగతా 2లో..

## గాంధీ కుటుంబాలవి త్యాగాలు కేసీఆర్‌వి దోపిడీలు..

**హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది**

**రాజీవ్ సద్భావనా యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణను దోపిడీ చేసిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే

మిగతా 2లో..

# నెలాఖరులోగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

**ప్రతి నియోజకవర్గానికి 4 వేల గృహాలు అందిస్తాం**

**నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ నెలాఖరులోగా మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 నుంచి 4,000 గృహాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. రానున్న నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా పేదలకు అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తామని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెడతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని దశదిశలా అభివృద్ధి చేస్తానమి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ దోపిడీతో మిగుల రాష్ట్రం కాస్తా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు.

## జీవో 29 రద్దుపై విద్యార్థుల ఆందోళన

**చలో సెక్రేటరియట్ ఉద్రిక్తం .. కేంద్రమంత్రి బండి సంజయ్ అరెస్టు**

**గ్రూప్ 1 అభ్య ర్థుల ఆందోళనతో అశోక్ నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. నిరసనకు కేంద్రమంత్రి బండి మద్దతు తెలిపారు.**



వార్త 12లో

## విశాఖ శారద పీఠానికి భూ కేటాయింపు రద్దు

**వైకాపా ప్రభుత్వం ఇచ్చిన స్థలం అనుమతిని నిలిపివేస్తూ ఉత్తర్వులు**

**అమరావతి(జనంసాక్షి):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న విశాఖపట్నంలోని శారదా పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతికి చంద్రబాబు ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. గత ప్రభుత్వం విశాఖపట్నంలో ఈ పీఠానికి 15 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అందుకు సంబంధించిన అనుమతులను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు చంద్రబాబు ప్రభుత్వం శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నంలో శారదా పీఠానికి 15 ఎకరాలను కేటాయిస్తూ గత జగన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ స్థలం విలువ రూ. 220 కోట్ల ఉంటుందని ఆరోపణలు వచ్చాయి. నాటి జగన్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్ర ఆరోపణలు సైతం వ్యక్తమైన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆంధ్ర ఓటరు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో గత జగన్



మిగతా 2లో..



## మూసీ పేరిట లూటీ

**నదీశుద్ధికి మురికినీటి యంత్రాలను ఉపయోగించండి**

**దానికోసం లక్షల కోట్ల అనవసర ఖర్చు ఎందుకు ?**

**బండి సంజయ్‌కు గ్రూప్ పరీక్షల గురించి ఏం తెలుసు?**

**రైతుభరోసా ఇవ్వనందుకు నేడు నిరసనలకు కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్(జనంసాక్షి):** మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. మూసీ బఫర్ జోన్‌లో

మిగతా 2లో..

## ఆదివాసీ హక్కులను హరిస్తున్నారు

**అధికారంలోకి వస్తే రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేస్తాం**

**గిరిజనుల మూలాల బోధనలో మన విద్యావిధానం విఫలమైంది**

**కులగణన సమాజానికి ఎక్స్- రే లా పనిచేస్తుంది**

**రాంచీ(జనంసాక్షి):** త్వరలో ఝూర్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే రాంచీలో ఏర్పాటు చేసిన 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్' సభలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీఏ సర్కారుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివాసీల గురించి బోధించడంలో మన విద్యావ్యవస్థ విఫలమైందని వ్యాఖ్యానించారు.వారి హక్కులను హరిస్తున్నారు. "గిరిజనుల చరిత్ర, వారసత్వం, సంస్కృతి, వైద్య విధానాలను భాజపా నాశనం చేసేందుకు ప్రయత్నిస్తోంది. దళితులు, గిరిజనులు, వెనకబడిన వర్గాల వారిని గౌరవిస్తున్నట్లు ప్రధాని మోదీ చెబుతున్నారు. కానీ, ఆయన మీ హక్కులను హరిస్తున్నారు. సంస్థల నుంచి బహిష్కరిస్తున్నారు. ఆర్థిక శాఖలో ఒక్క దళితుడు, గిరిజనుడు లేడు. ఆదివాసీల మూలాల గురించి బోధించడంలో మన విద్యా విధానం విఫలమైంది. మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని అన్ని

మిగతా 2లో..




'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో రాహుల్ గాంధీ

## జాతీయ మహిళా కమిషన్ నూతన చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్

**ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్**

**మూడేళ్లపాటు పదవిలో కొనసాగేలా ఉత్తర్వులు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** జాతీయ మహిళా కమిషన్ కొత్త చైర్‌పర్సన్‌గా విజయ కిషోర్ రహాట్కార్ ను కేంద్ర ప్రభుత్వం శనివారంనాడు నియమించింది. నేషనల్ కమిషన్ ఫర్ ఉమన్ యాక్ట్- 1990లోని సెక్షన్ 3 కింద ఈ నియామకం జరిపినట్టు ఒక నోటిఫికేషన్‌లో కేంద్రం తెలిపింది. ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్‌గా మూడేళ్లు పాటు ఆమె ఈ పదవిలో ఉంటారు. రహాట్కార్‌తో పాటు ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలిగా డాక్టర్ అర్చన మజుందార్‌ను కూడా కేంద్రం నియమించింది. మజుందార్ నియామకం కూడా మూడేళ్ల పాటు కొనసాగుతుంది. ఎన్‌సీడబ్ల్యూ 9వ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తు?న్న విజయా రహాట్కర్ దీనికి ముందు మహారాష్ట్ర స్టేట్ కమిషన్ ఫర్ ఉమన్ చైర్‌పర్సన్‌గా 2016-2021 వరకూ సేవలందించారు. పోక్సో, యాంటీ ట్రిపుల్ తలాక్ చర్యలు, యాంటీ ఉమన్ ట్రాఫికింగ్ యూనిట్ల వంటి

మిగతా 10లో..

## యాహ్యా సిన్వర్ మరణించినా.. పోరాటం ఆగదు

**ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ**



**టెహ్రాన్(జనంసాక్షి):** హమాస్ మిలిటెంట్ సంస్థ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ దళాలు హతమార్చడంపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. సిన్వర్ మృతి బాధ కలిగిస్తోంది.. అయినప్పటికీ అతడు అమరుడు కావడంతో అంతా అయిపోయినట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ దాడిలో అతడు చనిపోయినా హమాస్ ఇంకా ఉనికిలోనే ఉందని.. ఎప్పటికీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'శత్రువులు తమపై విపరీత దాడులకు పాల్పడుతున్నా సిన్వర్ దృఢ సంకల్పంతో వారికి ఎదురు నిలిచారు. వారి వ్యూహాలకు దీటుగా బదులిచ్చారు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిపిన దాడులకు సూత్రధారిగా వ్యవహరించి ఇజ్రాయెల్‌ను ఆయన దెబ్బ కొట్టిన తీరును ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదు' అని ఖమేనీ అన్నారు. ఇజ్రాయెల్- హెజ్ బొల్లాల మధ్య జరుగుతున్న పోరులో హమాస్ చీఫ్ నస్రల్లా మరణం తర్వాత లెబనాన్‌లోకి తన బలగాలను పంపేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆ దేశ ఉన్నతస్థాయి అధికారిని ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఇటీవల ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడికి దిగిన సంగతి తెలిసిందే. దాదాపు 200 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. అనంతరం దీనిపై ఖమేనీ స్పందిస్తూ హమాస్ అప్పటి అధినేత ఇస్మాయెల్ హనియా, హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, నిల్ఫోరూషన్ మరణానికి ప్రతీకారంగా ఈ దాడులు చేపట్టినట్లు ప్రకటించారు. అయితే ఇరాన్ తమపై చేసిన క్షిపణుల దాడికి ప్రతీకారం

మిగతా 2లో..

## దద్దరిల్లిన గాజా

**ఇజ్రాయెల్ తాజా దాడుల్లో 33 మంది మృతి**

**85 మందికి తీవ్ర గాయాలు**

**గాజాస్ట్రిప్(జనంసాక్షి):** గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఉత్తర గాజాలో జరిపిన వైమానిక దాడుల్లో 33 మంది పాలస్తీనా వాసులు మృతి చెందారు. ఈ మేరకు అక్కడి అధికారిక వార్తా సంస్థ వెల్లడించింది. ఉత్తర గాజాలోని జబాలియా శిబిరంపై శుక్రవారం రాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. మృతుల్లో 21 మంది మహిళలే కావడం గమనార్హం. ఈ దాడుల్లో కనీసం 85 మందికి తీవ్ర గాయాలయ్యాయి. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని పోయారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇప్పటివరకు 42,500 మందికి పైగా మృతి చెందినట్లు గాజా ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

మిగతా 2లో..

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ

**ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం తీర్మానం**

**ఆమోదించిన లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా**



**శ్రీనగర్(జనంసాక్షి):** జమ్మూకశ్మీర్‌కురాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు. ఈ అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు క్యాబినెట్ సమావేశంలో ఓ అంగీకారానికి వచ్చారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి త్వరలో ఢిల్లీ వెళ్లనున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా..మొదటి శాసనసభ సమావేశం నవంబర్ 4న జరగనున్నట్లుగా క్యాబినెట్ పేర్కొంది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించేందుకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించాలని సిఫార్సు చేసింది. శాశ్వత స్పీకర్ ఎన్నికయ్యే వరకూ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన

మిగతా 2లో..

## 'పొత్తు'పొడుపులు

**ఝార్ఖండ్‌లో జట్టుకట్టిన కాంగ్రెస్, జెఎంఎం • 70 సీట్లలో కలిసి పోటీ..**

**రాంచీ(జనంసాక్షి):** ఝూర్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. అధికార కూటమి పార్టీలైన జేఎంఎం, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. 81 అసెంబ్లీ స్థానాలకుగానూ 70చోట్ల ఈ రెండు పార్టీలు అభ్యర్థులను నిలబెడతాయని ఝూర్ఖండ్

మిగతా 2లో..



## దేశరాజకీయాలను శాసించే 'మహా'ఎన్నికలు



- సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్
- మహా వికాస్ అఘాడీ పొత్తులో ఎస్పీకి 12 సీట్లు

**ముంబయి(జనంసాక్షి):** మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రతిపక్ష 'మహా వికాస్ అఘాడీ' సీట్ల పంపకంలో భాగంగా సమాజ్‌వాదీ పార్టీకి 12 స్థానాలు ఇవ్వాలని కోరినట్లుగా సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీకి బలమున్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. మహారాష్ట్రలోని ధూలే నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా ఇర్షాద్ జహాగీర్దార్‌ను ప్రకటిస్తున్నట్లుగా

మిగతా 2లో..

### విశాఖ శారద పీఠానికి

## భూ కేటాయింపు రద్దు

ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు, అవినీతి, అక్రమాలపై కూటమి ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. అందులోభాగంగా గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను రద్దు చేసింది. అందులోభాగంగా శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతికి కేటాయించిన స్థలానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేసింది. ఈ అనుమతులకు సంబంధించిన రద్దు ఉత్తర్వులు సోమవారం వెలువడే అవకాశముందని సమాచారం. 2014 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా పరిమితమయ్యారు. ఇక 2019 ఎన్నికల్లో అధికారం పీఠం అందుకునేందుకు ఆయన తీవ్రంగా ప్రయత్నించారు. ఆ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర సైతం చేశారు. అందులోభాగంగా తాను హిందువుననే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అలా విశాఖలోని శారదాపీఠం శ్రీశ్రీశ్రీ స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి దోస్తీ కుదిరింది. ఆయనతో కలిసి తిరుమల శ్రీవారిని సైతం వైఎస్ జగన్ చేసుకున్నారు. ఇక 2019 ఎన్నికల్లో జగన్ పార్టీ 151 స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికల ఫలితాలపై స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి సైతం స్పందించారు. రాష్ట్రానికి వైఎస్ జగన్ అవసరం చాలా ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఆ తర్వాత.. విశాఖలోని శారదాపీఠానికి నాటి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులే కాదు... ఉన్నతాధికారులు సైతం క్యూ కట్టారు. అయితే గతంలో విశాఖపట్నం నగర శివారులో ఈ శారదా పీఠం ఉండేది. ఇక జగన్ ప్రభుత్వం.. ఈ శారదా పీఠానికి 15 ఎకరాలు కేటయించింది. ఈ కేటాయింపులపై విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అలాగే తెలంగాణ సీఎం కేసీఆర్ సైతం హైదరాబాద్ నగర శివారులో విలువైన భూములను శారదా పీఠానికి కేటాయించారు. ఈ వ్యవహారంపై కూడా ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా ఈ శారదా పీఠాధిపతి ఆధ్వర్యంలో మరోసారి అధికారం కోసం కేసీఆర్ యాగం సైతం నిర్వహించిన సంగతి తెలిసిందే.

### దద్దరిల్లిన గాజా

మరోవైపు, ఇజ్రాయెల్‌పై సిరియా వైమానిక దాడులకు యత్నించింది. తమ భూభాగాన్ని లక్ష్యంగా చేసుకుని జరిపిన వైమానిక దాడులను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. అది తమ భూభాగంలోకి ప్రవేశించకముందే దాన్ని కూల్చివేసినట్లు పేర్కొంది. ఇరాన్ మద్దతుతోనే సిరియా ఈ డ్రోన్లను ప్రయోగించిందని తెలిపింది.

### యాహ్యా సిన్వర్ మరణించినా..
### పోరాటం ఆగదు

తీర్చుకోవడానికి సిద్ధమవు తున్నట్లుగా ఇజ్రాయెల్ పేర్కొంది. అదే జరిగితే తమ స్పందన మరింత తీవ్రంగా ఉంటుందని టెహ్రాన్ ఇప్పటికే హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు వార్తలు వచ్చాయి.

### కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా
## పునరుద్ధరణ

జమ్మూకశ్మీర్ తొలి ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) నాయకుడు ఒమర్ అబ్దుల్లా(54) ప్రమాణం చేశారు. అయితే జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2009 నుంచి 2014 వరకు ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019లో అధికరణం 370తో పాటు.. జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదాను కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. 90 స్థానాల శాసనసభలో ఎన్‌సీ 42 సీట్లలో, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది. అబ్దుల్లా కుటుంబం నుంచి సీఎంగా పగ్గాలు చేపట్టిన మూడో వ్యక్తి ఒమర్ అబ్దుల్లా. తాత షేక్ అబ్దుల్లా, తండ్రి ఫరూక్ అబ్దుల్లా కూడా గతంలో సీఎంగా విధులు నిర్వహించారు. ఇటీవల జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) విజయం సాధించిన అనంతరం ఒమర్ అమర్ అబ్దుల్లా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలనే డిమాండే తొలి క్యాబినెట్ తీర్మానమని పేర్కొన్నారు.

### మంత్రివర్గ ఉపసంఘం నివేదిక
### ఆధారంగా రైతుభరోసా

రాష్ట్రంలో రైతు బీమా, రుణ మాఫీ, రైతు భరోసా, ధాన్యం, పత్తి, ఇతర పంటల కొనుగోళ్లు కనీస మద్దతు ధర, ఇతర వ్యవసాయ అంశాల గురించి మంత్రి మాట్లాడారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక రాగానే రాబోయే పంట కాలం నుంచి రైతులకు ఎకరాకు రూ.7500 సాయం అందిస్తామని తెలిపారు. హైదరాబాద్ బీఆర్కేఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతు కుటుంబాలను గుర్తించి డిసెంబరులోగా వారి బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తామన్నారు. అదేవిధంగా రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న, నిర్ధరణ కాని రైతు కుటుంబాల కోసం త్వరలో షెడ్యూల్ ప్రకటించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేలు పరిహారం ఇస్తున్నామన్నారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)కే అన్ని పంటలను కొనుగోలు చేస్తున్నప్పటికీ... ప్రస్తుతం 25 శాతం మాత్రమే తీసుకుంటుందని కేంద్రం చెప్పారు. పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కేంద్రానికి లేఖ రాశామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, టీజీ సీడ్స్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, రైతు సంఘాల నేతలు సారంపల్లి మల్లారెడ్డి, పశ్య పద్మ, నల్లమల వెంకటేశ్వరరావు, లోకసాని పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దేశరాజకీయాలను మార్చే
### ‘మహా’ ఎన్నికలు

ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నిర్ణయిస్తాయని ఆయన అన్నారు. ధూలే నగరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ భాజపాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పార్టీలను విభజించి.. అధికారాన్ని దొంగిలించిందని అఖిలేష్ దుయ్యబట్టారు. అసెంబ్లీకి విద్యావంతులైన ఎమ్మెల్యేలను పంపడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. ‘మహారాష్ట్ర ఎన్నికలు దేశ రాజకీయాలను మార్చగలవు. ఇవి చారిత్రకమైనవి. ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఉండదు. దీంతో దిల్లీలోని కేంద్ర ప్రభుత్వం కూడా కూలిపోతుంది. అన్ని విషయాలకు బుల్డోజర్‌లను పంపే ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు‘ అని అఖిలేష్ జోస్యం చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాను, దాని మిత్రపక్షాలను ఓడించి.. తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలోని మహాయుతి ప్రభుత్వం ఇక్కడి పరిశ్రమలను గుజరాత్‌కు తరలిస్తోందని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించింది. రాష్ట్రంలో ఒకే దశలో నవంబర్ 20న పోలింగ్ జరగనుండగా నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపీ ఏవో ప్రజలు తేల్చనున్నారు.

# గాంధీ కుటుంబాలవి త్యాగాలు
# కేసీఆర్‌వి దోపిడీలు..



విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి’ అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరుగుతోందన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామం టున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్బాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

## మోసగాళ్ల ఉచ్చులో నిరుద్యోగ యువత పడొద్దు

నియామకాల భర్తీ చేస్తున్నాం. కొందరి మాయమాటలు నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దు. నోటిఫికేషన్ ఇచ్చాక నిబంధనలు మారిస్తే కోర్టులు కొట్టివేస్తాయి. జీవో 55 ప్రకారం పోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నష్టం జరిగేది. గ్రూప్-1 మెయిన్స్‌కు 1:50 ఎంపికలో కూడా రిజర్వేషన్లు పాటిస్తున్నాం” అని అన్నారు. ఉద్యోగాల భర్తీపై గత ప్రభుత్వం చిత్తశుద్ధి చూపలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉద్యోగాల భర్తీని గత ప్రభుత్వం పదేళ్లు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత పదేళ్లలో నిరుద్యోగులను వీళ్లు ఎప్పుడైనా కలిశారానని ప్రశ్నించారు. అశోక్‌నగర్‌కు ఎప్పుడైనా వచ్చారా? ప్రగతిభవన్‌కు పిలిపించుకున్నారానని విపక్షాలను అడిగారు. పరీక్షల నిర్వహణ విధానాన్ని న్యాయస్థానాలు కూడా సమర్థించాయని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 2013 నుంచి 2024 వరకు పోలీసు డ్యూటీ మీట్ జరగలేదు. 11 ఏళ్ల పాటు పోలీస్ డ్యూటీ మీట్ జరగకపోవటం విచారకరమన్నారు. పోలీసుల నైపుణ్యాన్ని, పోరాట పటిమను వెలికి తీసే అవకాశం లేకుండా పోయిందని వాపోయరు. పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమం పోలీసు సిబ్బందిలో ఒక స్ఫూర్తి నింపుతుందని, తెలంగాణ ఉద్యమంలో కానిస్టేబుల్ కిష్టయ్య చేసిన త్యాగం అందరికీ స్ఫూర్తి అని గుర్తు చేసుకున్నారు. పోలీసుశాఖ తనను ఎంతో భావోద్వేగానికి గురి చేస్తుందని, పోలీసుశాఖ పనితీరు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టతో ముడిపడి ఉంటుందన్నారు. పోలీసులు మంచి చేసినా చిన్న పొరపాటు చేసినా అది ప్రభుత్వానికి వర్తిస్తుందని చెప్పారు. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని, శాంతిభద్రతలు బాగున్నందునే హైదరాబాద్ పేరు విశ్వవ్యాప్తమైందని సీఎం రేవంత్ వివరించారు.



## బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

### జీవో 29 వెనక రిజర్వేషన్ల రద్దు కుట్ర

### కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

**హైదరాబాద్(జనంసాక్షి):** జీవో 29 వెనుక రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర దాగి ఉందని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ‘అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకే మోదీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చింది. జీవో 29 వల్ల అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందనేది వాస్తవం. గ్రూప్-1 రద్దు చేయాలని ఎవరూ అడగట్లేదు, వాయిదా వేయాలని మాత్రమే కోరుతున్నారు. భారాస ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. పరీక్ష పూర్తయిన తర్వాత కోర్టు రద్దు చేస్తుందనే భయం అభ్యర్థుల్లో ఉంది.

### ఇజ్రాయెల్ ప్రధాని నివాసం లక్ష్యంగా డ్రోన్ దాడి

**టెల్అవీవ్(జనంసాక్షి):** పశ్చిమాసియాలో తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆందోళనకర ఘటన చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇంటివైపు డ్రోన్ దూసుకొచ్చింది.సిజేరియాలోని ఆయన నివాసం లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో ఎవరూ గాయపడలేదని ఇజ్రాయెల్ ప్రభుత్వం వెల్లడించింది. ఆ సమయంలో ప్రధాని, ఆయన సతీమణి నివాసంలో లేరని పేర్కొంది. ఇక ఈ ఉదయం లెబనాన్‌వైపు నుంచి డ్రోన్లు దూసుకొస్తున్న తరుణంలో ఇజ్రాయెల్‌లో సైరన్లు మోగాయి. ప్రస్తుతం ఇజ్రాయెల్.. హమాస్, హెజ్‌బొల్లా గ్రూప్‌లు అంతమే లక్ష్యంగా దాడులు చేస్తోంది. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌తో సహా నాయకత్వ హోదాలో ఉన్న పలువురిని నెతన్యాహు సేనలుహతమార్చాయి. అలాగే లెబనాన్‌లోని హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా సహా పలువురు కీలక కమాండర్లను మట్టుపెట్టింది. సిన్వర్ మృతి తర్వాత స్పందించిన హెజ్‌బొల్లా.. తమ పోరాట దశను మార్చేలా ప్రణాళికలు వేసుకున్నామని తెలిపింది.



### కొత్తపల్లి - హుస్నాబాద్ రోడ్డు విస్తరణకు
## రూ. 77.20 కోట్లు మంజూరు

### రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19 (జనంసాక్షి) : ప్రస్తుతం రెండు లైన్స్ ఉన్న కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు రాజీవ్ రహదారి 4 లైన్ల విస్తరణ కోసం ఫేజ్ 2 లో భాగంగా 77.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ ప్రభుత్వం. దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్ళే ప్రయాణికుల సమస్యలుతీర్చిన సీఎం రేవంత్‌కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపినారు. కరీంనగర్ నుండి హుస్నాబాద్ వైపు వచ్చే సమస్యలు పరిష్కారం అవుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు.

## పొత్తుపొడుపులు

ముఖ్యమంత్రి, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ వెల్లడించారు. ‘సీట్ల పంపకాలపై ప్రస్తుతం మరిన్ని వివరాల్లోకి వెళ్లదల్చుకోలేదు. మా మిత్రపక్షాల నేతల సమక్షంలో సీట్ల సంఖ్యను ఫైనల్ చేసుకుంటామని మీడియాకు వెల్లడించారు. మిగతా 11 స్థానాల్లో ఆర్జేడీ, వామపక్ష పార్టీలతో చర్చలు జరుగుతున్నట్లు తెలిపారు. అయితే సోరెన్ ప్రకటనపై ఆర్జేడీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జేఎంఎం, కాంగ్రెస్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నాయంటూ స్పందించింది. ఎన్నికల్లో పోటీ విషయంలో తమ ముందు అన్ని అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. 15- 18 స్థానాల్లో ఒంటరిగానే భాజపాను ఓడించే సత్తా ఆర్జేడీకి ఉందని వ్యాఖ్యానించింది. ఝార్ఖండ్ ఎన్నికలకు ఇటీవలే నోటిఫికేషన్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రంలో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 13, 20 తేదీల్లో ఓటింగ్ జరగనుండగా.. అదే నెల 23వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి. ఇదిలావుంటే ఎన్నికల వేళ ఝార్ఖండ్ తాత్కాలిక డీజీపీ అనురాగ్ గుప్తాపై ఎన్నికల సంఘం వేటువేసింది. తక్షణమే ఆయన్ను విధుల తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అదే నెల 23వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి. ఇదిలావుంటే ఎన్నికల వేళ ఝార్ఖండ్ తాత్కాలిక డీజీపీ అనురాగ్ గుప్తాపై ఎన్నికల సంఘం వేటువేసింది. తక్షణమే ఆయన్ను విధుల తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్నికల నిర్వహణ విషయంలో గతంలో ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆయన్ను పక్కన పెట్టాలని తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# ఆదివాసీ హక్కులను హరిస్తున్నారు



రకాలుగా నాశనం చేసేందుకు ప్రయత్నిస్తోంది. దాన్ని రక్షించాల్సిన అవసరం ఉంది” అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.కులగణన సమాజానికి ఎక్స్-రే వంటిదని రాహుల్ గాంధీ అన్నారు. దాన్ని ప్రధాని మోదీ వ్యతిరేకించారని ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలను భాజపా నియంత్రిస్తోందన్నారు. కాషాయ పార్టీ రాష్ట్రానికి నిధులు, సంస్థలను నియంత్రించగలదేమో కానీ, నిజాయతీ కాదని వ్యాఖ్యానించారు. కాగా.. ఝార్ఖండ్ ఎన్నికల నేపథ్యంలో రాహుల్ పలు హామీలు ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే వస్తే రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేస్తామన్నారు. ఇప్పటికే అధికార కూటమి పార్టీలైన జేఎంఎం, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. సీట్ల పంపిణీపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

# మూసీ పేరిట లూటీ

ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్‌లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు. ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. దక్షిణాసియాలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే నగరం లేదని వెల్లడించారు. మురుగునీటిని వంద శాతం శుద్ధి చేస్తున్నది ఒక్క హైదరాబాద్‌లోనేనని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే ఈ ఘనతను సాధించామన్నారు. రూ.3,800 కోట్ల ఖర్చుతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. నగరంలోని 54 నాలాల నుంచి మూసీలోకి మురికి నీరు వస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఎస్టీపీలను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో 57.7 కిలోమీటర్లు మూసీ ప్రవహిస్తుందన్నారు. మూసీపై 15 చోట్ల బ్రిడ్జిలను నిర్మించాలని ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. చారిత్రక, వారసత్వ సంపదను కాపాడుతూ ఆధునికంగా నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి రూ.545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్ కం బ్రిడ్జ్ కం చెక్ డ్యాం నిర్మించాలనుకున్నామని చెప్పారు. మూసీపై రూ.10 వేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు.ఎంత శుద్ధి చేసినా మూసీ నీళ్లు తాగేవి కాదని చెప్పారు. అందువల్ల కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తేవాలని నిర్ణయించామన్నారు. గోదావరి నుంచి నీళ్లు తెచ్చేందుకు రూ.1100 కోట్లతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు గతేడాది మే 18న శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ఎ÷-లాన్ వేశారని చెప్పారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 60-70 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. 2400 కిలోమీటర్ల పొడవైన నమామి గంగే ప్రాజెక్టు కోసం ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మూసీ కోసం రేవంత్ కిలోమీటర్‌కు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు.



### కెనడాది అదే పంథా..

బురదజల్లే ప్రక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యలు చేశారు. సిక్కుల అతివాద నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో ఏకంగా భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మను చేర్చింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య అగ్గిరాజేసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన్ని, మరికొందరు అధికారుల్ని అక్కడి నుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించింది. ప్రతిగా కెనడా సైతం అదే తరహా నిర్ణయం తీసుకుంది. ఇలా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో మెలానీ మాట్లాడుతూ రష్యా, భారత్ మధ్య పోలిక తెచ్చారు. ‘మా దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. అంతర్జాతీయ శక్తులు కెనడా గడ్డపై ఇలాంటి అణచివేతకు పాల్పడటాన్ని మేం జరగనివ్వబోం. ఐరోపాలో ఇలాంటివి మేం చూశాం. జర్మనీ, యూకేలో రష్యా ఆ పనిచేసింది. ఇలాంటివాటికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడాల్సి ఉంది‘ అని జోలీ వెల్లడించారు. కెనడాలో మిగిలిన భారత దౌత్యవేత్తలను కూడా బహిష్కరిస్తారా ? అని అడగ్గా.. ‘వారిపై నిఘా ఉంచాం. ఒట్టావా హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించాం. మిగిలినవారు వాంకోవర్, టొరంటోలో ఉన్నారు. వియన్నా కన్వెన్షన్‌కు విరుద్ధంగా వ్యవహరించే దౌత్యవేత్తలను మేం సహించబోం‘ అంటూ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యకేసులో భారత్ ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గతేడాది ట్రూడో చేసినప్పటినుంచి రెండు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే కేవలం నిఘా సమాచారం ఆధారంగా అప్పుడు భారత్‌పై ఆరోపణలు చేశానని, ఆ సమయంలో ఎటువంటి ఆధారాలు లేవని ట్రూడో ఇటీవల అంగీకరించిన సంగతి తెలిసిందే. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. అయితే కేవలం నిఘా సమాచారం ఆధారంగా అప్పుడు భారత్‌పై ఆరోపణలు చేశానని, ఆ సమయంలో ఎటువంటి ఆధారాలు లేవని ట్రూడో ఇటీవల అంగీకరించిన సంగతి తెలిసిందే. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. భారత్‌పై నిందలు వేస్తున్న విషయం ఆయన మాటల్లోనే తేటతెల్లమైందని మండిపడింది. అయినా కూడా ట్రూడో తన వ్యాఖ్యలను కొనసాగించారు. కెనడియన్లకు సంబంధించిన సమాచారాన్ని భారత దౌత్యవేత్తలు సేకరించారని, వాటిని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు అందజేశారని మరోసారి ఆరోపించారు.

# పాలకుర్తిలో ఉద్రిక్తత



- భారీగా మోహరించిన పోలీసులు
- గిరిజన యువకుడి మృతిపై భగ్గుమన్న ప్రజా సంఘాలు
- పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన
- ఎస్సై, సీఐని సస్పెండ్ చేయాలని రాస్తారోకో

**పాలకుర్తి, అక్టోబరు 19(జనంసాక్షి) :** పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఏదుట శనివారం ఉద్రిక్తత వాతావరణ నెలకొంది. శుక్రవారం మండలంలోని కొండాపురం శివారు మేకలతండాకు చెందిన లాకావత్ శ్రీనివాస్ (21) అనే యువకుడు పోలీస్సేషన్ ఆవరణలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మాహత్యాయత్వానికి పాల్పడ్డాడు. పోలీసులు శ్రీనివాస్ ను చికిత్స కోసం' ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుం డగా, శనివారం తెల్లవారు జామున 5 గంటలకు శ్రీనివాస్ మృతి చెందాడు. ఈ నేపథ్యంలో పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఎదుట గిరిజన సంఘాలు, కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. స్థానిక ఎస్సై సాయిప్రసన్నకుమార్, సీఐ మహేందర్ రెడ్డి లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో భారీగా పోలీసులను మోహరించారు, గిరిజన సంఘాలతో పాటు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ సీపీఎం, బీజేపీ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించారు. పోలీస్ స్టేషన్ లోపలికి గిరిజనులు దూసుకెళ్లేందుకు రెండు సార్లు ప్రయత్నించారు. గంట పాటు ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. గిరిజనులు, కుటుంబ సభ్యులు పోలీసుల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తుండడంతో నాలుగు గంటల పాటు రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించి పోయింది భారీకేడ్లను పడవేశారు. శ్రీనివాస్ చితిని రోడ్డుపైనే కర్రలతో పాడే పేర్చి కాల్చి నిరసన తెలిపారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ రెండు సార్లు పోలీస్ స్టేషన్ నుంచి బయటికి నచ్చ చెప్పేందుకు వచ్చిన పలితం లేకుండా పోయింది. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం నుంచి మృతుడు శ్రీనివాస్ స్వగ్రామమైన పాలకుర్తి మండలం కొండాపురం శివారు మేకలతండాకు వెళుతుండగా. మృతదేహాన్ని అంబులెన్స్లో తరలిస్తుండగా మండలంలోని పెద్దతం (బమ్మర) వద్ద గరిజన సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు తమకు న్యాయం జరిగే వరకు అంత్యక్రియలు నిర్వహించేది లేదని వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులు, ప్రజాసంఘాలతో చర్చించారు. అనంతరం శ్రీనివాస్ మృత దేహాన్ని స్వగ్రామమైన మేకలతండాకు పోలీస్ బందోబస్తు నదుము తరలించి అంత్యక్రియలను ప్రశాంతంగా నిర్వహించారు. దీంతో మండలం లోని ప్రజలు ఉపిరి పీల్చుకున్నారు.





### ఆరుగురిపై కేసు నమోదు

మండలంలోని కొండాపురం మేకలతండాకు చెందిన శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన ఆరుగురు పై కేసు నమోదు చేసిన్లు జనగాం డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుగులోతు హుస్సేన్, గుగులోత్ విజయ, మాలోతు వినోద్, మాలోతు మ్యాంక్తి, భూక్య మహేష్, నూనావత్ గణేష్ లపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువొద్దు

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- అశోక జంక్షన్ నుండి పోలీస్ కమిషనరేట్ వరకు ర్యాలీ



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 19( జనం సాక్షి) :** శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించి పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని అమర వీరు స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తారీఖు వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్వెల్లడించారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్ , అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, రవితో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది,పోలీస్ అమర వీరుల కుటుంబం సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.

# సమస్యల పరిష్కారానికి పెన్షనర్ల పోరుబాట

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ, పోరాటమే శరణ్యం అంటూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మూడు దశల పోరాటానికి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతుల నారాయణరెడ్డి, పాలకుర్తి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చేనెల 5,6 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఎస్.టి.ఓ. కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించి ఎస్.టి.ఓ.ల ద్వారా, ఆ తరువాత రెండవ దశలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేసి జిల్లా కలెక్టర్ ల ద్వారా ప్రభుత్వానికి మెమొరాండంలు సమర్పించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతకుమారి గారికి ప్రాతినిథ్యం చేసినట్లు తెలిపారు. ప్రధానంగా బకాయిఉన్న 5డిఏలను విడుదల చేయాలనీ, పెన్షనర్లకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలనీ, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలనీ, 20 సం.ల సర్వీసుకు పూర్తి పెన్షన్ చెల్లించాలనీ, రు398 వేతనంతో పనిచేసిన సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ, వేతన సవరణ కమిషన్ రిపోర్టు తెప్పించుకుని అమలు ప్రక్రియ మొదలు పెట్టాలనీ తదితర 16 డిమాండ్లతో పోరాట కార్యక్రమం నోటీసు ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారం చేయకపోతే మూడవ దశలో నవంబర్ చివరి వారంలో హైదరాబాద్ లో చలో సెక్రటేరియట్ లాంటి పోరాటానికి పిలుపు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- సన్న వడ్లకు 500 బోనస్
- కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి
- ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రేవూరి




**పరకాల అక్టోబర్ 19 (జనం సాక్షి):** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం రోజున సంగెం మండలం చింతలపల్లి గ్రామంలో ఝాన్సీ లక్ష్మీబాయి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, గీసుగొండ మండలం ఊకల్ గ్రామంలో ది ఊకల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320,కామన్ రకానికి 2300 ధర చెల్లిస్తుందని ,రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్నారకం ధాన్యానికి రూపాయలు 500 బోనస్ అందిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17 శాతం తేమ ఉండాలన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు .రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని తెలిపారు .ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణా, హమాలీలు, గోనే సంచుల కొరత రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**గోదావరిఖని (జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్ లు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో పబ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడులు

- 42 మంది మహిళలతో సహా 140 మంది అరెస్ట్



**హైదరాబాద్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** బంజారాహిల్స్లో ఓ పబ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు నిర్వహించారు. టాస్ పబ్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా యువతులతో నిర్వాహకులు నృత్యాలు చేయిస్తున్నట్లు గుర్తించారు.టాస్ పబ్‌పై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 42 మంది మహిళలతో సహా 140 మందిని అరెస్ట్ చేశారు. అశ్లీల నృత్య ప్రదర్శనలతోపాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. పబ్ నిర్వాహకులు, క్యాషియర్, డీజే ఆపరేటర్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు తదుపరి విచారణ కోసం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మగ కస్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జించేందుకు.. వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలను పబ్ నిర్వాహకులు రప్పించినట్లు పోలీసులు తెలిపారు.

# అదనపు షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 19(జనంసాక్షి) :** మల్లంపల్లి, జంగాలపల్లి మార్కెట్ లలో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మల్లంపల్లి గ్రామపంచాయితీ ఆవరణంలో ఉన్న మార్కెట్లో, జంగాలపల్లిలోని మార్కెట్ లో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు మీద పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చెయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, అమ్ముకొని వారికి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ అవసరం ఉన్నందున నిర్మించుట జరుగుతుందని అన్నారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, చుట్టూ స్టెన్స్ కొట్టించాలని అధికారులను సూచించారు. ఎం బి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఏపిఓ రాజు, జేఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, పంచాయితీ సెక్రటరీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలకు ఏర్పాట్లు

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను ఈ నెల 21వ తేదీ నుంచి 31 వరకు నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే %ఖూా% శనివారం ఒక ప్రకటనలో ఒక ప్రకటనలో తెలిపారు. విధినిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరించుకునేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పోలీసుల విధులు, టెక్నాలజీ వినియోగం, రక్తదాన శిబిరాలు, ఓపెన హౌస్, అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, కొవ్వొత్తుల ర్యాలీ, సైకిల్ ర్యాలీ, మరికొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు .తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఇంటర్ విద్యార్థుల వరకు 'విచక్షణతో కూడిన మొబైల్ ఫోన వాడకం' అంశంపై, డిగ్రీ ఆపై విద్యార్థులకు 'తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో నా పాత్ర' అనే అంశాలపై, అలాగే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన ముగ్గురికి బహుమతులు అందజేస్తామన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో వివిధ కేటగిరిలో మూడు ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. అలాగే పబ్లిక్ స్థలాల్లో, పోలీసు అమరవీరుల గురించి తెలుపుతూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధి లోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలియజేశారు..



# మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి,అక్టోబర్19 (జనంసాక్షి):** మండలంలోని మైలారం గ్రామ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేస్తుందని అన్నారు.అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారాని నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఏల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మత్స్యశాఖ అధికారులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గ్రంధాలయ చైర్మన్

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్19 (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిర్మల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సయ్యద్ అంజుమాన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్తు మల్లేష్ తో కలిసి శనివారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా అంజుమాన్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై నమ్మకంతో గ్రంధాలయం చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గ్రంధాలయల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
20 అక్టోబర్ 2024

# కార్పోరేట్ల దానాలను ఎలా అర్థం చేసుకోవాలి?



**కేశవ్**
**ఆర్థిక సామాజిక విశ్లేషకులు**

ఎవరైనా ఒక పెట్టుబడిదారుడు మంచివాడు కావడం వల్ల మంచి పనులు జరుగుతాయి. కాదనలేం. సొంత వివాహాల్లో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే పెట్టుబడిదారులు ఒకవైపు ఉంటే, చాలా సహజంగా ఇకానమీ టికెట్ తో ప్రయాణం చేసి 60 శాతం లాభం సామాజిక కార్యకలాపాలకు ఖర్చు పెట్టే మంచితనం నిజంగా ప్రశంసించాల్సిన విషయం. కరోనా లో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు నేటికీ జీతాలు పంపించే పెట్టుబడిదారుల మీద చాలా గౌరవం కలుగుతుంది. అందుకే, ఇలాంటి పెట్టుబడిదారులు మనుషుల హృదయాలను గెలుచుకుంటారు. చారిత్రక పాత్రను సంతరించుకుంటారు. వ్యక్తిగా, ఒక మనసున్న మనిషిగా ఆయా గొప్ప వ్యక్తులకు ఇవ్వాల్సిన గౌరవం మనం ఇవ్వడంలో తప్పులేదు. ఇది మనిషి కోణం. వ్యక్తిగత కోణం.

**ఆర్థిక సామాజిక కోణాలను తాకితే..**

కానీ, కొంచెం ముందుకు పోయి ఆర్థిక సామాజిక కోణాలను కూడా తాకే సహనం మనకు ఉంటే, మరింత చైతన్యం కాగలం. పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారులు ఎవరైనా సరే, శ్రమ దగ్గర ఏం జరుగుతోంది? ఒక శ్రామికునికి తన పరిశ్రమలో యంత్రం దగ్గర పని ఇచ్చేటప్పుడు, ఆ శ్రామికుడి శ్రమ ఎంత తీసుకోవడం జరిగింది? తను మార్కెట్లో అదే వస్తువు అమ్మేటప్పుడు తాను ఎంత పోగు చేసుకోగలిగాడు? అందులో, శ్రామికుడి శ్రమ పాత్ర ఎంత? మిగతా ముడి సరుకుల పాత్ర ఎంత? ఇలా చూసేటప్పుడు శ్రామికులకు ఎంత జీతంగా అందాలి? ఎంత చేరుతుంది? దక్కాల్సిన జీతం దక్కుతుందా? మొదలైన విషయాలు ఆలోచించి చూస్తే,మంచితనాలు మరింత స్పష్టం అవుతాయి. శ్రమ దోపిడీ నిరంతరం, నిరాటంకంగా కొనసాగుతోంది. మంచి పెట్టుబడిదారుడు అయితే మాత్రం శ్రమ దగ్గర ఇతర పెట్టుబడిదారుల కంటే భిన్నంగా ప్రవర్తించలేదు కదా? అదే జీతాల విధానం కొనసాగింది. యుద్ధాలకు అవసరమైన సామగ్రిని కూడా బ్రిటిష్ వారికి అందించడంలో ఈ పెట్టుబడిదారులు వెనకడుగు వెయ్యలేదు. ప్రభుత్వం దగ్గర అతి తక్కువ ధరకు భూమిని తీసుకోవడంలో వీరు వెనకడుగు వెయ్యలేదు. ఇలా చెయ్యడం ద్వారా దేశం ఆదాయం తగ్గుతుంది. అది వీరికి అనవసరం. వ్యాపారాలు ఇలానే ఉంటాయని వీరి ఆర్థిక ఫిలాసఫీ. మరి ఇంత పెద్ద వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యం శ్రామికుల శ్రమ లేకుండా తయారు కాలేదు కదా. వ్యక్తిగతమైన మేధస్సుకు మనం విలువ కట్టి ఆయన కూడా జీవితాంతం శ్రమ చేశారు కదా

*ఎంత కష్టపడినా దాదాపు తొంబై శాతం శ్రామికులకు వెలుగు ఎందుకు దొరకదో ఈ రచయితలకు తెలీదు. వారు అంతకు మించి సమాజంలోకి తొంగి చూడరు. అబద్ధాలను అమ్ముకుంటూ వారు బతికేస్తారు. దానధర్మాల కోసం ఇంతింత డబ్బు ఎలా పోగయింది? వీరు చెప్పరు. ప్రపంచంలో ప్రజలకు న్యాయమైన జీవితాన్ని అందించడంలో పాలకులు విఫలమైనప్పుడు దాన్నిఫిలాంథ్రోపీతో సర్దుతారు.*

అంటాం. నిజమే. కానీ,ఆయన శ్రమ విలువ వేలకోట్ల రూపాయలు కాదు కదా! ఎక్కువ లో ఎక్కువ ఆయన శ్రమ విలువ అయిదు వందల కోట్లు అనుకుందాం. మిగిలినది అంతా శ్రామికుల శ్రమే. వారికి తరతరాలుగా అందకుండా వీరి దగ్గర పోగైపోయింది. అందులోంచి కొందరు దానం చెయ్యరు. ఉడాయిస్తారు. డబ్బును ప్రదర్శిస్తారు. తర్వాత రీచార్జ్ రేట్లు విపరీతంగా పెంచేస్థారు. కొందరు దానం చేస్తారు. అంతే. ఎటు



చూసినా శ్రామిక వర్గం డబ్బే.

**వ్యవస్థ ప్రయోజనాలు**

కార్పోరేట్ దానం విధానం వెనుక కూడా వ్యవస్థ ప్రయోజనం పొంచి ఉంటుంది. దానం తీసుకోకుండా బతకలేని పరిస్థితి కొన్ని కోట్ల మందికి నేడు ఉంది. దానాలు తీసుకున్న ప్రతిఒక్కరూ ఇష్టం మీద తీసుకోరు. అలా తీసుకోకపోతే వీలుకాని పరిస్థితుల్లో వారు ఉంటారు. ఆత్మాభిమానం చంపుకొని కూడా తీసుకునే పరిస్థితి ఉంటుంది.ప్రతి ఒక్కరూ పని చెయ్యగలిగే పరిస్థితి ఉంటే, శ్రమకు తగ్గ జీతం ప్రతి ఒక్కరూ సంపాదించుకో గలిగితే ఈ దానాల మీద ఆధారపడి బతికే అవసరం ఎవరికీ ఉండదు. ఫిలాంత్రోపీ కూడా బిల్ గేట్స్ వరకూ కూడా మరో పెద్ద సామ్రాజ్యం. పాలకవర్గం ఈ దానాల అవసరం ప్రజలకు లేని విధంగా దేశం నడిపేటప్పుడు అందరూ పనిచేస్తారు. శ్రమ దోపిడీ లేని జీతం అందరికీ దొరుకుతుంది. అసమానత ఉండదు. కానీ,అలా వ్యవస్థ ఉండదు. పాలక వర్గానికి కూడా ఆ పట్టింపు ఉండదు. కాబట్టి, దానాలు చేసేవారు గొప్పవారుగా చెలామణి అవుతారు. సమాజానికి సేవ చేసేవారికి తక్కువ చేసి మాట్లాడటం మన విధానం కాదు. బెంగాల్ లో దుర్గా పూజాల్లో పేదలకు చీరలు పంచడానికి పార్టీలు ముందుకు వస్తాయి. ఏ పార్టీలు అయినా ఇవి చేస్తాయి. వారికి చీరలు ఎందుకు బాబు! వారే చీరలు కొనుక్కోగలిగేలా వారి జీవితాలు తీర్చిదిద్దండి. వారికి పనులు ఇవ్వండి. ఆ పనుల్లో న్యాయమైన జీతం ఇవ్వండి.అలా చట్టాలు రాయండి. నెలకు పదివేలు కాదు.నెలకు కనీసం ఓ యాభై వేలు ఇవ్వండి. అప్పుడు ఈ దానాల కోసం కూపన్లు కోసం ఎవరూ రారు. అప్పుడు దానాలు చేసేవారు మహానుభావులు కారు.ఆ అవసరం కూడా ఉండదు.

**దానాలు అవసరం లేని వ్యవస్థ వైపుగా..**

అంతకంటే ఉన్నతంగా జీవితాలను తీర్చిదిద్దాలి. దానాలు అవసరం లేనివిధంగా దేశం ఉండాలి. ఆ దిశలో పౌరుల పయనం సాగాలి. కాబట్టి, శ్రమ దగ్గర ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయకపోతే మనకు దానాల వెనుక ఉన్న రహస్యం అర్థం కాదు. బిల్ గేట్స్ కూడా, ఎలాన్ మాస్క్ కూడా చాలా గొప్ప వారుగా కనిపిస్తారు. నిజంగా కష్టంలో ఉన్న మనిషికి ఎవరైనా ఆదుకుంటే చాలా రిలీఫ్ గా ఉంటుందేమో. కొందరికి విపరీతమైన డబ్బు.. కొందరు జీవితాంతం పనిచేసినా ఏ మార్పు ఉండదు. మేధా శ్రామికులకు విపరీతమైన జీతాలు. శారీరక శ్రమ చేసేవారికి అంతంత మాత్రమే. కొంచెం బతికి మరలా రెండో రోజు పనిలోకి రాగలిగినంత.. అంత ఇస్తే చాలు.. కష్టాలు వస్తే హాస్పిటల్ లో పెద్ద క్యూలో నిల్చోవలసిందే. పెద్దపెద్ద ఆపరేషన్ అవసరం అయితే, ఎవరో దానధర్మాలు చేస్తారని చూడాల్సిందే.

**ఎంత శ్రమించినా జీవితాలు ఒకేలాగా ఎందుకు?**

పెట్టుబడిదారీ వ్యవస్థ పక్కనే దానధర్మాల పరిశ్రమ నడుస్తుంది. ఆ వ్యవస్థను న్యాయబద్ధంగా మార్చడానికి మరలా అందులోంచి పెట్టుబడిదారులు ఉద్భవిస్తారు. ఆ పెట్టుబడిదారులు మహానుభావులుగా కనిపిస్తారు. వారు చాలా శ్రమించడం వల్ల ఆ స్థాయిలో ఉన్నారు అని మనం మరలా పర్సనాలిటీ డెవలప్ మెంట్ పుస్తకాల్లో చదవుకుంటాం. ఆ రచయితలు మనకు అలానే ఒప్పిస్తారు. ఎంత కష్టపడినా దాదాపు తొంబై శాతం శ్రామికులకు వెలుగు ఎందుకు దొరకదో ఈ రచయితలకు తెలీదు. వారు అంతకు మించి సమాజంలోకి తొంగి చూడరు. అబద్ధాలను అమ్ముకుంటూ వారు బతికేస్తారు. దానధర్మాల కోసం ఇంతింత డబ్బు ఎలా పోగయింది? వీరు చెప్పరు. ప్రపంచంలో ప్రజలకు న్యాయమైన జీవితాన్ని అందించడంలో పాలకులు విఫలమైనప్పుడు దాన్నిఫిలాంథ్రోపీతో సర్దుతారు. కాబట్టి, కార్పొరేట్ల దానధర్మాల్నీ, ఆయా పెట్టుబడిదారుల్నీ మన దేశంలోని వారైనా, బయటి దేశాలకు చెందిన వారైనా ఇలానే అర్థం చేసుకోకపోతే అసలు విషయాలు మరుగున పడిపోతాయి.

## కుల - మత రహిత సమీకృత విద్యా బోధనతో..
# మత విద్వేషాలకు, కుల విభజనలకు బ్రేక్

దేశంలో విద్యా విధానం అనేక మౌలిక మార్పులతో ముందుకు సాగుతోంది. బ్రిటిషర్లు భారత్‌లోకి ప్రవేశించడానికి ముందు ఈ ఉప ఖండంలో మతపరమైన విద్యా విధానం అమలులో ఉండేది. పరిపాలనకు అనుగుణంగా వారు తీసుకున్న నిర్ణయాలతో దేశంలో భౌతిక విద్యకు ప్రాధాన్యత పెరిగింది. అదేవిధంగా నిజాం సంస్థానంలో అరబిక్, ఉర్దూ భాష విద్యా విధానం కొనసాగింది. గ్రంధాలయ ఉద్యమం మొదలైన తర్వాత మాతృభాష, తెలుగు భాషలో విద్యా భోధన వ్యాప్తి చెందింది. 1976లో పీవి నర్సింహారావు ఆలోచన మేరకు పేదల కోసం గురుకుల వ్యవస్థ అమలులోకి వచ్చింది. రానురాను అది కులాలు, మతాల వారిగా విభజనకు కారణమైంది. విద్యార్థులను కులాలు వారిగా విభజించి విద్యను భోధించడం కొనసాగుతోంది.



1947 తర్వాత ఏర్పాటు చేయబడిన ప్రభుత్వ పాఠశాలలలో కులాలు, మతాలకు తావు లేకుండా విద్యార్థులందరూ ఒకే చోట కూర్చోని విద్యను అభ్యసిస్తున్నారు. పేద, ధనిక వ్యత్యాసం లేకుండా అందరికి మెరుగైన విద్యను అందించే ప్రయత్నాలు జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి రిజర్వేషన్ల విధానం అమలు కావడంతో విద్య వ్యవస్థలో విభజన ఏర్పడింది. అట్టడుగు, పేద విద్యార్థులకు మెరుగైన విద్య, భోజన వసతి కల్పించాలనే ఆలోచనతో పాలకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలను ఏర్పాటు చేయడం ప్రారంభిచారు. దీంతో సమాజంలోని అన్నివర్గాల విద్యార్థులు సంఘటితంగా కలిసి చదువుకునే వ్యవస్థకు ఆటంకం ఏర్పడింది. తెలంగాణలో రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పడిన కాంగ్రెస ప్రభుత్వం విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. కుల మతాలకు అతీతంగా అందరికి నాణ్యమైన విద్య అందించాలని సంకల్పించింది. అందుకు అనుగుణంగా సమైక్య భావం - సమీకృత గురుకులం ఆలోచనతో సమీకృత గురుకులాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కులమతాలకతీతంగా విద్యార్థులందరూ ఒకచోట విద్యనభ్యసించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అంతర్జాతీయ సౌకర్యాలతో ఒకొక్క గురుకులంలో 2560 మంది షెడ్యూల్డ కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీ, ఓసీలు... ఇలా అన్నివర్గాలకు చెందిన పేద విద్యార్థులకు ఐదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సమీకృత గురుకులంలో నాణ్యమైన విద్య, మెరుగైన భోజన వసతి కల్పించాలని సంకల్పించింది. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వనుంది. దాదాపు 5 వేల కోట్ల రూపాయల వ్యయంతో 30 ప్రాంతాల్లో 120 వరకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేయాడానికి చర్యలు చేపట్టింది. తొలి దశలో 28 సమీకృత గురుకులాలు వచ్చే దసరా నాటికి అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం 238 ఎస్సీ, 261 బీసీ, 261 ఎస్టీ, 204 మైనార్టీ గురుకులాలను ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ గురుకులాల్లో సుమారు మూడు వేలకు పైగా పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ గురుకులాలకు సొంతభవనాలు లేవు, అద్దె భవనాలలో అరకొర సౌకర్యాలు, తగినంత మంది బోధనా సిబ్బంది లేని పరిస్థితిలో పేద విద్యార్థులు విద్యను అభ్య సించడంలో కార్పోరేట్ సంస్థలతో పోటీ పడుతున్నారు. కనీస సౌకర్యాలు కూడా లేని అనేక సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు కూడా బాగా రానిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభను కనబరిచి భేష్ అనిపించుకుంటున్నారు. రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెడుతున్నారు. సమ సమాజ నిర్మాణం, సకల జనుల సౌభాగ్యం సాధించడంలో విద్య అత్యంత కీలక భూమిక పోషిస్తుంది. విద్య లేకుండా వికాసం అసాధ్యమనే వాస్తవం జగమెరిగిన సత్యం. ప్రస్తుత సమాజంలో విద్యా వికాసంతో పాటు కుల విభజనలు, మత విద్వేషాలు పెరిగిపోవడం ఆందోళనకర పరిణామం. ఈ పరిస్థితి సద్దుమనిగి దేశం అన్ని రంగాల్లో సంఘటితమైన సమగ్ర ప్రగతిని సాధించడానికి సమీకృత విద్యా వ్యవస్థ ఎంతగానో దోహదపడాలని ఆశిద్దాం. ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం కారణంగా చిన్నారుల్లో సమ సమాజం సంఘటితం అనే భావన పెంపొందాలి. విద్యను అభ్యసించడంలో అందరూ సమానమనే ఆకాంక్ష బలపడాలి. కులం, మతం రహితంగా పేదలందరికీ నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వాలు ముందడుగు వేయాలి. గురుకులం అంటే ఒక మతం, మరో కులం వారి విద్యా బోధన వ్యవస్థ అనే ఆలోచనలో మార్పు రావాలి. గురుకులం అందరిది విద్య వికాసం, కులమతాలకు అతీతం అనే భావన బలపడాలని ఆశిద్దాం.

**కొలను వెంకటేశ్వర రెడ్డి**
**ఎస్ పి, జైల్స్ (రిటైర్డు)**

# 'గాజా'పై అమానవీయ యుద్ధం ఆగేనా?



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

*హమాస్ చీఫ్ యాహియా సిన్వర్ ఇజ్రాయిల్ జరిపిన డ్రోన్ బొంబింగ్ లో హతం అయ్యాడు! గత 2023 అక్టోబర్ 7 న ఇజ్రాయిల్ మీద దాడి చేసి 1200 మందిని చంపడానికి కారణం, బందీలుగా పలువురిని తమ వద్ద ఉంచుకోడానికి కారణం, హమాస్ చీఫ్ సిన్వరే అని ఇజ్రాయిల్ చెప్పుకుంటూ వస్తున్నది.సిన్వర్ చనిపోయాడని విషయాన్ని స్వయంగా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించాడు.హమాస్ కూడా సిన్వర్ మరణించినట్లు పేర్కొన్నది.*



**బందీలను వదిలేస్తే యుద్ధం ఆపుతాడట..**

తమ బందీలను వదిలేస్తే యుద్ధం ఆపేస్తాము అన్నాడు! ఉన్న హమాస్ ఫోర్స్ అంతా ఆయుధాలు పడేయాలని, లొంగిపోవాలని కూడ నెతన్యాహు పేర్కొన్నాడు. అటు అమెరికా తమ ఇటెలిజెన్స్ వల్లే సిన్వార్ చంపబడ్డాడని క్లెయిమ్ చేస్తున్నది. ఓసామాబిన్ లాడెన్ మృతి సందర్భంగా కూడ అమెరికా ఇలాగే ప్రకటన చేసింది. నిజానికి సిన్వార్ కోసం అమెరికా, ఇజ్రాయిల్‌లు వెంటాడుతున్నాయి. ఏడాదికాలంగా ఇజ్రాయిల్ గాజలో హమాస్‌ను మట్టు పెట్టే పేరిట లక్షమంది సామాన్య ప్రజల ఊపిరి తీసింది. గాజ ను స్మశాన వాటికలా మార్చేశారు.ఇటీవలనే హమాస్ నేత ఇస్మాయిల్ హన్య మృతి చెందాడు. ఇప్పుడు డ్రోన్ దాడిలో ముగ్గురు మరణిస్తే అందులో ఒకరి సిన్వార్ గా గుర్తించారు. బై ఛాన్స్ లో 13 ఏండ్ల టార్గెట్ ఇలా మరణించాడు. మరో దాడి లో అటు ఇటీవల హిజ్బుల్లా నేత హసన్ నస్రుల్లా మృతి చెందాడు.దీనితో ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధం ఆగే అవకాశం ఉంది అంటున్నారు. నెతన్యాహు మాటలు నమ్మే శక్యంగా లేవు. హమాస్ మాత్రం అసలు పాలస్థినియుల సమస్య పరిష్కారం కాకుండా ఎలా? అనే ప్రశ్నను వేసే పరిస్థితి కనిపిస్తున్నది.

**సిన్వర్ మాట బండ మీద గీత**

మరోవైపు 23 ఏండ్లు ఇజ్రాయిల్ జైల్లో ఉండి విడుదల అయిన హమాస్ నేత యాహియా సిన్వార్ పాలస్థిని యువకుల్లో ఒక హీరో! ఆయన పట్ల గౌరవం, ప్రేమ, ఆయన ఆదేశం అంటే అది బండ మీద గీతలాంటిది. హమాస్ అనేది మన భారతదేశంలో నిషేధిత సంస్థల జాబితాలో లేకపోవడం విశేషం. ప్రపంచంలోని దాదాపు 44 తీవ్రవాద గ్రూప్ ల నిషేధం ఆ జాబితాలో ఉన్నప్పటికీ, అందులో హమాస్ లేకపోవడం విశేషమే!వందేండ్ల క్రితం 7 లక్షల మంది యహుదీలను చంపారు. 70,80 ఏండ్ల గాజ ఆందోళనల మధ్యనే ఉన్నది. నిజానికి ఒక గ్రౌండ్ రిపోర్ట్ ను ఒక జర్నలిస్ట్ 11000 పేజీల రిపోర్ట్ తయారు చేసాడు. అందులో ఇజ్రాయిల్ లో ఖైదీలను 20 గంటలు బంధీలు గా ఉంచుతారు, చాలా కష్టాలు ఉంటాయి అని పేర్కొనడం జరిగింది. వంద సంవత్సరాల గొడవ సంఘర్షణ ఇది. 2011 నుంచి ఇజ్రాయిల్ జైలు నుంచి 1200 మందిని విడుదల చేశారు. అందులో సిన్వార్ కూడ ఉన్నాడు. 2021లో ఒకసారి దాడి జరిగింది, అప్పుడు కూడ సిన్వార్ ను పట్టే ప్రయత్నం విఫలం అయ్యింది. జైలు సిన్వర్ ను మరింత రాటు దేలే విధంగా తయారుచేసింది. సిన్వర్ పాలస్థినియుల హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారు.

హమాస్ నేత సిన్వర్ మృతి చెందాడు కాబట్టి యుద్ధం విరమించాలి అని అటు బ్రిటన్, ఫ్రాన్స్‌లు కూడ కోరాయి. ఇటు గాజ అటు లెబనాన్ పైన కూడ ఇజ్రాయిల్ దాడులు చేస్తున్నది. అమెరికా మద్దతు పూర్తిగా ఇజ్రాయిల్ కు 13 నెలలు లభించింది.



**గాజలో కారణం లేకుండా సామాన్య జనం ను చంపిన, మొత్తంగా'గాజ' ప్రజల జీవించే హక్కును హరించిన ఇజ్రాయిల్ పైన, అక్కడి ప్రధాని మీద ఐక్య రాజ్యసమితి లో చర్యలు తీసుకోవాలి!అంతర్జాతీయ కోర్ట్ లో శిక్షించాలి!విచ్చలవిడిగా యుద్ధ నిబంధనలను ఉల్లంగించిన ఇజ్రాయిల్ పై చర్యలు ఉండాలి.**

**'గాజ'ను నాశనం చేసిన ఇజ్రాయిల్**

స్కూల్స్, హాస్పిటల్స్, కాలేజెస్, కార్యాలయాలు, ఇండ్లు, పెద్ద, పెద్ద భవనాలను నేల మట్టం చేసేసారు. లక్షలమంది కి తిండి, మంచి నీరు లభించని పరిస్థితి ఏర్పడింది. గర్భిణీల,బాలింతల, చిన్న పిల్లల, వృద్ధుల పరిస్థితి కడు దీనంగా మారిన పరిస్థితి! గాజ మీద ఇజ్రాయిల్ ఏకపక్ష యుద్ధం మొత్తం ప్రపంచ చరిత్రలో ఏడాది కాలంగా జరుగుతున్న రాక్షస కృత్యంగా పేర్కొనవచ్చు. ఒక అమానవీయ చర్యగా పేర్కొనక తప్పదు. బాధితులకు, పీడితులకు మానవ సహాయం కూడ అందకుండా అడ్డుకోవడం ఇజ్రాయిల్‌కే సొంతం అని పేర్కొనక తప్పదు'గాజ'లో ఇప్పటికిప్పుడు యుద్ధం ఆగినా, అక్కడ సామాన్య పరిస్థితి ఏర్పడడానికి రెండు, మూడు ఏండ్లు పడుతుంది. యుద్ధం ఆగాలి. గాజలో కారణం లేకుండా సామాన్య జనంను చంపిన, మొత్తంగా'గాజ' ప్రజల జీవించే హక్కును హరించిన ఇజ్రాయిల్ పైన, అక్కడి ప్రధాని మీద ఐక్య రాజ్యసమితిలో చర్యలు తీసుకోవాలి. అంతర్జాతీయ కోర్ట్‌లో శిక్షించాలి. విచ్చలవిడిగా యుద్ధ నిబంధనలను ఉల్లంగించిన ఇజ్రాయిల్‌పై చర్యలు ఉండాలి.

# గ్రూప్ వన్ సంఘర్షణ మండే..!

ఒకరు డిప్యూటీ కలెక్టర్ కావొచ్చు. మరొకరు డీఎస్పీ అవ్వొచ్చు. ఇంకొకరికి సీటీవో దక్కొచ్చు. వేరొకరికి ఆర్టీవో బాకీ ఉండొచ్చు. డీపీవోగానూ కలిసి రావొచ్చు. ఆ విధంగా 22 విభాగాల్లో అధికారిగా యోగ భాగ్యం ఉంటుంది. రూ.51,320 నుంచి రూ.1,37,050 దాకా నెలనెలా మూల వేతనం పొందొచ్చు. ఆపై భవిష్యత్తులో కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, హెచ్.వో.డీ. వంటి రాష్ట్ర స్థాయికీ ఎదగొచ్చు. స్టేట్ లెవల్ లో అంతటి గరిష్టమైన గ్రూప్-1 ఆఫీసర్ ఉద్యోగాలంటే ఎవరికి మాత్రం ఆశ ఉండదు? ఆ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడేందుకు వేయి కళ్ళతో వేచి చూస్తుంటారు. ఆ ప్రక్రియకు ఎంతో ముందు నుంచే ఉద్యోగం సొంతమవడమే టార్గెట్ గా సమస్త జ్ఞానేంద్రియాలను కేంద్రీకరిస్తారు. వ్యయ, ప్రయాసాలు, ప్రసవ వేదనల మాదిరి కష్టాలను పంటి బిగువున భరిస్తారు. ప్రజాప్రతినిధుల వలె ఐదేళ్ళు కాదు.. ప్రాయాన్ని బట్టి 2 దశాబ్దాల నుంచి 4 దశాబ్దాల దాకా అధికారిగా సెటిలయ్యేందుకు అహోరాత్రులు శ్రమిస్తారు. అదిగో ఆ ఏళ్ల నాటి పరిశ్రమకు 2024 నియామకాల ప్రాసెస్‌లో ఆఖరు పరీక్ష రేపే(ఈ నెల 21). అటువంటి గ్రూప్-1 మెయిన్స్ వ్యతిరేక గళాలు, నిరసనలు, అసమ్మతి, ఏకీభవించలేని అభ్యంతరాలు, వేదనలు, రోదనలు వంటి వెలుపల "మండే" (సోమవారం) సంఘర్షణల మధ్య..నిశ్శబ్దంగా నాలుగ్గోడల నడుమ మొదలు కానున్నాయి.

**ఏకకాలంలో ఎలాంటి నిర్ణయమో! :** వారం రోజులపాటు(ఈనెల 21 నుంచి 27) తలపెట్టిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు రేపు మధ్యాహ్నం 2 నుంచి మొదలవుతాయి. గంటన్నర ముందు 12.30 నుంచి 1.30 వరకు ఒక గంటపాటు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. జూన్ 9న జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకు 4.03 లక్షలకుగాను 3.02 లక్షల మంది (సుమారు 75 శాతం) హాజరయ్యారు. గ్రూప్-1లో 563 పోస్టులకు గాను వారిలో 31,383 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. వారిలో ఇప్పటికే కనీసం 90 శాతం మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకుని రెడీ అయ్యారు.



పరీక్షార్థులకు రాష్ట్రమంతటా 46 ఎగ్జామినేషన్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణలో తొలిసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర స్థాయి అత్యున్నత గ్రూప్-1 ఆఫీసర్ల రిక్రూట్మెంటుకు ముందు ఇది కీలక దశ. సరిగ్గా ఈ దశలో మెయిన్స్ పరీక్షల సమయంలో కొన్ని గంటలు అటు ఇటుగా సుప్రీంకోర్టు ఈ ప్రాసెస్ లోని వివాదాలు/అభ్యంతరాలు/ విన్నపాల పిటిషన్ మీద విచారించనుంది. ఇక్కడ పరీక్షలు..అక్కడ విచారణ దాదాపు ఏకకాలంలో అన్నట్టుగా ఇందుకు పూర్వ కదలికలు మలుపు తీశాయి. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకొని, వెల్లడిస్తుందనే ఉద్విగ్న ఛాయలు ఆవరిస్తున్నాయి.

**తుదికంటా తండ్లాట :** రేపటి ఎగ్జామ్స్‌ను అడ్డుకోవడానికి ప్రస్తుత పద్ధతి/విధానాన్ని విభేదిస్తున్న గ్రూప్-1 క్యాండిడేట్స్ తుదికంటా అన్నట్టుగా తండ్లాడుతున్నారు. అదే టైంలో ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేసి గ్రూప్-1 కొత్త ఆఫీసర్లుగా సీట్లలో కూచోబెట్టాలని ప్రభుత్వం, టీజీపీఎస్సీ అంతే పట్టుదలతో ఉన్నాయి. అందుకే కాబోలు రేపటి మెయిన్స్ పరీక్షలు ఆపాలని రోడ్ల మీదకు వచ్చిన ఉద్యోగార్థులను సర్కారు కొట్టిస్తోంది. తరిమేయిస్తోంది. వీధుల్లో సన్నివేశాలు అలా ఉండగా, పరస్పరం న్యాయ పోరాటాలకు దిగుతున్నారు. కడపటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, నిరుద్యోగులు కలిసిపోయినంత వాతావరణం ఉండింది. ఇపుడదే ఉద్యోగార్థులు, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర, దేశ సర్వోన్నత న్యాయస్థానాల్లోనూ భిన్నధ్రువాలుగా న్యాయ పోరాటం చేస్తున్నారు. ప్రశ్నల్లో తప్పులున్నందున ప్రిలిమ్స్ పరీక్షలు రద్దు చేయాలని, మెయిన్స్ ను ఆపాలని, జీవో 29ని క్యాన్సిల్ చేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్లు, టీజీపీఎస్సీ వాదనలు విన్న హైకోర్టు పిటిషనర్ల విన్నపాలను తోసిపుచ్చింది. హైకోర్టు డివిజన్ బెంచ్ కు వచ్చిన అప్పీళ్ళకూ తిరస్కరణ నమోదు అయింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టుకు ఓ ఉద్యోగార్థి వెళ్ళారు. మనం ఈ వ్యాసం ప్రారంభంలో గ్రూప్ వన్ ప్రాముఖ్యత గురించి చర్చించినట్లే..ఈ ఆఫీసర్ ఉద్యోగానికి "ఓనర్" కావాలనే తపన విద్యార్థికులు/ ఉద్యోగార్థులకు చెప్పలేనంత ఉండేది సహజం. అందుకే వారు ఎక్కే గడప, దిగే గడపలా..అపోజిషన్ పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలనూ సంప్రదించారు. అధికార పార్టీ టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ను కలిశారు. మెయిన్స్ ను ఆపాలని అభ్యర్థులే డిమాండ్ చేస్తున్నప్పుడు ఈ ప్రభుత్వానికి వచ్చే నష్టం, ఇబ్బంది ఏమిటని, లాఠీఛార్జి తగదంటూ రేవంత్ రెడ్డి సర్కారుపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు.

కొలువులు ఇచ్చే క్రమంలో తన కొలువును రేవంత్ రెడ్డి పోగొట్టుకునే ప్రతికూలతలు సొంత పార్టీ వారే సృష్టిస్తున్నారని బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పొలిటికల్ డౌట్ వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్-1 నియామకాల పట్ల మొండిగా పోవొద్దని, మెయిన్స్ పరీక్షలను రీ-షెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. మెయిన్స్ పరీక్షలకు 48 గంటల ముందు హైదరాబాద్ అశోక్ నగర్ కు సంజయ్ స్వయంగా శనివారం వచ్చి అభ్యర్థుల నిరసనలకు సంఘీభావం ప్రకటించారు. కారు మీద నిల్చుని మరీ ఆందోళనలకు మద్దతు పలికారు. జీవో 29 రద్దు చేయాలనే పత్రం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ప్రదర్శించారు. ఈ విధంగా గ్రూప్ వన్ నౌకర్ల అంశం రకరకాల మలుపుల దరిమిలా అంతిమంగా ఏ తీరం చేరుతుందో చూడాలి.



**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు**
**హైదరాబాద్, 9440850384**

# 50 వసంతాల మేఘ గర్జన

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో విప్లవాల ఆకాంక్షలతో దోపిడి గుండెల్లో పిడుగుపాటు వలె 1974లో పీడీఎస్ యూ విప్లవ విద్యార్థి సంఘం ఆవిర్భవించింది. సరిగ్గా నేటికీ 50 వసంతాలు పూర్తి చేసుకోంది. పిడిఎస్ యు విప్లవ విద్యార్థి సంఘం ఈ దేశంలోని ప్రజల జీవితాల్లో సమూల మార్పుకై సంఘర్షించింది. ప్రపంచ విప్లవాల అడుగుజాడల్లో నడిచింది. 1972 ఏప్రిల్ 14న చదువుల తల్లి ఉస్మానియా యూనివర్సిటీ తన ముద్దుల బిడ్డ జార్జి రెడ్డి నెత్తుటితో తడిసిన రోజు. మతోన్మాద ఏబీవీపీ గుండాల కత్తిపోట్లకు జార్జిరెడ్డి వీరమరణం పొందిన రోజు. ఆయన గుండెల నుండి నేల రాలిన ఒక్కొక్క నెత్తురు బొట్టు నుండి అనేక మంది విప్లవకారులు ఉద్భవించారు. విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్ యు ఆవిర్భావానికి ఆనాడే అంకురార్పణ జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ నుండి దేశంలోని వ్యవస్థీకృత దోపిడిపై పీడీఎస్ యూ తన ఉక్కు పిడికిలెత్తి నినదించింది. వేళ్ళ మీద లెక్కబెట్ట గలిగిన కొద్దిమంది విద్యార్థి గణం తమ త్యాగాలతో పిడిఎస్ యు విద్యార్థి ఉద్యమాన్ని ప్రారంభించారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి విప్లవ యోధులు ఆవిర్భవించడానికి వారి పోరాట స్ఫూర్తి దోహదపడింది. నీలం రామచంద్రయ్య జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లను ఎమర్జెన్సీఒక కాలరాత్రి నాడు పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్లో ప్రభుత్వం కాల్చిచంపింది. ఈ నిర్బంధ నిరంకుశత్వాన్ని ప్రభుత్వ ధమన కాండను అణిచివేతలను ప్రతిఘటిస్తూ విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. విద్యార్థులు కార్మికులతో రైతాంగంతో అన్ని తరగతుల ప్రజలతో మమేకమై విప్లవ కార్యాచరణకు పూనుకున్నారు. రాష్ట్రంలో దేశంలో మహా ప్రభంజనాన్ని సృష్టించారు. ఎర్ర బావుటా నెగరవేసి పోరుబాట పట్టారు.




సమాజమే ఒక విశ్వవిద్యాలయం. ప్రజలే అధ్యాపకులు. ప్రజల నుండి విద్యార్థులుగా నేర్చుకోవాలి. తిరిగి ప్రజలకు నాయకత్వం వహించాలి. మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల మార్గదర్శకాల వెలుగులో మునుముందుకు సాగిపోయారు. పీడీఎస్ యూ విప్లవ విద్యార్థి సంఘం విద్యార్థి లోకానికి దేశభక్తి రాజకీయాలను అందించింది. ధరిమిలా విప్లవోద్యమ లక్ష్యం వేలాదిమంది విద్యార్థుల్లో బలపడింది. ఎక్కడికక్కడ విద్యార్థులు ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించసాగారు. రైతు కూలీలతో కార్మికులతో మరింత విస్తృతంగా మమేకం కాసాగారు. వేలాది మంది విద్యార్థులు పూర్తికాలం కార్యకర్తలుగా గ్రామాల్లోని ప్రజలకు చేరువగా వెళ్లిపోయారు. నీకాసైన కమ్యూనిస్టు విప్లవకార్లుగా మారిపోయారు. రాజ్యాంగబద్ధమైన ప్రజల హక్కుల కోసం పోరాటాలు నిర్మించడంలో నిరంతరంగా కృషి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆది విద్యార్థులకు మాత్రమే విశ్వవిద్యాలయం కాదు ఈ దేశ సమాజానికె ఒక విశ్వవిద్యాలయం. చదువులు ఉద్యోగం కోసం కాదని చదువులు ప్రపంచ జ్ఞానాన్ని ఆర్జించటానికని తెలుసుకున్న యువకులె పిడిఎస్ యు విద్యార్థులు.మనిషి మానవత్వంతొ బ్రతకడమే నిజమైన జ్ఞానమని, శ్రమ దోపిడీ లేని సమాజాన్ని నిర్మించుకోవడమే విద్యార్థి నవ శక్తుల కర్తవ్యమని భావించిన వారే పిడిఎస్ యు విద్యార్థులు. నేటి నిజం చూడలేని కీటక సన్యాసులు కాదు వారు. కార్లకు పుకార్లకు షికారులకు నిబద్ధులు కాదు వారు. తాత గారి బొమ్మగారి భావాలకు దాసులు కాదు వారు. నూతిలోని కప్పలు కాదు వారు. ఉత్త మొద్దు రాతి చిప్పలు కాదు వారు. కన్నులున్న అందులో కాదు వారు. నడిమి తరగతికి చెందిన అవగుణాల కుప్పలు కాదు వారు. రాబోవు తరం దూతలు వారు. పావన నవజీవన బృందావన నిర్మాతలు వారు. వారికే ఈ దేశ ప్రజలు ఆహ్వానం పలుకుతున్నారు. - బీఎన్




# వైద్య సేవలు శుభపరిణామం

## కోర్టు ప్రాంగణంలో పిహెచ్‌సి ప్రారంభించిన జడ్జి

**మెదక్ బ్యూరో, అక్టోబర్ 19 (జనం సాక్షి):**

కోర్టు ప్రాంగణంలో అందుబాటులోకి వైద్య సేవలు తీసుకురావడం శుభ పరిణామం అని హైకోర్టు జడ్జి విజయ సేనా రెడ్డి అన్నారు. శనివారం మెదక్ పట్టణానికి విచ్చేసిన ఆయన కోర్టు ప్రాంగణంలో పీహెచ్సీ ని ప్రారంభించారు, స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల పనితీరుకు ఆదర్శంగా నిలిచారు. అనంతరం కోర్టు పరిసరాలు పరిశీలించి పరిశుభ్రతకు ప్రశాంత నిలయాలుగా దర్శనమివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు కొన్ని సమస్యలు హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు బిల్డింగ్ శాంక్షన్ చేయడం గురించి, లైబ్రరీ ఏర్పాటు, న్యాయవాదులకు క్వార్టర్స్ నిర్మాణం కోర్టులో జడ్జీలు నియమించుట, ఐదు బ్లాక్‌ల బిల్డింగ్ శాంక్షన్, జడ్జి సంబంధించిన వివరాలను వినతిపత్రం రూపంలో అందించడం జరిగింది. తదుపరి చర్యలపై దృష్టి సారిస్తారని హైకోర్టు జడ్జ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి వెంట మెదక్ జిల్లా జడ్జి లక్ష్మి శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్,మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, మెదక్ ఆర్‌డిఓ రమాదేవి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి బాలయ్య , శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి. రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందిద్దాం

- మతాలను అడ్డం పెట్టుకొని అల్లర్లు సృష్టించే సంస్కృతి మారాలి
- ఆహింసతోనే అన్ని సాధ్యం
- స్వార్థ ప్రయోజనాల కోసం యుద్ధాలు వద్దు
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (జనం సాక్షి)**

ప్రపంచంలో జరిగే హింసను విడనాడి శాంతి మార్గంలో సమస్యలను సాధించుకోవాలని ఈ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో ఈరోజు జరిగిన అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపిఎస్ఓ) ప్రధమ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతోపాటుతెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, వికారాబాద్ పురపాలక సంఘం చైర్మన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ పాల్గొన్న ఏఐపీఎస్ఓ జాతీయ నాయకులు . యాదవ రెడ్డి, నేషనల్ ప్రిసీడీయం మెంబర్ డా. దిడ్డి సుధాకర్, రాష్ట్ర కోఆర్డినేటింగ్ జనరల్ సెక్రటరీ కెవిఎల్, జి రఘుపాల్, ప్రొఫెసర్ సమత, వికారాబాద్ , ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.ప్రపంచ శాంతి ఉద్యమంలో తాను భాగస్వామిగా ఉంటానని తెలిపి ఏఐ పిఎస్ఓల స్పీకర్ ప్రసాద్ కుమార్ సభ్యత్వం తీసుకున్నారు.ఈసందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూఅఖిల భారత శాంతి సంఘీభావ సంఘం వికారాబాద్ జిల్లా సమావేశానికి ఆహ్వానించిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచంలో శాంతి కోసం ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు జరుగుతున్న ఈ సమావేశాలు మన జిల్లాలో కూడా జరగడం చాలా సంతోషం అన్నారు. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన దేశం భారతదేశం అని కొనియాడారు.బుద్ధుడు, మహాత్మాగాంధీల శాంతి సందేశం ప్రపంచానికి మార్గదర్శనం అన్నారు. .వేల సంవత్సరాల నాడే శాంతి సందేశాన్ని తీసుకుని బౌద్ధ మతం ఇతర దేశాలలో ఆదరణ పొందిందని అన్నారు. మహాత్మాగాంధీ



అహింస అనే ఆయుధంతో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాదించారు. మొదటి నుండి మనది పరమత సహనం కల దేశం. ఇన్ని వేల సంవత్సరాలలో భారతదేశంపై అనేక దండయాత్రలు జరిగాయి, కాని మనదేశం నుండి ఎవ్వరు, ఎప్పుడు కూడా ఇతర దేశాలపై దండయాత్రలు, యుద్ధాలు చేయ లేదని అన్నారు.హిందూ ధర్మంలో కూడా శరణు వచ్చిన, సహాయం కోరి వచ్చిన శత్రువులను కూడా క్షమించాలని గుర్తు చేశారు. గతంలో యుద్ధాలు సామ్రాజ్యవాదం, రాజ్య విస్తరణ, ఆధిపత్యం కోసం జరిగేవి.నేడు మతం పేరుతో, వ్యాపార అవకాశాల కోసం యుద్ధాలు జరుగుతున్నాయి. ఇది బాదపడే విషయమని అన్నారు.. దేవుడి దృష్టిలో అందరు సమానమే, అన్ని మతాలు బోధించేది శాంతినే, కానీ కొంతమంది తమ స్వార్థం కోసం దానిని వక్రీకరించి ప్రజలను రెచ్చగొడుతున్నారు. అల్లర్లు సృష్టించబడుతున్నాయి., యుద్ధాలు చేయిస్తున్నారు. ఇలాంటి దోరణి మారాలన్నారు.ఇజ్రాయిల్-పాలస్తీనా, రష్యా-ఉక్రేయిన్ యుద్ధాలతో కోట్లాది మంది అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు.గల్ఫ్ ప్రాంతంలో యుద్ధం జరిగితే మన దగ్గర పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి సామాన్యులకు ఆర్థిక కష్టాలు వస్తున్నాయని అన్నారు.చైనా- తైవాన్ మధ్య ఉద్రిక్తత పెరిగితే చిప్స్ కొరత ఏర్పడి ఆటోమొబైల్ పరిశ్రమ స్తంభించింది. గ్లోబలైజేషన్ జరిగిన తరువాత ప్రపంచంలో ఏ మూల యుద్ధం జరిగినా ఆ ప్రభావం ప్రపంచమంతటా ఉంటుందని అన్నారు.మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలతో జరిగిన అపార నష్టాన్ని ఈ ప్రపంచం చూసిందని గుర్తు చేశారు.యుద్ధాలతో అపార ప్రాణ, ఆస్థి నష్టం జరుగుతుంది. కోట్లాది మంది ప్రజలు అష్టకష్టాలకు గురి అవుతున్నారని అన్నారు.పర్యావరణం దెబ్బతింటుంది, కరువు కాటకాలు ఏర్పడతాయన్నారు.యుద్ధాలతో సామాన్య ప్రజలు ఇల్లు, వాకిలి వదిలి శరణార్థులుగా వలసలు పోవాల్సిన పరిస్థితి ఉంటుంది. పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు అణుబాంబులు తయారు చేసుకున్నాయి. ఒకవేళ ఇలాంటి దేశాల మధ్య యుద్ధం జరిగితే ప్రపంచం వినాశనం తప్పదని అన్నారు.కొన్ని దేశాలు ఆయుద పోటిలో పేదల కోసం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయకుండా ఆయుధాలపై ఖర్చు చేస్తున్నాయి.ఈ దోరణి మారాలి. శాంతి స్థాపన జరిగినప్పుడే అంతా బాగుంటుంది. ప్రజలు తమ కుటుంబాలతో సుఖంగా సంతోషంగా ఉంటారని అన్నారు.

# బంగారు ఆభరణాలతో బ్యాంకు మేనేజర్ పరారీ..!




- బ్యాంకులో కస్టమర్లు తాకట్టు పెట్టిన మూడు కిలోల బంగారం మాయం
- 3.25 కోట్లు ఉందని అంచనా వేసిన సిబ్బంది
- వికారాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్రాంచ్ సిబ్బంది

**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 19 (జనం సాక్షి):**

కంచె పొలాన్ని మేసింది అన్నట్లు..ఒక ఫైనాన్స్ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న బ్రాంచ్ మేనేజర్ కస్టమర్ల సొమ్ముతో పరారీ అయ్యాడు. ఈ సంఘటన వికారాబాద్ పట్టణంలోని అలంపల్లి బ్రాంచ్‌లో జరిగింది. వివిధ గ్రామాల కస్టమర్లు బ్రాంచ్ సిబ్బంది వికారాబాద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మణ పురం ఫైనాన్స్ కంపెనీ అలంపల్లి బ్రాంచ్ లో మేనేజర్ గా పని చేస్తున్న కర్ణాటకకు చెందిన విశాల్ దాదాపు మూడో కిలోల బంగారంతో ఉడయించారు. దాని విలువ3.25 కోట్లు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మణ పురం అల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. వందలాదిమంది కస్టమర్లు మణ పురం బ్రాంచ్‌లో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాన్ని పొందారు. అయితే దాదాపు 63 మంది కస్టమర్ల బంగారు ఆభరణాలతో బ్రాంచ్ మేనేజర్ విశాల్ పరారీ అయ్యాడు. తాను బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించుకోవడానికి ఒక కస్టమర్ రావడం. దానిపై తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం జరిగింది. కానీ బ్యాంకు సిబ్బంది ఆయన బంగారు ఆభరణాలను తిరిగి ఇవ్వకపోవడంతో బ్రాంచ్ మేనేజర్ విశాల్ కస్టమర్ల బంగారు ఆభరణాలతో పరారీ అయిన విషయం వెలుగు లోకి వచ్చింది. ఈ విషయం తెలియగానే ఈ బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టిన కస్టమర్లంతా ఒక్కసారిగా బ్రాంచ్ కి రావడంతో గందరగోల పరిస్థితి నెలకొంది. ఒకింత బ్రాంచ్ దగ్గర ఉద్రుత వాతావరణం నెలకొంది. తామంతా బంగారు ఆభరణాలపై పెట్టిన రుణాన్ని చెల్లిస్తామని తమ బంగారు ఆభరణాలను తిరిగి ఇవ్వాలని బ్యాంక్ సిబ్బందితో వాద్వివాదానికి దిగారు. దీంతో చేసేది ఏమీ లేక బ్యాంకు సిబ్బంది వికారాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వికారాబాద్ సీఐ బీమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ సంఘటనపై మణపురం బ్రాంచ్ సిబ్బంది స్పందించి కస్టమర్లెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని బ్రాంచ్ మేనేజర్ విశాల్ ఎన్ని బంగారు ఆభరణాలను అపహరించారనే విషయమై దర్యాప్తు చేస్తున్నామని పూర్తి సమాచారం అందగానే ప్రతి కస్టమర్ నష్టపోకుండా వారి బంగారు ఆభరణాలను వారికి అందజేస్తామని హామీ ఇచ్చారు. బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టిన కస్టమర్లు మాత్రమే వారి దగ్గర ఉన్న రసీదులతో బ్యాంకుకు రావాలని మిగతా వారెవరు బ్యాంకు దగ్గర ఆందోళన చేయవద్దని అన్నారు. బంగారు ఆభరణాల అపహరణకు బ్యాంకు యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకుంటుందని దీనిపై అన్ని చర్యలు ఉంటాయని అన్నారు. కానీ కస్టమర్లకు ఎలాంటి నష్టం జరగదని ఊహాజనితమైన వార్తలు నిజమని నమ్మి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సంఘటనపై వికారాబాద్ సిఐ భీమ్ కుమారుని ప్రశ్నించగా బ్యాంకులో సాంకేతిక సమస్య కారణంగా ఎంత బంగారం అపహరించింది వివరాలు రాలేదని పూర్తి వివరాలు వచ్చిన తర్వాత తగు చర్య తీసుకుంటామన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**

ఎల్ఆర్ఎస్ (లే అవుట్ రెగులలైజేషన్ స్కీం) పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోనీ ఆత్మకూరు రోడ్డుకు వెళ్ళే రహదారి పక్కన ఓ యజమాని తన ప్లాట్ రెగ్యులరైజేషన్ కోసం ఆన్ లైన్ లో చేసుకున్న దరఖాస్తు ను ఆ స్థలం వద్ద ఎల్ ఆర్ ఎస్ యాప్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు యజమాని ప్లాట్‌కు ప్రధాన రహదారికి ఎంత మేర విస్తీర్ణం ఉందని పంచాయతీ కార్యదర్శి ని అడిగి తెలుసుకున్నారు. ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తును యాప్ ద్వారా ఎలా పరిష్కరిస్తారని విషయాన్ని కలెక్టర్ ఫోన్ ద్వారా పరిశీలించారు. రెగ్యులరైజేషన్ కోసం యాప్‌లో ఉన్న ఎంపికలను క్షుణ్ణంగా పరిశీలించి క్లియర్ చేయాలని సూచించారు. ఇరిగేషన్, రెవెన్యూ,టౌన్ ప్లానింగ్ మూడు శాఖల అధికారులు సంయుక్తంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు. మూడు శాఖల అధికారులు సమన్వయంతో ప్లాట్ రెగ్యులరైజేషన్ దరఖాస్తుకు పరిష్కారం చూపాలని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిలిపి వేయాలని తెలిపారు.అలాగే మహబూబ్ నగర్ రోడ్డు మార్గంలోని రైతు బజార్ సమీపంలో 4.20 ఎకరాలలోని పలు ప్లాట్ల కు సంబంధించి ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ ఎలా జరుగుతుందని, 30 ఫీట్ల రోడ్డు మార్గం వదిలి పెడుతున్నారా లేదా అని, యాప్ లో సూచించిన ఎంపికలపై పూర్తిస్థాయిలో పరిశీలన చేయాలని ఆమె ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో సిబ్బందికి ఉత్పన్నమయ్యే.కామన్ సమస్యలకు జూమ్ ద్వారా అవగాహన కల్పించాలని టీపిఓ కిరణ్ కు కలెక్టర్ సూచించారు. మరికల్ మండలంలో ఇంకా పెండింగ్ లో ఉన్న 1800 ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వీలైనంత తొందరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మరికల్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి శాఖ పరమైన అంశాలపై తహసిల్దార్ జమీల్‌తో చర్చించారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను ఆమె పరిశీలించారు.చివరగా ఆత్మకూరు రోడ్ లో నూతనంగా నిర్మాణం అవుతున్న మండల కాంప్లెక్స్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఆ కాంప్లెక్స్ భవనంలో ఏ ఏ కార్యాలయాలు ఏర్పాటు అవుతున్నాయని? కాంప్లెక్స్ నిర్మాణ వ్యయం ఎంత అని తహసిల్దార్ ను అడిగి తెలుసుకున్నారు. మిగతా నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి కాంప్లెక్స్ ను ప్రారంభానికి అంతా సిద్ధం చేయాలని తహసిల్దారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పావని, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అల్లాదుర్గం అక్టోబర్ 19 (జనం సాక్షి)**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఆకస్మిక దానికి నిర్వహించారు. సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రిలో రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వ్యాక్సినేషన్ను పరిశీలించారు. ప్రతిరోజు హాస్పిటల్ కు ఎంతమంది రోగులు వస్తున్నారని డాక్టర్ను అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని ప్రశ్నించారు. ఇప్పటిదాకా ఎన్ని చేశారని ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హాస్పిటల్‌కి వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.



# వైద్య కళాశాల తరగతుల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

**మెదక్ బ్యూరో, అక్టోబర్ 18 (జనం సాక్షి ):**

మెదక్ పట్టణం పిల్లి కొటాల్ వైద్య కళాశాలలో నూతన ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 21న తరగతుల ప్రారంభోత్సవానికి హాజరుకానున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఇతర శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. పిల్లి కొటాల్ లోని వైద్య కళాశాలలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ సోమవారం రోజున మెడికల్ కళాశాలలో నూతన ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ సోమవారం ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ, ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఇతర శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు హాజరవుతున్న పక్షంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

## బాల్యవివాహాలను అరికట్టడంలో గ్రామ, మండల స్థాయి

# బాలల సంరక్షణ కమిటీల పాత్ర కీలకం

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో అక్టోబర్19( జనంసాక్షి)

బాల్యవివాహాలను అరికట్టడంలో గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీల (వీసీపీసీ), మండల స్థాయి బాలల సంరక్షణ కమిటీల (ఎంసీపీసీ) పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో బాల్యవివాహాలను అరికట్టే అంశంపై జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడం ఎంతో ముఖ్యమని చెప్పారు. జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా గ్రామ స్థాయి నుంచి అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామస్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను, మండల స్థాయిలో మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను యాక్టివేట్ చేయాలని సూచించారు. బాల్యవివాహాలను కట్టడి చేయడంలో ఆయా కమిటీలది కీలక పాత్ర అని చెప్పారు. వీసీపీసీలలో పంచాయతీ కార్యదర్శి, ఎంసీపీసీలలో తహసీల్దార్ బాల్య వివాహాల ప్రొవేషన్ అధికారులుగా(సీఎంపీఓ), క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. వీరికి బాల్య వివాహాలను కట్టడి చేయడంలో కేసులు



నమోదు చేయడానికి అధికారం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ చివరి వారంను "చైల్డ్ మ్యారేజ్ ప్రివెన్షన్ వీక్‌గా గుర్తించి కమిటీల ఆధ్వర్యంలో బాలల సంరక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్, డివైఎస్ఓ సుధీర్ రెడ్డి, బీసీ శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, డిపిఓ సురేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున, డిసిపిఓ రాంబాబు, ఫిషరీస్ అధికారి లక్ష్మప్ప, తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



## క్షేత్రస్థాయిలో పనుల పరిశీలించిన కలెక్టర్ క్రాంతి

**సంగారెడ్డిప్రతినిధి, అక్టోబర్ 19 (జనంసాక్షి)**

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులకు సూచించారు. సంగారెడ్డి, హత్నూరలో గల ప్రభుత్వ ఐటీఐ ప్రాంగణాలలో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన సముదాయాల నిర్మాణ పనులను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయని అధికారులను ప్రశ్నించారు. మరో మూడు మాసాలలో ఏ.టీ.సీ కేంద్రాల భవన సముదాయాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే తొలివిడతగా మంజూరీ లభించిన సంగారెడ్డి, హత్నూర ఐటీసీలలో ప్రవేశాలు చేపట్టినందున వీటి భవన నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ వేగ వంతంగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సైతం నిర్మాణ పనుల పరిశీలనకు విచ్చేసే అవకాశాలు ఉన్నందున నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. వీటి నిర్మాణాల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# పేటలో అట్టహాసంగా సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ



## ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయిలో విజేతలను చేసేందుకు సిఎం కప్ ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు.శనివారం సాయంత్రం జిల్లా కేంద్ర సమీపంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి ప్రారంభించారు.అక్కడి నుంచి ప్రారంభమైన క్రీడాజ్యోతి ర్యాలీ జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద ముగిసింది. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.వచ్చే నెలలో ప్రారంభం కానున్న సి.ఎం.కప్ క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలని ఆమె ఆకాంక్షించారు.నవంబర్ మొదటి వారంలో సి.ఎం కప్ క్రీడా పోటీలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులతో హైదారాబాద్‌లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు.గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సీఎం కప్ ర్యాలీకి సంబంధించి ఈ నెల 21న హైదరాబాద్‌లో సెర్ మనీ ఉంటుందని ఆమె తెలిపారు. మన జిల్లాలో కొన్ని ప్రాంతాలలో క్రీడలకు చాలా పేరు ఉందని, రెజ్లింగ్ పోటీలలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులు కూడా ఉన్నారని ఆమె చెప్పారు.ముఖ్యంగా క్రీడాకారులు ఎలాంటి సమస్యలు వచ్చిన వాటిని సానుకూలంగా పరిష్కరించుకుంటారన్నారు. జిల్లాకు చెందిన విద్యార్థులు తప్పకుండా ఈ క్రీడల్లో పాల్గొని నారాయణపేట కు రాష్ట్రస్థాయిలో పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలిపారు. తన చిన్న వయసులో అందరూ చదువుకుంటేనే ఉద్యోగాలు వస్తాయని అనేవారని, ఆటలాడితే రావనే అపోహ ఉండేదని, కానీ ఇప్పుడు చదువుకుంటేనే కాదు.. ఆటలాడితే(క్రీడా కోటలో) కూడా ఉద్యోగాలు వస్తాయని హిందీ నానుడిని ఈ సందర్భంగా ఎస్పీ ఉదాహరించారు.సి.ఎం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, జిల్లా యువజన సర్వీసుల శాఖ సిబ్బంది సాయి కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల విద్యార్థిని , విద్యార్థులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
20 అక్టోబర్ 2024

# పోలీసు వాహనాల నిర్వహణ గౌరవం పెంచేలా ఉండాలి

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి, అక్టోబర్ 19 (జనంసాక్షి):**

పోలీసు వాహనాల నిర్వహణలో నియంత్రణ పాటించి శాఖ గౌరవాన్ని పెంచాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు .శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎంటి విభాగం శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసు వాహనాల తనిఖీ, వాహనాల డ్రైవర్లకు శిక్షణతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి వాహనాన్ని స్వంత వాహనం మాదిరిగా చూసుకోవాలని, వేగ నియంత్రణ పాటిస్తూ వాహనం నడపాలని కోరారు.పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెంచే విధంగా పోలీసుల వాహనాల నిర్వహణ ఉండేలా డ్రైవర్లు మరింత క్రమశిక్షణతో విధి నిర్వహణ చేయాలని అన్నారు. డ్రైవర్లలంతా లైసెన్స్ కలిగి ఉండాలని, పోలీస్ శాఖ గౌరవం మీ చేతుల్లో ఉందనే విషయం గుర్తుంచుకుని, క్రమశిక్షణతో విధి నిర్వహణ చేస్తూ వాహనాల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. అతి వేగంతో వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ వాహనాన్ని తమ స్వంత చూసుకుంటూ శుభ్రంగా పోలీస్ శాఖ క్రమశిక్షణ ప్రతిబింబించేలా చూడాలన్నారు. ఘటనా స్థలానికి వెళ్లే సమయంలో, ఎస్కార్ట్, నేర పరిశోధన ప్రాంతాలకు వెళ్లే సమయంలోనూ వాహన సామర్థ్యానికి అనుగుణంగా వాహనాలను నడపాలని, నిర్దేశించిన వేగం మించకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజవాత్, ఏ.ఆర్.అదనపు డిఎస్పీ, వీరారెడ్డి , వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, కృష్ణ కిషోర్, వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు ఎంటి. విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి లక్ష్యాలు ఎంచుకోవాలి

- ప్రతిభ కలిగి ఉంటే ఉపాధికి కొదవలేదు
- వచ్చే10 సంవత్సరాల్లో 20 వేల మంది నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ ఇస్తాం
- పాలమూరు విశ్వవిద్యాలయం ఆవరణలో ఇంజనీరింగ్, లా కళాశాలలు నిర్మిస్తున్నాం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

విద్యార్థులు మంచి లక్ష్యాలు ఎంచుకోవాలని, ప్రతిభ కలిగిన వారికి ఉపాధి కొదవలేదని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో, పూర్వపు విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించడం కోసం 66 మంది విద్యార్థులకు 4 లక్షల 55 వేల రూపాయల స్కాలర్షిప్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 మంది నిరుపేద విద్యార్థులకు, 32 మంది మెరిట్ విద్యార్థులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ లు అందజేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రతిరోజూ ఏ వార్త చూసిన హెడ్ లైన్ విద్య పైన కనిపిస్తుందని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా విద్య, వైద్యం విషయంలో పూర్తిగా వెనక పడ్డామని అసెంబ్లీలో గణాంకాలతో సహా వివరించానని ఆయన గుర్తు చేశారు. రాబోయే 4 సంవత్సరాల్లో వసతులు పెంచి విద్యాలయాలను, విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేస్తామని, విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం చేస్తామన్నారు. మొదటి సంవత్సరం బలమైన పునాది వేసుకొంటేనే భవిష్యత్తు నిర్మాణం బలంగా ఉంటుందని, అందుకే ఆలస్యమైన పర్వాలేదు కానీ ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. మన రాష్ట్రంలో ఎవరూ చేయలేని ప్రయోగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోతుందని, స్కిల్ డెవలప్మెంట్ యునివర్సిటీని 57 ఎకరాల స్థలంలో 8 కోర్సులతో ప్రారంభిస్తున్నామని, హైదరాబాద్‌లో ఉండే స్కిల్ యూనివర్సిటీకి అనుబంధంగా ప్రతి జిల్లాలో ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఉంటుందని, అందుకు 500 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నామని, కార్పస్ ఫండ్ కు 100 కోట్ల రూపాయలు ఆదాని గ్రూప్ అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్కిల్స్ కలిగి ఉంటే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, లక్షల మంది పనిచేస్తున్న గొప్ప గొప్ప సంస్థలలో మీరు కూడా ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవడానికి, స్కిల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. పాలిటెక్నిక్ కళాశాలలను అప్ గ్రేడ్ చేస్తూ ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని, ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ప్రారంభించడం జరుగుతుందని, పాలమూరు విశ్వవిద్యాలయం లో ఇంజనీరింగ్ కాలేజ్, న్యాయ (లా) కళాశాల నిర్మాణం జరుగుతు న్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ బాబు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పూర్వపు విద్యార్థుల సంఘం అధ్యక్షులు రామేశ్వర్, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, కుమార్, ఎన్.శ్రీనివాస్, శ్యాం, రాంచంద్ర, పి.లక్ష్మినారాయణ, కౌన్సిలర్లు, మోతిలాల్, ఉమర్, ఖాజా పాషా, పాపారాయుడు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, సల్మాన్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో యువత రాణించాలి

## జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 19 (జనం సాక్షి)**

గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శనివారం సిఎం కప్ -2024 టార్చ్‌ని సంగాల పార్క్ వద్ద వెలిగించి జిల్లా కలెక్టర్ బియం సంతోష్, ఎస్పీ తోట శ్రీనివాస రావు, గద్వాల శాసనసభ్యులు కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. టార్చ్ ర్యాలీ పెద్ద సంఖ్యలో హాజరైన యువత సంగల పార్క్ నుండి గద్వాల కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సీఎం కప్ 2024 పై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ నుండి ఒలింపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావాలంటే గ్రామస్థాయిలోనే టాలెంట్‌ను గుర్తించడం అవసరమని పేర్కొన్నారు. సీఎం కప్ కార్యక్రమం ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మంచి నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో, అంత రాష్ట్రస్థాయిలో ఒలింపిక్స్‌లో వెళ్లే విధంగా ప్రోత్సహిస్తా మన్నారు. క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగంతోపాటు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఇటీవల ఒలింపిక్స్ లో పాల్గొన్న నిఖిత జరీన్, టి20 క్రికెట్ వరల్డ్ కప్ విజేత మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్పీ స్థాయిలో నియామకాలు ఇవ్వడం జరిగిందన్నారు. క్రీడలు ఇప్పుడు కేవలం ఆటలు మాత్రమే కాకుండా, ఒక ప్రొఫెషనల్ కెరీర్ గా మారుతాయన్నారు. మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, శారీరక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని, క్రీడలు వ్యక్తి ఎదుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికంగా దృఢంగా ఉంటామన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ క్రీడలు ఒక వ్యక్తి శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు. క్రీడల్లో ప్రావీణ్యం ఉన్నవారికి పోలీస్ శాఖలో ప్రవేశించడం సులభం, ఎందుకంటే శారీరక ఆరోగ్యం,మానసిక బలాన్ని కలగలిపితేనే ఈ రంగంలో సవాళ్లను అధిగమించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, బెటాలియన్ డిఎస్పి రఘునాథ్ చౌహాన్, జిల్లా క్రీడా అధికారి బి.యస్ ఆనంద్, అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్

### సర్కార్ పూటకో మాటతో రైతన్నకు దగా

### రైతాంగానికి క్షమాపణలు చెప్పాల్సిందే



**వనపర్తి,అక్టోబర్19(జనంసాక్షి):**

రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. రైతు భరోసాప్రస్తుత ఖరీఫ్ కు ఇవ్వడం లేదని వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన ప్రకటనకు నిరసనగా వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ మాట్లాడుతూ రైతు భరోసా ఇవ్వలేమని సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చెప్పడాన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దివాళా తీసినట్లు రుజువైందని దుయ్యబట్టారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ సాక్షిగా రైతులకు డిసెంబర్ 9 నాటికి 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణ మాఫీ కోసం రూ. 30వేల కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. క్యాబినేట్లో రూ. 27వేల కోట్లు మంజూరు చేస్తున్నట్లు తీర్మానించి, తీరారచూస్తే కేవలం రూ.17వేల కోట్లు ఇచ్చి రైతులను దగా చేశారని ఘాటుగా విమర్శించారు. డిసెంబర్ 9 తర్వాత రైతు భరోసా క్రింద యాసంగిలో ఒక్క ఎకరానికి రూ.7500 వాన కాలానికి రూ.7500 చొప్పున సీజన్‌కు 9000ల కోట్లు ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారని అన్నారు. సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం రైతులను నట్టేట ముంచడమే అని దుయ్యబట్టారు.కౌలు రైతులకు,రైతు కూలీలకు రైతు భరోసా ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి రైతు భరోసా ఇవ్వనందుకు ముక్కునేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతి ఇచ్చి జాబ్ క్యాలండర్ ప్రకటిస్తామని నిరుద్యోగులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆసరా ఫించన్, కళ్యాణ లక్ష్మితో పాటు తొలం బంగారం,మహిళలకు రూ.2500 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు నాగన్న యాదవ్, ఉంగ్లమ్. తిరుమల్, జాత్రునాయక్, దేవర్ల నరసింహ, జోహెబ్ హుస్సేన్, ప్యాట తిరుపతయ్య, చిలుక సత్యం, మహేశ్వర్ రెడ్డి, సయ్యద్ జమేళ్,శాంతన్న సాగర్, చీర్ల శ్రీనివాసులు, జానంపేట శ్రీను,సూర్యవంశపు గిరి, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, వహీద్, బాలకృష్ణ, వజ్రాల రమేష్, కవితా నాయక్, బెంగాలీ రఘు, ఖాదర్కా, అయ్యూబ్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అరుదైన పురస్కారం

**మక్తల్ అక్టోబర్ 19 (జనంసాక్షి)**

సామాజిక సేవ కార్యక్రమాలతో ఎమ్మెల్యేకి గౌరవ డాక్టరేట్ గత 30 సంవత్సరాలుగా రాజకీయంగా ప్రజలకు సేవలు అందిస్తూనే అనేక సామాజిక, సహాయక కార్యక్రమాలు చేపడుతూ ప్రమాదాలలో గాయపడిన వారిని తన చేతులతో తన వాహనంలో ఎక్కించుకొని మరి ఆసుపత్రులకు తీసుకువెళ్లి సొంత ఖర్చులతో వైద్యం చేయించడం ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికీ గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వర్చ్యువల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాండిచ్చేరి వారిచే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని శనివారం తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలోనీ కంబన్ కళారై ఆరాగం వేదికగా జరిగిన కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సేవా రంగానికి సంబంధించిన గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. పాండిచ్చేరిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకిటి శ్రీహరి హాజరై తెలుగులో ప్రసంగించడం పట్ల ఎమ్మెల్యేతో ఫోటోలు దిగేందుకు అక్కడి ప్రముఖులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన జీవిత కాలంలో చివరి అంకం వరకు ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడతానని ప్రకటించారు.తన సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు డాక్టరేట్ ను అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ డాక్టరేట్ వాకిటి శ్రీహరిని నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# ముఖ్యమంత్రి కప్-2024 క్రీడలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి




## అసిస్టెంట్ కలెక్టర్ సత్యనారాయణ

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 19 (జనం సాక్షి)**

తెలంగాణ ముఖ్యమంత్రి కప్ - 2024 క్రీడలను ప్రతిష్మాత్మకంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశం హాల్ నందు సీఎం కప్-2024 పోటీలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ,మండల, జిల్లా స్థాయిలో క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్,ఎంఈఓ, పీఈటీలు క్రీడలను నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి,ఒక కమిటీని ఏర్పాటు చేయాలనీ సూచించారు.సీఎం కప్-2024 షెడ్యూల్ ప్రకారం, గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు అక్టోబర్ 21 నుండి 24 వరకు, మండల స్థాయి పోటీలు అక్టోబర్ 26 నుండి 30 వరకు, జిల్లా స్థాయి పోటీలు నవంబర్ 8 నుండి 13 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 16 నుండి 26 వరకు శిక్షణా శిబిరం, నవంబర్ 28 నుండి డిసెంబర్ 5 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులను ఎంపిక చేయడంలో శ్రద్ధ తీసుకోవాలని, ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులను గుర్తించడం ముఖ్యమని, వారి ప్రతిభను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ క్రీడా పోటీల నిర్వహణలో స్థానిక వనరులను వినుయోగించుకోవాలని సూచించారు. ఈ క్రీడల్లో ప్రధానంగా ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలనీ అధికారులకు ఆదేశించారు. విద్యా అభ్యాసంలో అంతరాయం లేకుండా క్రీడల్లో కూడా పాల్గొనే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. మండల స్థాయిలో క్రీడలు ఘనంగా జరగాలని, విద్యార్థుల్లో క్రీడా ఆసక్తి పెంచడానికి పెద్ద ఎత్తున క్రీడలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్‌డిఓ రామ్ చందర్, ఎఓ వీర భద్రప్ప, జిల్లా క్రీడా అధికారి బియస్ ఆనంద్, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ప్రధానోపాధ్యాయులు, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు సంత స్థలాన్ని సాధించుకుంటాం



## బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్

**పెబ్బేరు అక్టోబర్ 19 (జనం సాక్షి)**

పెబ్బేరు సంత స్థలాన్ని సాధించుకుంటామని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంతం దయాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం పెబ్బేరు పురపాలక పరిధిలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, పెబ్బేరు సంతస్థలంపై ప్రతిపక్షాలు ప్రజలను అయోమయం గురి చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు తీర్పు అనుకూలంగా వచ్చిందని కరపత్రాలు పంపిణీ చేయడం అని ఆగ్రహం వ్యక్తం చేశారు, మాజీ మంత్రి బినామీ నీలం గౌడ్ పోలీస్ స్టేషన్కు వెళ్లి కోర్టు తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని ప్రొటెక్షన్ కోరడం సిగ్గుచేటు అన్ని విమర్శించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు సొంత స్థలం పై పూర్తి విశ్వాసంగా ఉన్నారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని 30 ఎకరాల 19 గుంటలు స్థలాన్ని సంతకే కేటాయించేందుకు పలుమార్లు హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. మున్సిపల్ పాలకవర్గం ప్రజలను అయోమయం గురి చేయడం మానుకోవాలని, చాతకానితనాన్ని ప్రజలు హేళన చేస్తున్నారని ఆరోపించారు. పెబ్బేరు సంత ఉపాధి వృక్షము లాంటిదని ఎంతో మందికి జీవనాధారం గా మారిందని మార్కెట్ డైరెక్టర్ రామాన్ గౌడ్ గుర్తు చేశారు. కరపత్రాలు పంపిణీ చేసిన విషయం తెలిసిన ప్రతిపక్షాలు నోరు మెదకపోవడం అనుమానాలకు తావిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి ఎండి షకిల్ సత్యనారాయణ, సునీల్ మార్కెట్ డైరెక్టర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ టౌన్ అక్టోబర్ 19 (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన చిన్న పిల్లల గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో స్టార్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్. సుమన్ వ్యాస్ 78 మంది చిన్న పిల్లలకు గుండె వ్యాధులకు సంబంధించి స్క్రీనింగ్ చేసి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మందికి తదుపరి చికిత్స అవసరమని గుర్తించారు. వీరికి హృదయ ఫౌండేషన్ ఆధ్వర్యం లో స్టార్ ఆసుపత్రి హైద్రాబాద్ లో ఉచితంగా శాస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు హృదయ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.పద్మ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. సంపత్ కుమార్ సింగ్, స్టార్ ఆసుపత్రి సీనియర్ మేనేజర్ పద్మాకర్, అసిస్టెంట్ మేనేజర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### భూతల్లిని కాపాడుకుందాం..

# సైనికుల్లా పని చేద్దాం

## కౌన్సిల్ ఫర్ గ్రి రెవల్యూషన్ ఫౌండర్ లక్ష్మారెడ్డి



**మాగనూర్ అక్టోబర్ 19(జనం సాక్షి):**

పుడమి తల్లి భూమాతను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుడిగా పని చేయాలని కౌన్సిల్ ఫర్ గ్రి రెవల్యూషన్ ఫౌండర్ లక్ష్మారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్, తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ ఎర్త్ క్లబ్-యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ బృందం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 9వ తరగతి పిల్లలను ఇద్దరి చొప్పున స్కూల్ ఎర్త్ క్లబ్‌గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పిల్లలు అందురు భాగస్వామ్యులు అయి భావి తరాలకు ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందనీ అన్నారు. పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. మనం మట్టి, గాలి, నీరు, కు నిత్యం సంబందం కలిగి ఉన్నామని,ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదన్నారు.అందుకుగాను మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషద మొక్కల ఉపయోగంపై అవగాహణ కల్పించారు. ప్రతి పిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలను పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎమ్ మురళీధర్ రెడ్డి, బాబు సీజీఆర్ మెంటార్ టీచర్, వెంకట స్వామి, పిడి రాకేష్, ఉపాధ్యాయుల బృందం మరియు సీజీఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ పాలడుగు నగేష్, ఉపాధ్యాయుల బృందం, సిజిఆర్ జిల్లా ఇంచార్జి కొత్తపల్లి రవి, లీడ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కవితాను వర్తనం సాహిత్యంలో వినూత్న ప్రయోగం

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, అక్టోబర్ 19 (జనంసాక్షి):**

కవితాను వర్తనం అనే నూతన ప్రక్రియను చేపట్టడం సాహిత్యంలో వినూత్న ప్రయోగమని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభివర్ణించారు. సుప్రసిద్ధ కవి, కాళోజీ పురస్కార గ్రహీత కోట్ల వెంకటేశ్వర రెడ్డి కవితాను వర్తనం చేసిన మనసులోని కవితనై కవితా సంపుటిని నిరంజన్ రెడ్డి శనివారం ఆవిష్కరిం చారు. ఆవిష్కర్తగా వచ్చిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోట్ల వెంకటేశ్వర రెడ్డి కవిత్వాన్ని విశ్లేషిస్తూ నిత్య కవితా చైతన్య శీలి అని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిగా కోట్ల ప్రయోగశీలి అని అభినందించారు. పాత్రికేయులు ఆనందాచారి రాసిన సంపాదకీయాలను కవితాను వర్తనం చేయడం కొత్త తరానికి ఎంతో స్ఫూర్తివంతమని పేర్కొన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ .రఘు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా అలఓకగా వర్తమాన సమాజం మీద ఎంతో చిత్తశుద్ధితో కవిత్వాన్ని రాస్తున్న కవులలో కోట్ల ఒకరు అన్నారు. ఈ కావ్యాన్ని తనకు అంకితం చేసినందుకు ధన్యవాదాలు చెబుతూ సుప్రసిద్ధ పాత్రికేయులు కటకోజ్వల ఆనందాచారి తన సంపాదకీయాన్ని కవితాను వర్తనం చేయడం తెలుగు సాహిత్యంలో ఒక ప్రయోగం అన్నారు. మిత్రునిగా ఈ కవితా సంపుటి తనకు అంకితం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కవితా సంపుటిని అనంతోజు మోహనకృష్ణ సమీక్షిస్తూ కోట్ల వెంకటేశ్వర రెడ్డి కవితా రచనలో కొత్త తరానికి మార్గదర్శకత్వం వహిస్తున్నాడు అన్నారు. ఈ సభలో ఆత్మీయ అతిథులుగా కాసుల ప్రతాపరెడ్డి, ముదిరాజు ప్రవీణ్ ,ఎంవి రాఘవరెడ్డి, అరిగె రాజు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
20 అక్టోబర్ 2024
తెలంగాణ

## ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న 8000 కోట్ల రూపాయలు ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి



**ఎస్ఎఫ్ఐగా డిమాండ్**

**కాప్రా, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ రాధిక ఎక్స్ రోడ్లో విద్యార్థులతో ర్యాలీగా వచ్చి రాస్తారోకో నిర్వహించారు. ప్రైవేట్ డిగ్రీ, పిజి.మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలతో చర్చించి, విద్యార్థుల ఫీజు సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని, దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ, పిజి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు,ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని, ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## గ్రూప్ వన్ పరీక్ష ఆపాలి అనేది ప్రతిపక్షాల టార్గెట్

- ఓర్వలేకనే మా మీద బురద జల్లుతున్నాయి.
- దశాబ్ద కాలంగా ఉద్యోగాలకు నోచుకోని వారికి నిరీక్షించేలా చేయడం మంచిది కాదు
- ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ తో ముందుకు వెళ్తున్నాం
- వరుసగా పరీక్షలు నిర్వహిస్తున్నాం
- ఎంత ఒత్తిడి వచ్చినా అడ్డంకులు వచ్చిన డీఎస్సీ నిర్వహించాం
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 19 (జనం సాక్షి)**
ప్రభుత్వంపై బురద జల్లి కుట్రతో గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించ కుండా టార్గెట్ చేశాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. ఎంపీ తోపాటు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మీడియా. సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రిగా బండి సంజయ్‌కి కోర్టుల మీద గౌరవం లేదా అని ప్రశ్నించారు. ఒక కేంద్ర మంత్రి గా కోర్టులను గౌరవించాలని సూచించారు. బాధ్యత గల కేంద్ర మంత్రి బండి సంజయ్ చర్చకు రాకుండా రోడ్ల మీద రచ్చ చేయడం ఇది చాల దుర్మార్గం అన్నారు. విద్యార్థులు కాని వారి తో కేటీఆర్ సుప్రీం కోర్ట్ లో కేసు వేయించి డ్రామా లు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవళిక అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న రోజు ఎక్కడికి పోయినావు కెటిఆర్ అంటూ ఎద్దేవా చేశారు. ఆనాడు విద్యార్థుల భవిష్యత్తు బాధలు మీ ప్రభుత్వానికి కనిపించలేదా ప్రశ్నించారు. మొన్నటికి మొన్న డీఎస్సీ వాయిదా వేయాలంటూ ఓర్వలేక కుట్రలు కుతంత్రాలు పన్నారని ఆరోపించారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది డీఎస్సీ నిర్వహించి ప్రతిపక్షాలకు జీర్ణించుకోలేక పోతున్నాయని అన్నారు. డీఎస్సీ ద్వారా11600 ఉపాధ్యాయులకు నియామక పత్రాలు చారిత్రాత్మకమైన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు.

చరిత్రలో ముందు ఎన్నడు54 శాతం బీసీ లకు రిజర్వేషన్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనైనా ఇప్పటికైనా ఇచ్చిన ఘనత మొదటి సారి మా కాంగ్రెస్ ప్రభుత్వానిదే గర్వించ దగ్గ నియామకాలుగా గుర్తు చేశారు. 29 జీవో మీద విద్యార్థులు అపోహలు వీడాలి అని సూచించారు. పదేళ్లు అధికారంలో ఉండి గ్రూపు వన్ ఎందుకు పెట్టలేదని బి ఆర్ ఎస్ నాయకులను ప్రశ్నించారు.

ప్రతిపక్షాలు విద్యార్థులను రెచ్చ గొట్టి వారి భవిష్యత్తును ఆగం చేయాలని చూస్తున్నారు అని దయచేసి విద్యార్థులు గమనించాలని మీరు ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మకండి మీ భవిష్యత్తును ఆగం ఆగం చేసుకోవద్దని హితవు పలికారు.బండి సంజయ్ విద్యార్థులకు మంచి జరుగుతుంది అంటే మీరు వ్యతిరేకం చేయడం సరి అయినది కాదు అన్నారు.

జిఓ 29 పైన కోర్టు నిర్ణయం తీసుకుంది అని మనం కోర్టు నిర్ణయాన్ని గౌరవిస్తూ అమలు చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు మీరు వారి మాటలు నమ్మి మీ భవిష్యత్ ఆగం చేసుకోకండి గుర్తు చేస్తూ నిరుద్యోగ సమస్య నిర్మూల నే లక్ష్యంగా ప్రజా పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గ్రూప్ ఒన్ పరీక్షపై రాజకీయం చేయకుండా ప్రతిపక్షాలు ముఖ్యంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కోర్టు నిర్ణయం గౌరవించాలి అన్నారు.

ప్రభుత్వం చిత్తశుద్ధితో నిరుద్యోగ బాధలు అర్థం చేసుకొని ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం ముందుకెళ్తుంది అని కృత నిర్చయం కృత నిశ్చయంతో ఉందన్నారు.

ప్రతిపక్షాల మాటలు పట్టించుకోకుండా విద్యార్థులు దయచేసి మీ ప్రణాళిక ప్రకారం పరీక్ష రాయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ బురదలో మీరు పడి మీ భవిష్యత్తును చెడగొట్ట వద్దని హితవుపలికారు.గత పది సంవత్సరాలు గా ఉద్యోగాలకు నోచుకోని వారిని ఇంకా నిరీక్షించేలా చేయడం భావ్యం కాదు అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించినట్లు గా వరుసగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒత్తిడి , అడ్డంకులు అధిగమించి డీఎస్సీ విజయవంతంగా నిర్వహించాం అన్నారు. తెలంగాణ సాధించుకున్నదే నీళ్లు ,నిధులు, నియామకాలు అవి నెరవేరే లేదన్న ఉద్దేశంతోనే ప్రజలు బిఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు అని ప్రజల ఆకాంక్ష ఆలోచనలు నెరవేర్చేందుకు శక్తివంతం లేకుండా కృషి చేస్తామన్నారు.మా ప్రభుత్వం వచ్చినా 90 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామకాలు జరిపి అందజేసినట్లు తెలిపారు. ఇది చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు మా మీద బురద జల్లుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.

## 72 కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలి

### హైదరాబాద్ ఆర్డీఓ మహిపాల్‌కు వినతిపత్రం



**చంపాపేట్, జనం సాక్షి :** సిపిఎం పార్టీ జంగంమేట్ డివిజన్ ఆధ్వర్యంలో 72కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్ వెంటనే కేటాయించాలని హైదరాబాద్ (ఆర్డీఓ )రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ మహిపాల్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జంగంమేట్ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. బండ్లగూడ మండలం జంగంమేట్ ఎం.సి.హెచ్ క్వార్టర్స్ 72కుటుంబాలు దళితులు నివసిస్తున్న స్థలాలు ప్రభుత్వం తీసుకొని 16 నెలలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. 16నెలలు కాదు కదా 9సంవత్సరాలైనా ఇప్పటివరకు అలాట్మెంట్ చేయలేదు పట్టాసర్టిఫికెట్లు ఇవ్వలేని పరిస్థితి ఉంది గత ప్రభుత్వం మోసం చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం వారికి వెంటనే అలాట్మెంట్ పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని హైదరాబాద్ ఆర్డీఓ మహిపాల్ గారికి వినతిపత్రంతో విన్నవించుకోవడం జరిగింది. ఆర్డీవో వారు సానుకూలంగా స్పందిస్తూ కొన్ని రోజుల్లో అలాట్మెంట్ పట్టా సర్టిఫికెట్లు ఇస్తామని బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కిషన్ రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉస్మాన్‌నగర్‌లో జంట రిజర్వాయర్ల ట్రయల్ రన్

- హాజరైన ఎండీ అశోక్ రెడ్డి
- 1.27 లక్షల మందికి చేకూరనున్న లబ్ధి
- నవంబర్ మొదటి వారం లోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశం



**హైదరాబాద్, అక్టోబర్ 19( జనంసాక్షి):** ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ – 2, ప్యాకేజీ 2 లో ఉన్న పటాన్ చెరు నియోజకవర్గంలోని ఉస్మాన్ నగర్ లో నిర్మిస్తున్న 4, 2 ఎంఎల్ సామర్థ్యం కలిగిన జంట రిజర్వాయర్ల ట్రయల్ రన్ ను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీలో తాగునీటిని ఈ రెండు రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ లైన్లు పూర్తయి.. రిజర్వాయర్ల నిర్మాణం దాదాపు చివరి దశకు చేరుకుందని చెప్పారు. ఇప్పటికే 2 ఎంఎల్ రిజర్వాయర్ ఇన్ లెట్, అవుట్ లెట్ నిర్మాణం పూర్తి కావడంతో ప్రయోగాత్మకంగా ట్రయల్ రన్ నిర్వహించామన్నారు. మిగిలిన ఎలక్ట్రికల్ పనులు, క్లోరిన్ రూమ్, 4 ఎంఎల్ రిజర్వాయర్ కు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తి చేసి నవంబర్ మొదటి వారంలోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించారు.

ఈ ఉస్మాన్ నగర్ రిజర్వాయర్ల సర్వీస్ ఏరియాకు సబంధించిన వాటర్ ఆడిట్ ను ప్రారంభించాలని సూచించారు. ప్రయోగాత్మ కంగా ఈ రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తున్న ప్రతి చుక్కనూ లెక్క కట్టేలాగా ఫ్లో మీటర్ ను పెట్టి, చివరి వినియోగదారుని వద్ద కూడా మీటర్ రీడింగ్ సరిపోయేలా లెక్క కడితే ట్రాన్స్ మిషన్ లాస్ తెలుస్తుందని అన్నారు. దాని ద్వారా వృథాగా పోతున్న నీటిని గుర్తిం చి దాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకునే అవకాశముంటుందని చెప్పారు. ఫలితంగా ఖర్చు కూడా తక్కువ అవుతుందన్నారు.

**తెల్లాపూర్ ఎస్టీపీ నిర్మాణానికి స్థలం గుర్తింపు**

అమృత్ పథకంలో భాగంగా నిర్మించే 39 ఎస్టీపీల్లో.. తెల్లాపూర్ లో (31 ఎమ్మెల్డీల సామర్థ్యం) నిర్మించ తలపెట్టిన ఎస్టీపీ కోసం స్థలం ఎంపిక చేయడానికి తెల్లాపూర్ లోని మేళ్ల చెరువు, వనం చెరువు పరివాహక ప్రాంతాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో కలిసి పర్యటించారు. ఎస్టీపీ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించారు. మొదటగా మేళ్ల చెరువు వద్ద సరిపడా స్థలం అందుబాటులో లేకపోవడంతో.. చివరికి వనం చెరువు దగ్గర ఎస్టీపీ నిర్మాణానికి సరిపడా స్థలాన్ని గుర్తించారు. ఇదే విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలతో చర్చించి.. ఎస్టీపీ నిర్మాణం వల్ల జరిగే లాభాల్ని వివరించారు. దీని వల్ల మురుగు నీటిని శుద్ధి చేయడమే కాకుండా.. చెరువు కలుషితం కాకుండా కాపాడుకో వచ్చని తెలిపారు. దీంతో వారు సూత్రప్రాయంగా అంగీకరించి, ఎస్టీపీ నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు.

**నల్లగండ్ల ఎస్టీపీ సందర్శన**

అనంతరం నల్లగండ్లలో నిర్మిస్తున్న 7 ఎమ్మెల్డీ సామర్థ్యం గల ఎస్టీపీని ఎండీ సందర్శించారు. సివిల్ పనులు చివరి దశలో ఉన్న ఈ ఎస్టీపీలో మెకానికల్, ఎలక్ట్రికల్ పనులు ఏక కాలంలో చేపట్టి.. నవంబర్ చివరి నాటికి పూర్తి చేయడానికి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. వెట్ వెల్, ఎస్బీఆర్, బ్లోయర్ రూమ్ వద్ద పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీజీఎం పద్మజ, జీఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులపై మేనేజర్ బూతు పురాణం

### రైతు పంట రుణంలో కోట్‌పల్లి యూనియన్ బ్యాంకు మేనేజర్ అత్యుత్సాహం

- అప్పు తెచ్చి రైతులు లోన్ కడితే.. కట్టిన దానికంటే తక్కువ లోన్ కొడుతుండు
- అధిక వర్షాలతో రైతు పంటలు నాశనం




**కోట్‌పల్లి, అక్టోబర్ 19( జనంసాక్షి):**
**అధిక వర్షాలు కురవడంతో రైతులు ఎంతో ఆశతో వేసుకున్న పంటలు నాశనం కావడం ఓవైపు కలవర పెడుతుంటే.. మరోవైపు బ్యాంకు మేనేజర్లు రైతుల పట్ల అత్యుత్సాహం ప్రదర్శించడం రైతులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్న సంఘటన కోట్ పల్లి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్లో తాజాగా వెలుగు చూసింది.**

రైతులకు బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలని ఓవైపు ప్రభుత్వం బ్యాంకు మేనేజర్లకు ఆదేశాలు జారీ చేస్తే... రైతులు తమ లోను క్రమం తప్పకుండా కట్టడంలో భాగంగా ఇతరుల వద్ద అప్పు తెచ్చి లోను పడితే కట్టిన దానికంటే తక్కువ లోను మంజూరు చేయడం పట్ల రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కొట్‌పల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా తాజా సంఘటన... కోట్‌పల్లి మండలం కరీంపూర్ గ్రామానికి చెందిన సుందరి బందెయ్య కు కోటపల్లి యూనియన్ బ్యాంకు లో 2-10 గుంటల భూమి ఉండగా గతంలో 2 లక్షల పైగా రుణం తీసుకుని సంవత్సరం లోపు వచ్చిన మిత్తితో కలిపి 2 లక్షల 22900 చెల్లించగా.. మళ్లీ 2 లక్షల 22900 ఇవ్వమని మేనేజర్ను అడగగా 2 లక్షలు మాత్రమే క్రాప్ లోను ఇచ్చాడు. తన భార్య సువర్ణకు 2 ఎకరాల 30 గుంటలు భూమి పై గతంలో 2 లక్షల పైగా లోను ఇస్తే 2 లక్షల 22900 రూపాయలు మిత్తితో చెల్లించి మళ్లీ 2 లక్షల 22,900 రూపాయలు కావాలని అడిగితే 1లక్ష అరవై వేల రూపాయలు మాత్రమే రుణం ఇచ్చాడని మేము సావుకారుల వద్ద అప్పు తెచ్చి రుణం చెల్లిస్తే ఒక కుటుంబంలోనే 80 వేల రూపాయల కు పైగా లోను తక్కువ ఇవ్వడం జరిగింది. సార్ మేము ఇతరుల వద్ద అప్పు తెచ్చి కట్టాము మాకు డబ్బుల ఇబ్బంది ఉంది పూర్తిగా లోను గతంలో ఉన్నంత ఇవ్వండి అని మేనేజర్ దృష్టికి తీసుకుపోతే నేను ఇచ్చినంటే మీరు తీసుకోవాలి లేదంటే ఎవరికైనా చెప్పుకోండి అంటూ రైతుల మోహన పాసుబుక్కులు కొట్టి బయటికి వెళ్ళండి అని రైతుల పట్ల మేనేజర్ పరుష పదజాలంతో రైతులను బ్యాంకు వెలుపలకి తరిమేశాడు. ఇది ఒక రైతు కుటుంబానికి సంబంధించిన సమస్య కాదు కోట్ పల్లి యూనియన్ బ్యాంక్ లో ఉన్న చాలామంది రైతుల సమస్య. సామాన్య రైతులు బ్యాంకు మేనేజర్ తో మాట్లాడుదామంటే రైతులకు హిందీ రాదు.. మేనేజర్ కు తెలుగు రాదు. దీంతో రైతులు ఏమి మాట్లాడినా చెవిటి వాడి ముందు శంకు ఊదిన చందంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇబ్బందులు పడుతున్న రైతుల పట్ల అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న మేనేజర్లను తొలగించి రైతులకు న్యాయం చేయాలని రైతులు ప్రాధేయ పడుతున్నారు. ముందే అధిక వర్షాలతో రైతులు పంట నష్టపోయి పరిషన్లో ఉంటే... మరోవైపు బ్యాంకు మేనేజర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని రైతులు ఆవేదనకు గురి అవుతున్నారు.

## భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి





- ఎస్సీ, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి
- అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్.. బక్కి వెంకటయ్య
- జిల్లా కలెక్టర్, సీ.పీల పనితీరు భేష్.. చైర్మన్ కితాబు

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 19(జనంసాక్షి)**
ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అధ్యక్షతన ఎస్ పి షబరిష్, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, రేణిగుంట్ల ప్రవీణ్‌లతో కలిసి ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీ కేసులు వివిధ అంశాల పై సమీక్షించారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శభరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘనస్వాగతం పలికినారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ కార్యాలయం లో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. ఈ సంద ర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, ఎస్పీ లకు సూచించారు.

పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీ లకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిష్ చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు.

ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, ఎం సంపత్ రావు, ఆర్డిఓ కె సత్య పాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ, బిసి సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్, రవిందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా అధికారులు, తాహసిల్దార్లు, ఎంపి డిఓ లు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



టిఎన్జీఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉద్యోగుల దీర్ఘకాలపు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై గడ్డం ప్రసాద్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, నాలుగో తరగతి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.





## బాల్య వివాహాలు, బాల కార్మికుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కోఆర్డినేటర్ మాధవి రెడ్డి

**శంషాబాద్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అశ్రీత ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలనపై సమాజంలో అవగాహన పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా సిపిఐ నాయకులు పర్వతాలు మాట్లాడుతూ సిపిఐ పార్టీ ద్వారా ఇప్పటికీ ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సమాజంలో బాల్య వివాహాలను బాల కార్మికులను నిర్మూలించే బాధ్యత సమాజంపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రభువు ముదిరాజ్, సిపిఐ సీనియర్ నాయకులు యాదగిరి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఐహెచ్‌ఆర్‌ఓ దక్షిణ భారత దేశం అధ్యక్షుడిగా ఎస్.కె ఏహెచ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సయ్యద్ కాజిమ్ అలీ హష్మీ

**చంపాపేట్( జనం సాక్షి)**
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (ఐహెచ్‌ఆర్‌ఓ) దక్షిణ భారత దేశం అధ్యక్షుడిగా హైదరాబాద్‌కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఎస్‌కేఏహెచ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సయ్యద్ కాజిమ్ అలీ హష్మీని నియమించినట్లు సంస్థ వైస్‌చైర్‌పర్సన్ కెప్టెన్ రామ ఆర్య ఉత్తర్వులు జారీ చేశారు. దక్షిణ భారతదేశానికి అధ్యక్షుడిగా నియమించడం పట్ల సయ్యద్ కాజిమ్ అలీ హష్మీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాజిమ్ అలీ మాట్లాడుతూ, నా అనుభవం, నైపుణ్యంతో మానవాళి యొక్క ఉత్తమ ప్రయోజనాల కోసం నిజాయితీ, గౌరవంతో ఈ బాధ్యతలను న్యాయం చేస్తానని తెలిపారు.

# విద్యాకమీషన్‌తో తెలంగాణా విద్యావ్యవస్థ ప్రక్షాళన సాధ్యమేనా!?




**ఖమ్మం,అక్టోబర్ 19 (జనంసాక్షి)**

తెలంగాణా రాష్ట్రం లో కునారిల్లు తున్న విద్యావ్యవస్థ ను గాడిలో పెట్టేందుకు తెలంగాణా ప్రభుత్వం ఇటీవల తెలంగాణా విద్యా కమీషన్ మొఏర్పాటు చేసింది.అంతే,కాదు!విద్యలో యొక్కవిప్లవాత్మక ఆలోచనలు కలిగిన, ముక్కుసూటి వ్యక్తిత్వం కలిగిన మాజీ ఐఏయస్ అధికారి ఆకునూరి మురళి ని విద్యా కమీషన్ చైర్మెన్ గా సైతం వెనువెంటనే తెలంగాణా ప్రభుత్వం నియామకం జరిపింది.విద్యారంగంలో నిపుణులు అయిన ప్రొ.హరగోపాల్ లాంటి వారిని కమిటీ లో నియమించారు. విద్యారంగంపై ప్రభుత్వాలు వేసిన వివిధ కమీషన్లు, విద్యారంగం లో మార్పులపై ఆరంభం నుండి మేధావుల సూచనలు, సంపూర్ణ విద్యాహక్కుకైపోరాడుతూ వచ్చిన ప్రజాసంఘాల ఆందోళనలు తో విద్యారంగం లో సంస్కరణలు జరుగుతూ వచ్చాయి.వాటి ఫలితమే అందరికీ విద్య,విద్యలో సమానం అవకాశం అనే నినాదం ముందు కొచ్చింది.ఈమేరకు , ప్రాదమిక విద్యా అభియాన్,సర్వశిక్షా అబియాన్ లాంటి సంస్థలు తో పాటు యుపిఏ ఆద్వర్యం లోని కేంద్ర ప్రభుత్వం అంతిమంగా అందరికీ విద్యా,సమాన అవకాశాలు హక్కు రూపంలో విద్యా హక్కు నుచట్టబద్దంచేసింది. విద్యాహక్కుచట్ట బద్దంచేసూ _"విద్యాహక్కుచట్టం - 2009" రూపుదిద్దుకుంది.ఇదివిద్యారంగంలో వచ్చిన సమగ్రచట్టమనే కొంత వరకు చెప్పుకోవచ్చును. విద్యాహక్కు చట్టం విద్యార్థుల (యంయల్‌యల్) మినిమమ్ లెవెల్ ఆఫ్ లెర్నింగ్ నునియమబద్దం చేయడంతోపాటు పాఠశాల వ్యవస్థలో,సిలబస్ , పరీక్షావిధానంలోసమూలమైన మార్పులు తెచ్చింది.రాష్ట్రానికో విధంగా ఉన్న పరీక్షావిదానంలో సైతం విప్లవాత్మక మైన మార్పులు తెచ్చి సమగ్ర నిరంతర మూల్యాంకనం (సి సి ఇ) ప్రక్రియ ను ముందుకు తెచ్చింది.దీనితో దేశవ్యాప్తంగా ఒకే మూల్యాంకనం విధానం చిన్న చిన్న మార్పులతో అమలులోకి వచ్చింది.అంతే కాదు? పాఠశాల అందుబాటు అనే సమస్యను సైతం అధిగమించి విద్యాహక్కుచట్టం-2009లో సర్వశిక్షా అబియాన్ నిబంధనలు అయిన 5కిలోమీటర్ల పరిదిలో ఉన్నత పాఠశాల,3కిలోమీటర్ల లోపు ప్రాథమికోన్నత పాఠశాల,ఒక కిలోమీటరు లోపు ప్రాథమిక పాఠశాల ఉండాలనే నిబంధన చట్టబద్దం అయ్యింది.అంతే,కాదు!విద్యాహక్కు చట్టం మరో ముఖ్యమైన నిబంధన ముందుకు తెచ్చింది.అది వయస్సుఆదారిత తరగతి అంటే విద్యార్థి వయస్సును బట్టి 8వతరగతి వరకు ఎలాంటి దృవపత్రం లేకుండా అర్హత ఉన్న తరగతిలో చేరే హక్కు చేకూరింది. మన దేశంలో చట్టం అయితే వచ్చింది కానీ,అదిఅమలుజరిగేలోపు కేంద్రం లో బిజేపి, రాష్ట్రం లో కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అదికారంలోకి వచ్చింది.కేంద్రంలో అదికారంలో ఉన్న బిజేపి విద్యాహక్కు చట్టాన్ని పెద్దగా పట్టించుకోకుండా తనబావజాలంకు అనుగుణంగా కేంద్రం లో నూతన విద్యావిధానం -2020 తెచ్చింది.దీనిప్రకారం విద్యా ఉమ్మడిజాబితాలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రాదమిక స్థాయినుంచి యూనివర్సిటీ స్థాయివరకు కేంద్ర విద్యాశాఖ,యుజీసి చేతుల్లో అదికారం ఏకీకృతం అయ్యేలా చట్టం రూపొందించారనే విమర్శ లున్నాయి.అంతేకాదు తమకున్న మత దృక్పథం ను నైతిక, ధార్మిక విద్య పేరుతో రుద్దబోతున్నారనే విమర్శలు విద్యారంగం లోని నిపుణులు ఓవైపు చెబుతున్నారు.ఇదిలా ఉండగా రాష్ట్రం లో గత పదేళ్ళుగా అధికారం లో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కేజీ టు పిజీ నాణ్యమైన ఉచిత విద్యా నినాదం అయితే ఇచ్చింది కానీ,ఆదిశగా విద్యారంగం లో అడుగులు పడలేదు?పైగా కులాల పేరుతో మండలానికో గురుకులం ఏర్పాటు చేయడం,దానిలో తాత్కాలిక సిబ్బంది ని నియమించడం మూలంగా ప్రాదమిక విద్యావ్యవస్థ ఓడిదుడుకులుకు లోనైంది.ఈఅనాలోచిత చర్యలవలన వందలాది ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత గలబోధనా సిబ్బంది ఉన్నా? విద్యార్థుల సంఖ్య దారుణం గా పడిపోయి మూతబడే స్థితి కి చేరుకున్నాయి.అనేక ఏళ్ళుగా రిటైర్ అయిన ఉపాద్యాయులు స్థానంలో నియామకాలు చేపట్టక పోవడం వలన ప్రభుత్వ పాఠశాల వ్యవస్థలో దారుణ మైన బోధనా, పర్యవేక్షణా లోపం తలెత్తింది!దీనితో ప్రాదమిక,ఉన్నత విద్యావ్యవస్థలో విద్యా ప్రమాణాలు పడిపోయాయి. ఇకయూనివర్సిటీలలో అద్యాపక పోస్టులు,వైస్ ఛాన్సలర్ ఖాళీలను భర్తీ చేయక పోవడం, గ్రాంట్లు సకాలంలో సరిగా ఇవ్వక పోవడం వలన అత్యంత ప్రమాణాలు కనబర్చిన ఉస్మానియా, కాకతీయ లాంటి ప్రముఖ యూనివర్సిటీలలో పరిస్థితి "నానాటికి తీసినట్టు నాగం బొట్టు"అన్న సామెత ను గుర్తు చేసేవిగా ఉన్నాయి.ఇక కొత్తగా స్థాపించిన శాతవాహన, పాలమూరు, గాంధీ యూనివర్సిటీ లపరిస్థితి ఇక సరేసరి!?. ఇట్లాంటి స్థితి లో తెలంగాణా లో అదికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా కమిషన్ నియామకం అనేది నూటికి నూరు పాళ్ళు సరైన చర్యనే!? అయితే కేంద్రంలో అధికారం లో ఉన్న బిజేపి ప్రకటిత విద్యావ్యవస్థ, రూపొందించిన చట్టాలు,గత పదేళ్ళుగా తెలంగాణా రాష్ట్రం లోకునారిల్లిన విద్యావ్యవస్థ ను దృష్టిలో పెట్టుకొని తెలంగాణా విద్యావ్యవస్థ కు కొత్తగా ఏర్పడిన కమీషన్ దిశానిర్దేశం చేయాల్సి ఉంటుంది.విద్య ఉమ్మడి జాబితా అంశం కనుక రాష్ట్ర స్థాయిలో కొన్ని చుట్టాలు, కేంద్ర చట్టాలకు లోబడి చేసుకుని అమలు చేసే అదికారం ఉంది.

తెలంగాణా విద్యావ్యవస్థ కు ప్రదానమైన శత్రువు ప్రైవేటు విద్యావ్యవస్థ విస్తృతి!? ఈవిషయంలో విద్యా కమీషన్ చైర్మెన్ గా నియమితులైన ఆకునూరి మురళి గారికి కొన్ని విప్లవాత్మకమైన ఆలోచనలు ఉన్నాయి.అందులో ఒకటి ప్రభుత్వ విద్యావ్యవస్థ ను బలోపేతం చేసి,అందరికీ విద్య సమానం అవకాశాలు కోసం ప్రైవేటు విద్యావ్యవస్థ ను పూర్తిగా రద్దు చేయడం,లేదా ప్రభుత్వ విద్యావ్యవస్థ లో ప్రైవేటు వ్యవస్థను విలీనం చేయడం!ఆకునూరి మురళి గారి ఈ ఆలోచనలు సమర్థనీయమే!కానీ,ఇప్పట్లో ఇది ఈ ప్రభుత్వాల పడగ నీడన ఇది సాద్యం అవుతుందా?అనేది ప్రదాన ప్రశ్న.ఏదిఏమైనా తెలంగాణాప్రభుత్వ విద్యావ్యవస్థ బాగుపడాలంటే తీసుకునే చర్యలు ఖచ్చితంగా ప్రైవేటు వ్యవస్థ ను పూర్తిగా తొలగించడం కానీ, పాక్షికంగా నియంత్రణ చేయడం గానీ జరగాలి.మోదటిది సాద్యం అయ్యే అవకాశం లేదు!? ఎందుకంటే,ప్రభుత్వాలకు వెనుక నుండి ప్రైవేటు విద్యావ్యవస్థను నడిపేశక్తుల ప్రోద్బలం ఉండనే ఉంటుంది.ప్రైవేటు విద్యా వ్యవస్థ వారే ప్రజాప్రతినిధులు గా కూడా చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఇక విద్యా కమీషన్ ప్రభుత్వ పాఠశాలల్లో పడిపోతున్న విద్యార్థుల సంఖ్య ను పెంచడం అనేది ప్రదాన ఆలోచన గా ఉండాలి. కునారిల్లిన ప్రభుత్వ పాఠశాల స్థానంలో కుల, మతాలకతీతంగా, సామాజిక సవాళ్ళను అధిగమించ గలిగిన పూర్వ పాఠశాల ఆదర్శాలు తీసుకొని,నేటి తరం అవసరాలు పరిపూర్ణం చేసే విద్యావ్యవస్థ అవస్యకత తో పాటు, మన పాఠశాలవ్యవస్థ పునర్వ్యవస్థీకరణ చేయాల్సి ఉంది.ఈదిశగా ఇతర దేశాల్లో ఉన్న విధంగా ఏక్యాచ్మెంట్ ఏరియా విద్యార్థులు ఆయాపాఠశాలల్లో ప్రవేశం పొందే విధంగా చూడాలి.అంటే ప్రభుత్వ పాఠశాల క్యాచ్ మెంట్ ఏరియా లోకి ప్రైవేటు పాఠశాలల ట్రాన్స్పోర్ట్ అందకుండా కనీసం చూడాలసి ఉంటుంది.కుల ,మత ప్రాతిపదికన పెట్టిన గురుకులాలను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లుగా మార్చి,అందులోని విద్యార్థులను ఆయాక్యాచ్ మెంట్ ఏరియా ప్రభుత్వ పాఠశాలల్లోకి తరలించాలసి ఉంటుంది.అదేసమయంలో విశాలమైన ప్రాంగణం, వసతి సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల లను మినీగురుకులాలుగా మార్చి హస్టల్ సౌకర్యాలు ఏర్పరచాలసి ఉంటుంది.ఇప్పటకే తెలంగాణా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మద్యహ్నా భోజనం,ఉదయం అల్పాహారం అందిస్తున్నారు.రాత్రి భోజనం ఒకటి ఏర్పాటు చేసి, గురుకులం సిబ్బంది ని మినీ గురుకులాలకు సర్దుబాటు చేస్తే! ప్రభుత్వం కు పెద్ద ఖర్చు కూడా కాదు! అయితే, ప్రభుత్వ పాఠశాలలలో బోధనా సిబ్బంది నియామకాలు,కనీసం సౌకర్యాలు ఏర్పరచడం, మానిటరింగ్ వ్యవస్థ పటిష్టంగా అమలు జరపడం కంపల్సరీ అవుతుంది.ఇకపోతే,మినీ గురుకులాలను రాత్రి కొంత సమయం ట్యూషన్ సెంటర్ లు గా నడిపి పిల్లలను ఇండ్లకు పంపి, తల్లిదండ్రులు తో స్వేచ్ఛ గా గడిపే మానవీయ అవకాశం కూడా ఇచ్చే వెసులుబాటు ఉంటుంది.ఆకునూరి మురళి ఆద్వర్యంలో ఏర్పాటైన విద్యాకమీషన్ తెలంగాణా రాష్ట్రం లోని విద్యారంగం మేదావులు,ఉపాద్యాయ సంఘాల అబిప్రాయాలు సైతం ప్రజాస్వామ్య బద్దంగా సేకరించి సమీక్షించు కోవాల్సి ఉంటుంది.అంతేకాదు,ఎంతో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలతోపాటు అన్ని యూనివర్సిటీలులో సిబ్బంది భర్తీ, నిధుల కొరత సత్వరమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణా విద్యారంగం సంస్కరణ, అబివృద్ధి కి ఆకునూరి మురళి సిఫార్సులు తోడ్పడాలని ఆశిద్దాం.కమీషన్లు కాలయాపనకే నన్న ఒక అబిప్రాయం , అపనమ్మకాలను తొలగించే విధంగా విద్యా కమిషన్ పని విదానం ఉండాలని,ఇప్పటికైనా తెలంగాణా విద్యావ్యవస్థ గాడిలో పడాలని ఆశిద్దాం



## మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలలో బుక్స్ పంపిణీ చేసిన ఐటీడీఏ పీవో

- ఇదే కళాశాలలో చదువుకొని ఎమ్మెల్యే అయ్యాను ఎమ్మెల్యే పాయం..
- ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి.. తహసిల్దార్..

**మణుగూరు, అక్టోబర్ 15 (జనంసాక్షి):**

క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని ఐటీడీఏ పీవో రాహుల్ పేర్కొన్నారు. శనివారం మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ముఖ్య అతిథిగా విచ్చేసీ విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థులు క్లాసులతో. పాటు, సమాజం పైన అవగాహన కలిగి ఉండాలి, విద్యార్థులకు కచ్చితంగా లక్ష్యం అనేది పెట్టుకోవాలి. ఈ వయసులో వేరే ఆలోచనలు వస్తుంటాయి. వాటిని అధిగమించి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఉన్నత శిఖరాలు వెళ్లే విధంగా మన జీవితం ఉండాలని ప్రతి ఒక్క విద్యార్థి పట్టుదలతో చదవాలన్నారు. విద్యార్థుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తాం. విద్యుత్ తోనే మనుగడ ఉంటుందనీ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్ళాలనీ అన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో క్రమశిక్షణగా ఉన్నారు.. ఈ ప్రాంతంలోనే చదువుకుని ఇవాళ ఎమ్మెల్యే అయ్యాను. చదువుకునే సమయంలో ఎన్నో కష్టాలు,భాధలు చూశాను. కార్య క్రమంలో డేవిడ్ రాజు,తహసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీ డీవో శ్రీనివాస రావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్. నాగమణి నాయక్. నాగేశ్వరరావు చారి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధికారులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మారిన ప్రాథమిక పాఠశాల

**మునగాల, అక్టోబర్ 19(జనంసాక్షి):**

మద్యం అమ్మాలంటే విద్యాసంస్థలు, ఆలయాలకు కనీసం 100 మీటర్ల దూరంలో ఉండాలి. లేకపోతే ప్రభుత్వం అనుమతి ఇవ్వదు. అలాంటి నిబంధనలున్న పరిస్థితుల్లో మద్యానికి ప్రభుత్వ విద్యాసంస్థలు అడ్డాగా మారడం విస్మయానికి గురిచేస్తోంది. మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం - 2 లు మందు బాబులకు అడ్డాగా మారుతోంది. ఈ పాఠశాలకు ప్రహరీ గోడ, గేటు కూడా ఉన్నప్పటికీ మందుబాబులు ఏమాత్రం పట్టించుకోకుండా విద్యాసంస్థ అనే విషయాన్ని కూడా మర్చిపోయి కేవలం త్రాగాలనే ఉద్దేశంతో మాత్రమే విద్యాలయాన్ని మందుశాలగా మారుస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మందుబాబులకు హద్దు అదుపు లేకుండా పోతుంది. విచ్చలవిడిగా మద్యం తాగి ఖాళీ సీసాలు, మిగిలిన తినుబండారాలను అక్కడే పడేసి వెళ్తున్నారు. రోజూ ఉదయం పాఠశాలకు చేరుకునే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ఆవరణలో పడి ఉండే మద్యం సీసాలు, తిని పడేసిన తినుబండారం ప్యాకెట్లను చూసి అవాక్కవుతున్నారు. మందుబాబులకు అనేకమార్లు పాఠశాల ఉపాధ్యాయులు ఈ విధంగా చేయకూడదని చెప్పినప్పటికీ ఏమాత్రం మార్పు రాకపోవడం శోచనీయం. రాత్రివేళల్లో ప్రభుత్వ పాఠశాలలో మద్యం త్రాగే వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, దేవాలయాల లాంటి విద్యాలయాలను కాపాడి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## విద్యాశాఖాధికారి మారినా.. బోర్డులో పేరు మారలే..!

### మండల విద్యాశాఖ అధికారి ఇంకా వి. వీరస్వామేనా..

### నెలలు గడుస్తున్నా బోర్డుపై పేరు మార్చని అధికారులు..

**మణుగూరు అక్టోబర్ 19 (జనంసాక్షి):**

మణుగూరు విద్యాశాఖ అధికారుల తీరు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.అధికారులు మారుతున్నా ఏ అధికారి వచ్చారన్న సమాచారాన్ని బోర్డుపై మార్చడం లేదు. మణుగూరు మండల నూతన విద్యాశాఖాధికారి గా స్వర్ణ జ్యోతి మూడు నెలల క్రితం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఉన్న విద్యాశాఖ అధికారి వి. వీరస్వామి ఇక్కడినుంచి బదిలీ అయ్యారు.అయితే మండల అధికారి ఛాంబర్ వద్ద ఏ అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారో తెలిపే బోర్డు ఏర్పాటు చేశారు.ప్రస్తుతం పని చేసిన వారి పేర్లు అందులో పొందుపరచాల్సి ఉంటుంది. అయితే గతంలో పనిచేసి వెళ్లిన వి వీరస్వామి బాధ్యతలు చేపట్టి బదిలీపై వెళ్లారు. ఆ బోర్డుపై అతని పేరే ఇంకా కొనసాగుతోంది. కొత్తగా వచ్చిన స్వర్ణ జ్యోతి పేరును ఇంకా బోర్డులో చేర్చకపోవడం అధికారుల పని తీరుకు అద్దం పడుతోంది. కొత్త విద్యాశాఖ అధికారి వచ్చి మూడు నెలల కావస్తున్నా ఇంకా పాత




అధికారే ఉన్నారా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. విద్యాశాఖ కార్యాలయంలో అధికారుల తీరు మారలేదు. ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేయాల్సిన అధికారులు మాకెందుకులే అనుకుంటున్నారా... లేక మార్చడం మర్చిపోయేంతగా పనుల్లో నిమగ్నమయ్యారా.. అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యాశాఖలోనే అచ్చుతప్పులు ఉంటే పిల్లలకేం చెబుతారని ముక్కున వేలేసుకుంటున్నారు.

## గౌడన్నలకు కాటమయ్య రక్ష కిట్ అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి రూరల్,అక్టోబర్ 19 (జనంసాక్షి)**

మండలంలోనిఅనాజీపురం గ్రామ పరిది జి ఎన్ ఫంక్షన్ హల్ లో జరిగిన సమావేశం లో గౌడ సోదరులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గౌడ సోదరులందరికి పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు ప్రారంభోత్సవం కాబట్టి కొంద రికి మాత్రమే ఇవ్వడం జరిగింది.అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి కల్లు గీసే కార్మికులందరికి త్వరలో "కాటమయ్య రక్ష కిట్" ఇవ్వబడుతుంది అని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అబ్కారి సి ఐ నరేందర్, ఎస్ ఐ గణేష్,సూపరిండెంట్ సైదులు, గీత కార్మికులు నాగిరెడ్డి పల్లి గీత కార్మిక సంగం అధ్యక్షులు గుండాల మల్లేష్,ఉపాధ్యక్షులు



మాజీ సర్పంచ్ పచ్చి మట్ల శివరాజ్,చింతల శంకర్, మద్దెల శంకర్, కల్లెం లాలయ్య, వాసగోని సాయి, గుండాల శ్రీనివాస్, శ్రీనివాస్, పశ్చిమట్ల లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంను కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్..

### ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి సన్నధాన్యానికి మాత్రమే బోనస్..

**మిర్యాలగూడ ,అక్టోబర్ 18 (జనంసాక్షి)**



మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్ నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో కలిసి స్థానిక శాసనసభ సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయం లో ఎవరు కూడా అసత్య ప్రచారాలు నమ్మవద్దని అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, రైస్ మిల్లులలో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతు తెలుసుకోవాలి...ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు.అలాగే నిబంధనలు ప్రకారం ధాన్యం తీసుకువచ్చి ప్రతీ రైతు మద్దతు ధర పొందవచ్చు...సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ అది కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే వర్తిస్తుందని తెలిపారు అనంతరం కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కాల్ సెంటర్ ను ఏర్పాటు,ధాన్యం కొనుగోలు పై సీఎం, మంత్రులు నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నారని జిల్లాలో ధాన్యం కొనుగోలు కోసం 156 కేంద్రాల ఏర్పాటు,అవసరం అనుకుంటే మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఎమ్మార్వో హారిబాబు అలగడప పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, అధికారులు, ,కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం విక్రయాలు నిబంధనలకు పాతర..

నిడమనూరు మండలంలో వైన్స్ యజమానులు నిబంధనలకు పాతరేస్తు ఎంఆర్పి కంటే అదిక ధరలకు మద్యం విక్రయిస్తూ మద్యం ప్రియులను నిలువు దోపిడి చేస్తున్నారు.
వైన్స్ నిర్వహికులు ఆదాయం పైన ఉన్న ధ్యాస ప్రజల ప్రాణాలపై లేకుండా పోయిందని చెప్పవచ్చు. యువత తాగుడుకు బానిసై ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాధుడే లేడు. మండలంలో మద్యం ఏరులై పారుతుంది. గ్రామాల్లో గల్లికో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- వైన్స్ యజమానల ఇష్టారాజ్యం
- మైనర్లకు మద్యం విక్రయిస్తున్న దుస్థితి
- పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు
- ఎమ్మార్పీ కంటే ఎక్కువ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న వైనం
- చోద్యం ఎక్సైజ్ అధికారులు




**నిడమనూర్ అక్టోబర్ 19 జనంసాక్షి :**

నిడమనూరు మండలంలో మద్యం ఏరులై పారుతుంది. నిడమనూరు మండల కేంద్రానికి ఆనుకొని రెండు వైన్ షాపులు ఉన్నాయి .రెండు వేరువేరు చోట పెట్టి మద్యం అమ్మకాలు నిర్వహించాలి అలా కాకుండా రెండు వైన్సులు సిండికేట్ గా ఏర్పడి అధిక ధరలకు మద్యం విక్రయిస్తు దోచుకుంటున్నారని మద్యం ప్రియులు లబోదిబ్బ మంటున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు కనీసం తనిఖీలు నిర్వహించడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అటు వైన్స్ నిర్వాహకులు ఇటు ఎక్సైజ్ అధికారులు ఆదాయంపై లెక్కలు వేసుకుంటున్నారు కానీ వైన్స్ షాపులలో జరుగుతున్న మోసాలపై నిఘ సారించడం లేదు. ఎక్సైజ్ అధికారులను ఏ మాత్రం లెక్కచేయకుండా వైన్స్ నిర్వాహకులు ఆడిందే ఆట పాడింద పాటగా వారు తీరు ఉన్నదని చెప్పవచ్చు ఇదే అదునుగా భావించిన వైన్స్ యజమానులు సిండికేట్ గా మారి దోపిడీ చేస్తున్నారని పలురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యం ప్రియులు వైన్ షాపుల తీరుపై ఎంత గగ్గోలు పెట్టిన ఆప్కారి శాఖ అధికారులు కిమ్మనకుండా కూర్చోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. వారికి మామూలు ముట్టుతుండడంతో మద్యం అధిక ధరలకు విక్రయించిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యతలేని సరుకు ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి విక్రయిస్తున్న పట్టించుకోవడంలేదని మద్య ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుమ్మడం రెవెన్యూ శివారులో కోట మైసమ్మ ఆలయనికి అతి సమీపంలో వైన్స్




ఏర్పాటుచేసి మద్యం విక్రయిస్తుండపట్ల భక్తులకు ,మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాల్సి నటువంటి విద్యార్థులు దారి గుండా వెళ్తూ మద్యం సేవిస్తున్న వారిని చూసి విద్యార్థులు సైతం చెడిపోయే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మైనర్లకి మద్యం విక్రయిస్తూ నిబంధనలు తుంగలో తొక్కుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. వైన్స్ ల వద్ద మైనర్లకు మద్యం విక్రయించరాదని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆచరణకు నోచుకోవడం లేదు. మద్యం విక్రాల ధరల సూచిక బోర్డులు కూడా వైన్స్ ల వద్ద లేకపోవడంతో అధిక ధరలకు విక్రయించడం పరిపాటిగా మారింది .ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు నిద్రమత్తు వదిలి నిబంధనలు పాటించని వైన్స్ లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు నిడమనూర్ మండలంలో ఉన్నటువంటి నాలుగు వైన్స్ నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గ్రామాల్లో గల్లి గల్లికి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ వాహనాల ద్వారా రవాణా చేస్తూ తమ వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు.

# ఇక ఐపీఎల్ మ్యాచ్‌లన్నీ హాట్‌స్టార్‌లోనే!

● హాట్‌స్టార్‌లో జియో సినిమా విలీనం




**ముంబై, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** రిలయన్స్, డిస్నీ మీడియా వ్యాపారాల విలీనానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. ఈ రెండు దిగ్గజ సంస్థల విలీనం జరిగిన తరువాత, కేవలం ఒక్క ఓటీటీ మాత్రమే ఉంచేందుకు రిలయన్స్ నిర్ణయించినట్లు సమాచారం. ఇందులో భాగంగా డిస్నీంహాట్‌స్టార్‌లో జియో సినిమాను విలీనం చేయబోతున్నారని తెలుస్తోంది. అప్పుడు ఆ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను 'జియో హాట్‌స్టార్'గా వ్యవహరించనున్నారని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అప్పుడు క్రికెట్ మ్యాచ్ లైవ్ ప్రసారాలు అన్నీ హాట్‌స్టార్‌లోనే వీక్షించాల్సి ఉంటుందన్నమాట. వయకామ్ 18, స్టార్ ఇండియా విలీనం వేళ - డిస్నీ, రిలయన్స్ సంస్థలు నిర్వహిస్తున్న రెండు ఓటీటీలను ఏం చేస్తారనేది చాలా రోజుల నుంచి ఆసక్తికరంగా మారింది. తొలుత హాట్‌స్టార్‌నే జియో సినిమాలో విలీనం చేస్తారని వార్తలు వచ్చాయి. తర్వాత స్పోర్ట్స్, ఎంటర్‌టైన్‌మెంట్‌లకు రెండు వేర్వేరు ఓటీటీలను కొనసాగించాలన్న ఆలోచన కూడా రిలయన్స్ చేసినట్లు తెలిసింది. ఆఖరికి జియో సినిమానే డిస్నీంహాట్‌స్టార్‌లో విలీనం చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. హాట్‌స్టార్‌కు ఉన్న మెరుగైన టెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందుకు కారణమని సమాచారం. జియో సినిమాకు గూగుల్‌ప్లే స్టోర్‌లో 100 మిలియన్ డౌన్‌లోడ్స్ ఉండగా, డిస్నీంహాట్‌స్టార్‌కు ఏకంగా 500 మిలియన్ డౌన్‌లోడ్స్ ఉన్నాయి. అంటే జియో సినిమా కంటే 5 రెట్లు ఎక్కువ డౌన్‌లోడ్స్ హాట్‌స్టార్‌కు ఉన్నాయి. ఈ రెండింటి విలీనానంతరం ఇది అతిపెద్ద ఓటీటీ ప్లాట్‌ఫామ్‌గా అవతరించనుంది.

దేశంలో స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వివిధ టీవీ ఛానెళ్లతో పాటు, ఓటీటీ ప్లాట్‌ఫామ్ (డిస్నీంహాట్‌స్టార్)ను నిర్వహిస్తోంది. ఇక రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18 కూడా బ్రాడ్‌కాస్టింగ్ టెలివిజన్ ఛానెళ్ల వ్యాపారాలతో పాటుగా, ఓటీటీని (జియో సినిమా) కూడా నడుపుతోంది. దీంతోపాటు ప్రొడక్షన్, మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూషన్‌లోనూ ఉంది. జాయింట్ వెంచర్‌ను ఏర్పాటుచేయాలని ఈ ఏడాది ఫిబ్రవరిలో రిలయన్స్, వాల్ట్ డిస్నీ ఓ ఒప్పందానికి వచ్చాయి. ఈ విలీనానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్?సీఎల్?టీ) ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ డీల్ పూర్తయితే వివిధ భాషల్లో వందకు పైగా ఛానెళ్లు, 2 ఓటీటీలు విలీన సంస్థ చేతిలో ఉండనున్నాయి. విలీనం అనంతరం ఈ జాయింట్? వెంచర్?కు నీతా అంబానీ ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. ఈ సంయుక్త సంస్థలో 63.13 శాతం వాటా రిలయన్స్‌కు, 36.84 శాతం వాటా డిస్నీకి వెళ్లనున్నాయి. విలీనం అనంతరం ఓటీటీ వ్యాపారాభివృద్ధికి రూ.11,500 కోట్లు రిలయన్స్ పెట్టుబడిగా పెట్టనున్నట్లు రిలయన్స్ ఇప్పటికే ప్రకటించింది.




## రూ.5 లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ రద్దు..



● జీఎస్టీ జీఓఎం సిఫారసు..!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు, సీనియర్ సిటిజన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మంత్రుల బృందం (జీఓఎం) సమావేశం ప్రతిపాదించింది.

టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు, సీనియర్ సిటిజన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మంత్రుల బృందం (జీఓఎం) సమావేశం ప్రతిపాదించింది. ప్రస్తుతం రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా పథకాలపై అందరికీ జీఎస్టీ రద్దు చేయాలని పేర్కొంది. అయితే రూ5. లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీ కొనసాగుతుంది. వచ్చేనెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో హెల్త్ బీమా పాలసీలు, టర్మ్ జీవిత బీమా పాలసీల ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీ తగ్గింపు, మినహాయింపు విషయమై తుది నిర్ణయం తీసుకోనున్నది.

ఇక కొన్ని వస్తువులపై జీఎస్టీ వసూళ్లను క్రమబద్ధీకరించాలని ప్రతిపాదించింది. తాగునీరు, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లు, లగ్జరీ రిస్ట్ వాచీలు, బూట్లపై తగ్గించాలని సూచించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింక్ వాటర్ మీద జీఎస్టీ 18 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం కోరింది. జీఎస్టీ జీఓఎం సిఫారసులను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే సైకిళ్లపై 12 నుంచి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గి రూ.10 వేల లోపు ధరకు దిగి వస్తాయి. ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లపై జీఎస్టీ 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం ప్రతిపాదించింది. ఇక రూ.25 వేల పై చిలుకు ధర గల లగ్జరీ రిస్ట్ వాచీలపై జీఎస్టీ 18 నుంచి 28 శాతానికి పెంచాలని సూచించింది. రూ.15 వేల పై చిలుకు విలాసవంతమైన బూట్లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని పేర్కొంది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
| --- | --- | --- |
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్
₹75,110 (24 క్యారెట్లు) | ₹68,850 (22 క్యారెట్లు)

చెన్నై
₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹97,500

## 5జీ నెట్‌వర్క్‌లో జియో ఆధిపత్యం

**హైదరాబాద్, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** 5జీ నెట్‌వర్క్ ఎక్స్పీరియన్స్‌లో రిలయన్స్ జియో నెంబర్‌వన్‌గా అవతరించింది. 5జీ నెట్‌వర్క్ కవరేజ్, లభ్యత... రెండింటిలోనూ జియో అద్భుతమైన పనితీరును ప్రదర్శించింది. ఓపెన్ సిగ్నల్ తాజాగా విడుదల చేసిన నివేదికలో, ఆంధ్రప్రదేశ్ టెలికాం సర్కిల్ (ఆంధ్ర, తెలంగాణల)లో జియో అసాధారణమైన పనితీరును హైలైట్ చేసింది. ఓపెన్ సిగ్నల్ నివేదిక ప్రకారం, జియో 5జీ కవరేజ్ టవర్లు 66.7% నెట్‌వర్క్ లభ్యత స్కోర్‌తో దాని పోటీదారుల కంటే ఎక్కువగా ఉన్నాయి. అంటే ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లోని జియో వినియోగదారులు మూడింట రెండు వంతుల సమయం 5జీ సేవలను యాక్సెస్ చేయగలరు, ఇది దాని సమీప ప్రత్యర్థితో (24.4%) పోలిస్తే చాలా ఎక్కువ. విస్తృతమైన మరియు స్థిరమైన 5జీకనెక్టివిటీని అందించడంలో జియో ముందంజలో ఉందని నివేదిక పేర్కొంది. ఫలితంగా ఈ ప్రాంతంలోని వినియోగదారులు హై-స్పీడ్ ఇంటర్నెట్ సేవలతో పాటు వీడియో స్ట్రీమింగ్, గేమింగ్, వివిధ అప్లికేషన్‌లలో ఉత్తమ అనుభవాన్ని పొందవచ్చని వివరించింది. 5జీ కవరేజ్ అనుభవంలో కూడా ఆంధ్ర, తెలంగాణలలో జియో ముందుంది. 10 పాయింట్ల స్కేల్‌పై జియో 9.0 పాయింట్ల స్కోర్‌తో తన పోటీదారు ఎయిర్‌టెల్ (7.1 స్కోర్) కంటే ముందుకు వెళ్ళింది.

## రెండు రెట్ల లాభాలు గడించిన టెక్ మహీంద్రా..




**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ప్రముఖ ఐటీ దిగ్గజం టెక్ మహీంద్రా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై- సెప్టెంబర్ త్రైమాసికంలో రెండు రెట్లకు పైగా నికర లాభాలు గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో రూ.493.9 కోట్ల నికర లాభం సముపార్జించింది. ఈ ఏడాది సెప్టెంబర్ త్రైమాసికంలో ఆస్తుల విక్రయాలతో వచ్చిన ప్రత్యేక ఆదాయంతో నికర లాభం రూ.1,250 కోట్లకు చేరుకున్నట్లు శనివారం ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కంపెనీ ఆదాయం 3.49 శాతం పుంజుకుని రూ.12,863.9 కోట్ల నుంచి రూ.13,313.2 కోట్లకు చేరుకున్నది. ఆస్తుల విక్రయం ద్వారా రూ.4,502 కోట్ల ఇతర ఆదాయం లభించింది. 15 శాతం నిర్వహణ లాభాల సాధన కోసం ప్రాజెక్ట్ ఫోర్టియస్ ఆవిష్కరిస్తున్నట్లు టెక్ మహీంద్రా సీఈఓ మోహిత్ జోషి తెలిపారు. సెప్టెంబర్ త్రైమాసికంలో ప్రతి షేర్ మీద రూ.15 ఇంటరిం డివిడెండ్ అందిస్తామని సంస్థ సీఎఫ్ఓ రోహిత్ ఆనంద్ తెలిపారు. సెప్టెంబర్ త్రైమాసికంలో కొత్తగా 6,653 మంది ఉద్యోగులు జత కలిశారు. మొత్తం కంపెనీలో 1,54,273 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు.

# జాతీయం అంతర్జాతీయం

## సిన్వర్ పోర్టుమార్టం నివేదికలో సంచలన విషయాలు

● తలకు తగిలిన బుల్లెట్ వల్లే సిన్వర్ మృతి!
● ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ మృతి



**గాజా, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** హమాస్ అధినేత యాహ్యా సిన్వర్ మృతదేహానికి నిర్వహించిన శవ పరీక్షలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. సిన్వర్ తలపై బుల్లెట్ గాయం, ఎడమ చేతికి ఒక వేలు కత్తిరించినట్లు ఉన్నట్లు నివేదికలో వెల్లడించారు. ఇదిలా ఉండగా హమాస్ తదుపరి అధినేతగా సిన్వర్ తమ్ముడు మహమ్మద్ సిన్వర్ పేరు వినిపిస్తోంది. మూడు నెలలో వ్యవధిలో హమాస్‌కు చెందిన ఇద్దరు అగ్రనేతలను ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. జూలైలో హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియేను అంతమ్నొందించిన ఇజ్రాయెల్ తాజాగా మరో అధినేత యాహ్యా సిన్వర్‌ను ముట్టుబెట్టాయి. అక్టోబర్ 16న దక్షిణ గాజాలో ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో హమాస్ అధినేత మృతి చెందారు. అయితే సిన్వర్ తలపై బుల్లెట్ గాయం ఉందని, ఎడమ చేతికి ఒక వేలు కత్తిరించినట్లు ఉన్నట్లు పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైనట్లు న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ప్రచురించింది. తలకి తగిలిన బుల్లెట్ కారణంగానే సిన్వర్ మరణించి ఉండచ్చని పోస్టుమార్టం నిర్వహించిన ఇజ్రాయెల్ వైద్యుడు డాక్టర్ చెన్ కుగేల్ పేర్కొన్నారు. సిన్వర్ చేతికి గాయమైందని వెల్లడించారు. ట్యాంక్ లేక మిస్సైల్ నుంచి వచ్చిన షెల్ వల్ల ఆ గాయమై ఉండొచ్చని చెప్పారు. రక్తాన్ని ఆపేందుకు సిన్వర్ చేతిచుట్టూ ఒక వైర్‌ను చుట్టుకున్నట్లు కుగేల్ తెలిపారు. గన్‌షాట్ వల్ల మరణించారని వెల్లడించారు.

**డీఎన్ఏ పరీక్ష కోసమే చేతి వేలు**

సిన్వర్ మృతిని ధ్రువీకరించుకునేందుకు డీఎన్ఏ పరీక్ష కోసం ఇజ్రాయెల్ బలగాలు ఆయన చేతి వేలును కత్తిరించినట్లు సీఎన్ఎన్ కూడా ఇదే తరహా కథనాన్ని ప్రచురించింది. మృతుల్లో ఒకరికి సిన్వర్ పోలికలు ఉన్నట్లు అనుమానం రావడం వల్లే ఈ పరీక్షలు నిర్వహించనట్లు పేర్కొంది. సిన్వర్ ఇజ్రాయెల్ జైల్లో ఉన్నప్పుడు సేకరించిన డీఎన్ఏ ప్రొఫైల్‌తో పోల్చగా ఆ మృతదేహం ఆయనదేనని ధ్రువీకరించుకున్నట్లు కుగేల్‌ను ఉటంకిస్తూ సీఎన్ఎన్ కథనం వెల్లడించింది. సిన్వర్ దంతాలను కూడా కత్తిరించినట్టు పేర్కొంది. మెదట దంతాలను పరీక్షంగా తెలియలేదని తర్వాత వేలును పరీక్షంగా సిన్వర్ డీఎన్ఏతో సరిపోయిందని కుగేల్ చెప్పినట్లు కథనాన్ని ప్రచురించింది. సిన్వర్ ఉన్న భవనంలోకి ఇజ్రాయెల్ సైనికులు ప్రవేశించే ముందు ట్యాంక్ లేక మిస్సైల్ ఆ భవనంపై దాడులు చేశారు. అప్పటికే శిథిలావస్థకు చేరుకున్న ఆ భవనం దాడులతో పూర్తిగా నాశనమైంది. నష్టాన్ని అంచనా వేసేందుకు ఇజ్రాయెల్ దళాలు భవనంలోకి వెళ్లగా ఏకే అసాల్ట్ రైఫిల్స్, ఎస్?వీడీ డ్రాగునోవ్ స్నైపర్ రైఫిల్, మ్యాగజైన్లు, ప్రత్యక్ష మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

**తదుపరి అధినేతగా సిన్వర్ తమ్ముడు**

సిన్వర్ మృతితో ఇప్పుడు హమాస్ గ్రూప్‌ను ముందుండి నడిపించేదెవరనే చర్చ మొదలైంది. సిన్వర్ తమ్ముడు మహ్మమద్ సిన్వర్ హమాస్ తదుపరి అధినేతగా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. హమాస్ మిలిటరీ వింగ్‌లో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న మహమ్మద్ ఆ గ్రూప్‌లో కీలక వ్యక్తి. 2011లో ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్ షలిత్‌ను మహమ్మద్ సిన్వర్ బంధించి తన అన్నను జైలు నుంచి విడిపించుకున్నాడు. తమ సైనికుడిని క్షేమంగా తెచ్చుకునేందుకు యాహ్యా సిన్వర్‌తో పాటు దాదాపు వెయ్యి మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయాల్సి వచ్చింది. అతడు నాయకత్వ బాధ్యతలు చేపడితే గ్రూప్ వ్యూహాలు యథావిధిగా కొనసాగుతాయని భావిస్తున్నారు. అయితే శాంతి చర్చలు మరింత సవాలుగా మారొచ్చని అమెరికా అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పెద్దగా బయటకు కనిపించని ఇతడు ఇజ్రాయెల్ నిర్వహించిన పలు ఆపరేషన్లలో త్రుటిలో ప్రాణాల నుంచి బయటపడ్డాడు. ప్రస్తుతం ఇతడి కోసం నెతన్యాహు సేనలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. సిన్వర్ బాధ్యతలను హమాస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మహమ్మద్ అల్ జహార్ స్వీకరించే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్నాయి.

## పివి సింధుకు మరో ఏడాదిపాటు ఓడీ వెసలుబాటు

● ఆన్‌డ్యూటీ కాలాన్ని పొడిగించిన ప్రభుత్వం



**అమరావతి, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని మరో ఏడాది పొడిగించింది. ఆసియా, కామన్‌వెల్త్ క్రీడలతో పాటు 2025-26లో వివిధ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ నిమిత్తం పీవీ సింధుకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని పొడిగించింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఓడీని పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు 2016 ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. దీంతో అప్పటి తెలుగు ప్రభుత్వాలు పీవీ సింధును ఘనంగా సన్మానించడంతో పాటు నజరానా ప్రకటించాయి. గ్రూప్-1 హోదాతో ప్రభుత్వ ఉద్యోగం కూడా ఆఫర్ చేశాయి. అయితే ఏపీలో ప్రభుత్వ ఉద్యోగం చేసేందుకు పీవీ సింధు సుముఖత వ్యక్తం చేశారు. తొలుత విజయవాడ గొల్లపూడిలోని ఏపీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) కార్యాలయంలో పీవీ సింధు విధుల్లో చేరారు. డిప్యూటీ కలెక్టర్ విధులు, బాధ్యతలపై శిక్షణ తీసుకున్నారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లో ఏపీ ప్రభుత్వం ఆధీనంలో ఉన్న లేక్‌వ్యూ అతిథిగృహంలో ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.

## నీటి నుంచి బయటపడని చెన్నై శివారు ప్రాంతాలు



**చెన్నై, అక్టోబర్19 (జనంసాక్షి) :** నగరంలో, శివారు ప్రాంతాల్లో కుండపోత వర్షం ఆగి మూడు రోజులు దాటినా శివారు ప్రాంతాల్లోని వారంతా ఇంకా జలదిగ్బంధంలో ఉన్నారు. కార్పొరేషన్ అధికారుల సమాచారం మేరకు శివారు ప్రాంతాల్లో సుమారు 500 కుటుంబాలు వాననీటిలోనే కాపురం చేస్తున్నారు. నగర శివారు ప్రాంతాలైన చోళవరం, రెడ్‌హిల్స్, వేళచ్చేరి, ఆవడి, తాంబరం, ముడిచ్చూరు, ముగిలివాక్కం తదితర ప్రాంతాల్లో ఇళ్లచుట్టూ చేరిన ననీటిలోనే అవస్థలు పడుతున్నారు. రెడ్‌హిల్స్ సమీపం కుమరన్ నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్నవారిని అగ్నిమాపక సిబ్బంది రబ్బరు పడవల్లో తరలిస్తున్నారు. ఇదే విధంగా శ్రీరామ్‌నగర్, మీనాక్షి నగర్, సన్‌సిటీ మహామేరు నగర్, పాడియనల్లూరు, సెంథిల్‌వేలన్ నగర్ మధురవాయల్, వానగరం, అంబత్తూరు పారిశ్రామిక వాడ, తాంబరం సమీపం ముడిచ్చూరు ప్రాంతాల్లోనూ మూడు రోజులుగా వాననీటిలోనే స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు కూడా నిలిపివేశారు. దీంతో నిత్యావసర సరకుల కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ కార్మికులు ఈ ప్రాంతాల్లో దోమలబెడద నివారించేం దుకు ఫాగింగ్ చేస్తున్నారు.

## మాజీ ఎంపీ ఎంవీవీ ఇంట్లో ఇడి సోదాలు



**విశాఖపట్టణం, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** మాజీ వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మధురవాడ భూమి కొనుగోలు కేసులో తనిఖీలు చేపట్టిన అధికారులు ఏకకాలంలో పలు చోట్ల సోదాలు చేస్తున్నారు. విశాఖ లాసన్స్‌బే కాలనీలోని ఎంవీవీ ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మాజీ ఎంపీ సత్యనారాయణతోపాటు ఆయన ఆడిటర్ జీవీ నివాసంలోనూ సోదాలు సాగుతున్నాయి. హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్, కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాల్లోనూ ఈడీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. రూ.12.5 కోట్ల లావాదేవీలకు సంబంధించిన వ్యవహారంలో ఎంవీవీపై ఈడీ ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.కేసు విచారణలో భాగంగా ఈడీ బృందాలు సోదాలు చేపట్టాయి. మరోవైపు హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్ ఓనర్ రాధారాణి, కంపెనీ ఎండీ జగదీశ్వరుడు ఇళ్లల్లోనూ తనిఖీలు చేస్తున్నారు. 2006-2008 మధ్య జరిగిన లావాదేవీలపై ఈడీ కేసు నమోదు చేయగా.. తాజాగా ఎంవీవీ ఆడిటర్ వెంకటేశ్వరరావుతోపాటు గద్దె బ్రహ్మాజీ ఇళ్లల్లోనూ సోదాలు చేస్తున్నారు. అధికారులు ఎంవీవీ ఇంటికి తాళాలు వేసి మరీ తనిఖీ చేపట్టారు. అయితే మాజీ ఎంపీ ప్రస్తుతం ఇంట్లో లేరని అధికారులు చెబుతున్నారు. అయితే మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తెలుగులో పలు చిత్రాలు నిర్మించారు. గీతాంజలి, అభినేత్రి, నీవెవరు సినిమాలను ఆయన నిర్మించారు.

## భారత మాజీ ఇంటెలిజెన్స్ అధికారి అరెస్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** సిక్కు వేర్పాటువాది పన్నూ హత్యకు కుట్ర చేశారంటూ అమెరికా అభియోగాలు మోపిన మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌ను దిల్లీ పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. దోపిడీ కేసులో ఆయన్ను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. వికాస్ పరారీలో ఉన్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ అధికారిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి. అయితే దోపిడీ కేసుకు సంబంధించి గతేడాదిలో అరెస్టయిన వికాస్ యాదవ్ 7నెలల తర్వాత ఏప్రిల్‌లో బెయిల్‌పై విడుదలైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పన్నూ హత్య కుట్ర కేసుకు సంబంధించి న్యూయార్క్‌లోని కోర్టులో న్యాయశాఖ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అందులో భారత పౌరుడైన వికాస్‌యాదవ్ (39)పై మనీలాండరింగ్, కుట్రకు వ్యక్తులను నియమించడం, పన్నూ హత్యకు ప్రణాళిక రచించడం వంటి అభియోగాలు మోపింది.

## శారదాపీఠానికి ఇచ్చిన భూములు వెనక్కి

● టిడిపి ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి, అక్టోబర్19 (జనంసాక్షి) :** విశాఖ శారదా పీఠంకు గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన స్థలం విషయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖ శారదా పీఠంకు ఇచ్చిన స్థలం అనుమతిని రద్దు చేస్తూ సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసింది. తిరుమల శ్రీవారి సన్నిధిలో శారద పీఠం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీకి ఆదేశాలు ఇచ్చింది. విశాఖలో15 ఎకరాల స్థలం విలువ రూ.220 కోట్లు అయితే కేవలం రూ.15 లక్షలకు స్వాములోరీ పీఠానికి గత ప్రభుత్వం ఇచ్చేసిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ కూటమి ప్రభుత్వం ఈ స్థలంపై దర్యాప్తు చేపట్టింది. విశాఖ నుంచి వచ్చిన నివేదికను కూటమి ప్రభుత్వంలోని కొందరు నేతలు తొక్కి పెట్టినట్లు సమాచారం. వెంటనే ఫైల్ తెప్పించుకొని అధికారులపై సీరియస్ అయ్యారు. ఆపై నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే విధంగా ఉన్న భూమిని కట్టబెట్టడాన్ని రద్దు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ప్రభుత్వం సోమవారం అధికారికంగా ఉత్వర్వులను జారీ చేయనుంది. అలాగే తిరుమల శ్రీవారి సన్నిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పీఠం నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని టీటీడీకి ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
20.10.2024

## సంక్షిప్తంగా..

### బ్రిడ్జి నిర్మాణ భూసేకరణకు రూ 6.96 కోట్లు మంజూరు



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): వేములవాడ మూలవాగుపై హై లెవెల్ బ్రిడ్జి భూసేకరణకు ప్రభుత్వం రూ 6 కోట్ల 96 లక్షల నిధులను మంజూరు చేసి కలెక్టర్ ఖాతాలో జమ చేసిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు మూలవాగు పై రెండు హై లెవెల్ బ్రిడ్జిల్లా కొరకు 2015 లో ప్రారంభమైన ఒక బ్రిడ్జి నిర్మాణం మాత్రం పూర్తి కావడం జరిగింది. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులలో ఆనాటి ప్రభుత్వం భూసేకరణ నిధులు కేటాయించకపోవడంతో నిలిచిపోయాయని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లగా భూసేకరణ నిమిత్తంరూ 6 కోట్ల 96 లక్షల నిధులను విడుదల చేయగా అట్టి నిధులు జిల్లా కలెక్టర్ పిడి ఖాతాలో జమ అయ్యాయన్నారు. ఈ హై లెవెల్ బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజాంసాగర్ అక్టోబర్ 19(జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సహాయం సహకారాలు అందించడంలో ముందుంటుందని నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. ఆయన శనివారం నాడు నిజాంసాగర్ కు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలిచి సహకారాలు అందిస్తుందని అన్నారు.మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పట్టభద్రులుగా నమోదు చేసుకోండి



గంభీరావుపేట జనంసాక్షి: గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ లగిశెట్టి భూపతి గారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల మరియు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు ఓటరుగా నమోదు చేసుకోవడానికి పట్టభద్రులు ఫారం 18 నీ 2021 వ సంవత్సరం లోపు డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని అట్టివారు డిగ్రీ మేము లేదా ప్రొవిజనల్ సర్టిఫికెట్ ఓటర్ ఐడి కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ ఈమెయిల్ ఐడి ని అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాల్లో కెళ్ళి నమోదు చేసుకున్న తర్వాత తిరిగి అప్లై చేసిన ఫారం తో పాటు పైన పేర్కొన్న అన్ని సర్టిఫికెట్లు జిరాక్సు జత చేసి అట్టేస్టేడ్ చేయించి మండల తహసిల్దార్ ఆఫీస్ లో సమర్పిం చాలని గతంలో అనేక సార్లు ఓటు వేసిన వ్యక్తులు గూడ తమరి యొక్క పేరు ఉంటదని నిర్లక్ష్యం చేయవద్దని కంపల్సరిగా ప్రతి వ్యక్తి కొత్తగా అప్లై చేసుకోవాల్సిందే అని అర్హులైన ప్రతి పట్టభద్రులు కంపల్సరిగా కొత్తగా నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఫారం 19 ని మీ సేవలో అప్లోడ్ చేసి దరఖాస్తు ఫారాన్ని సర్టిఫికెట్స్ ను తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని ఈట్టి అవకాశాన్ని అర్హులైన మండల పట్టభద్రులు మరియు ఉపాధ్యాయులు వినియోగించుకోవాలని ఒక ప్రకటన పేర్కొన్నారు

### వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి) : కార్పోరేషన్ పరిధిలోని వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఎన్టిపిసి అధికారి విజయ్ కుమార్, సుచిత కుమార్ దంపతుల కూతురు ఇషిత గ్రేసి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఇషిత గ్రేసి కేక్ కట్ చేసి, అందరికీ పంపిణీ చేశారు. వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.ఆశ్రమ నిర్వాహకులు పిటి.స్వామి మాట్లాడుతూ...చక్కని నడవడికతో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ డైరెక్టర్లు ఎల్.మాధవరెడ్డి, రామచందర్ రావు, జాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కౌలు కష్టాలు

- పంట పెట్టుబడుల్లో కౌలు రైతులకు ఆర్థిక ఇబ్బందులు
- గుర్తింపు ఇవ్వని ప్రభుత్వాలు.. జిల్లాలో 30వేలకు పైగా రైతులు



కామారెడ్డిబ్యూరో,అక్టోబర్19(జనంసాక్షి): కౌలు రైతులు కష్టాలను ఎదుర్కొంటున్నారు. స్వంత భూమి లేక సహాయం చేయలేని ప్రభుత్వాలతో కుటుంబ పోషణ కోసం భూములను కౌలుకు తీసుకుని పంటలు పండిస్తున్నారు. అయిన వీరికి ఇటు ప్రభుత్వం భరోసా లేక పంటల పెట్టుబడులకు అప్పులు చేయడంతో వాటిని తీర్చలేక పంటలు పండించిన ఆశించిన స్థాయిలో లాభలు రాకపోవడంతో దిన దిన గండంగా జీవితాలను వెల్లదిస్తున్నారు.స్వంత భూము లు లేక కౌలు పైననే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులను గత ప్రభుత్వం గుర్తించలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కౌలు రైతులకు న్యాయం చేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినప్పటికిని అమలు కావడం లేదు.దీంతో పంటసాగు పెట్టుబడి కోసం ప్రభుత్వం నుంచి సహకారం అందక పండించిన పంట అధికారికంగా అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.భూ యాజమానులైన రైతులకు ప్రభుత్వం సాగుకోసం అందించే తోడ్పాటు రైతుబంధు ముందుగానే చేతికి అందుతుంది. కష్టపడి పనిచేసే కౌలు రైతులకు ఎక్కడ సహాయం అందడం లేదు.వ్యవసాయమే తప్ప ఇతర పని చేయలేని కౌలు రైతులు ఏడాది అంత కష్టపడి పండించిన పంటను అధికశాతం వడ్డీకి తీసుకున్న ప్రవేట్ అప్పులే చూపిస్తున్నారు. అయితే ఎన్నికల సమయంలో కౌలు రైతులకు సహాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఆరు గ్యారెంటీ స్కీంలతో రైతు భరోసా కింద కౌలు రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తానని ప్రకటించింది.ఇందులో భాగంగా ఇప్పటికే కౌలు రైతుల నుంచి ప్రభుత్వం ప్రజాపాలన సదస్సులో ధరఖాస్తులను స్వీకరించింది.దీంతో కౌలు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.జిల్లా వ్యాప్తంగా 7,200 మందికి పైగా కౌలు రైతులు ధరఖాస్తులు చేసుకున్నారు.కొత్త ప్రభుత్వం అయిన కౌలు రైతులను గుర్తిస్తుందా లేదా అని వేచి చూస్తున్నారు.

**జిల్లాలో కౌలు రైతులు 30 వేలకు పైనే..**

కామారెడ్డి జిల్లాలో 30 వేలకు పైగా కౌలు రైతులు ఉన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు,ఇతరత్రా రంగాలకు చెందినవారు వ్యవసాయం చేసే ఆసక్తి లేకపోవడంతో పాటు సాగు కష్టాలను ఎదుర్కునే పరిస్థితి లేక తమ భూములను కౌలుకు ఇస్తుంటారు.గత ప్రభుత్వంలో ఎకరంకు రూ.5 వేల చొప్పున రెండు విడుతలుగా అందిస్తున్న రైతుబంధు పంట సహాయం పక్కదారి రైతుల ఖాతాల్లోకి జమ అవుతూ వచ్చింది.పంటసాగు చేసిన కౌలు రైతు పేరు ఎక్కడ లేకుండా పోయింది.ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధులో కౌలు రైతుల ఊసే లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారుతుంది.పంటల సాగు చేసి ఎరువులు, కలుపును తీయాల్సిన పరిస్థితుల్లో పెట్టుబడి కోసం ప్రవేట్ వ్యాపారులను ఆశ్రయి స్తున్నారు. బ్యాంక్లు కూడా కౌలు రైతుల కు రుణం ఇవ్వడం లేదు.గతంలో కౌలు రైతులకు రుణ అర్హత కార్డులను జారీ చేసేవా రు.తెలంగాణ ప్రభుత్వం కొంతకాలంగా భూములన్ని ఆన్లైన్లో నమోదు చేసి ధరణి పోర్టల్ ద్వారా పూర్తి వివరాలను ఉంచింది.కొత్తగా జారీ చేసిన డిజిటల్ పాస్పుస్తకాల్లో పట్టాదారు పేరు మినహా ఇతర కాలం ఎక్కడ లేదు.దీంతో కౌలు రైతుల గుర్తింపునకు శాశ్వతంగా అడ్డుపడింది.

**పెరుగుతున్న పెట్టుబడులు:**

రోజు రోజుకు పంట పెట్టుబడులు పెరుగుతున్నాయి.ఒక ఎకరం పత్తి పంట వేయాలంటే 25 వేలు,వరి పోలానికి 30 వేలు,మొక్కజోన్నకు 20 వేలు ఖర్చు చేయాల్సి వస్తుంది.కౌలు డబ్బులు కాకుండా రైతు కుటుంబీకుల కష్టంతోని విత్తనాలు,ఎరువులకే అధిక పెట్టుబడి పెట్టవల్సిన పరిస్థితి ఉంది.ఎంత కష్టపడినప్పటికి ఎకరానికి 10 వేల నుంచి 15 వేల వరకు కూడా మిగిలే పరిస్థితి కూడా లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అయిన కౌలు రైతులను గుర్తించి అర్హత కార్డులు ఇచ్చి బ్యాంక్ రుణాలు అందేలా చూడాలని కౌలు రైతులు కొరుతున్నారు.కౌలుకు తీసుకున్న భూముల్లో ఆరుకాలం శ్రమించి పంట సాగు చేసిన కౌలు రైతులకు పంట అమ్ముకోవడానికి తిప్పలు తప్పడం లేదు.ప్రభుత్వం ప్రతి సీజన్లో ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏ పంట సాగు చేస్తున్నారు అనే వివరాలను వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు.అధికారులు సైతం పట్టా పాస్పుస్తకం కలిగిన రైతుల వివరాలను మాత్రమే సర్వేలో నమోదు చేస్తున్నారు.తనకు రైతుబంధు ఎక్కడ రాదో అనే భయంతో పంట సాగు చేయకుండా పట్టాపాస్బుక్ ఉన్న భూ యాజమానులు సైతం కౌలు రైతు పంటను తమ పేరును నమోదు చేసుకుంటున్నారు. వివరాలన్ని భూ యాజమాని పేరు మీదుగా ఉండటంతో కౌలు రైతు పంట విక్రయించే సమాయానికి ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది.కౌలు రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలు సీసీఐ కేంద్రాల వద్ద విక్రయించేటప్పుడు భూ యాజమాని వివరాలు ముందస్తుగా ఉండటంతో వారి ఖాతాల్లోకి పంట విక్రయానికి సంబంధించిన సొమ్ము జమ అవుతుంది.తిరిగి వారి ఖాతాల నుంచి తీసుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తుందని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పంట నష్టం జరిగిన పరిహారం సైతం కౌలుకు ఇచ్చిన భూ యాజమానులకే వర్తిస్తుందని కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతుల కష్టాలను గుర్తించి న్యాయం చేయాలని కొరుతున్నారు.

## జగపతిరావుకు ఘన నివాళులు



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 19 (జనంసాక్షి) పేదల పెన్నిధిగా సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత వెలిచాల జగపతిరావు చిరస్థాయిలో నిలిచిపోయారని కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, వెలిచాల రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు రెండో వర్ధంతిని శనివారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు, రాజేందర్ రావు యువసేన ప్రతినిధులు జగపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు, కాంగ్రెస్ కార్పొరేటర్లు మాట్లాడుతూ... జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మార్క్ ఫెడ్ చైర్మన్ గా అత్యుత్తమ సేవలందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. నిరంతరం పేదల కోసం పరితపించిన మహా నేత జగపతిరావు అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. రాష్ట్రంలోనే కరీంనగర్ నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా అభివృద్ధిలో తీర్చిదిద్దారని ఉమ్మడి జిల్లాలో కరెంటు వెలుగుల కోసం పరితపించిన మహనీయులు జగపతిరావు అని కొనియాడారు. ఉమ్మడి జిల్లాల్లో ఎంతో మందిని రాజకీయాలకు పరిచయం చేసి ఉన్నత స్థానాలు అధిరోహించేలా కృషిచేసిన మహానేత జగపతి రావు అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, వహాజుద్దీన్, తిరుపతి గౌడ్, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్లు సరిళ్ల ప్రసాద్, కాశెట్టి లావణ్య శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల పద్మ ప్రకాష్, ఆకుల నర్మదా నర్సయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పిట్టల వినోద శ్రీనివాస్, నేతికుంట యాదయ్య, మెండి శ్రీలత చంద్రశేఖర్, కోటగిరి భూమా గౌడ్, హర్ష కిరన్మాయి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి అశోక్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, రోళ్ల సతీష్, వెలిచాల రాజేందర్ రావు యువ సేన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవడాలి

- శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- అడిషినల్ జిల్లా, సెషన్స్ జడ్జీ టీ. శ్రీనివాస్ రావు



యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 19 (జనంసాక్షి) విద్యార్థులు దశలోనే క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అడిషినల్ జిల్లా, సెషన్స్ జడ్జీ టీ. శ్రీనివాస్ రావు విద్యార్థులకు సూచించారు. శనివారం కాలనిలో సీఈఆర్ క్లబ్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ సదస్సును గోదావరిఖని మండల్ లీగల్ సర్వీసు అధారిటి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి గోదావరిఖని అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్ టీ. శ్రీనివాస్ రావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. స్పందన హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయలకు, తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విధ్యార్థులు విద్యార్థుల దశలో క్రమ శిక్షణతో మెలిగి, మంచిగా చదువుకొని తల్లిదండ్రులకి, స్కూల్కి, సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. అదే విధంగా చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా అమ్మాయిలకి సమస్య ఉంటె షీటీంకి లేదా 100 కి డయల్ చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదేలు, సీనియల్ న్యాయవాదులు కే. సదన్ కుమార్, గుడికందుల భూమయ్య, జూనియర్ న్యాయవాదులు పీ. చరణ్ రెడ్డి, వీ. శ్రవణ్. ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు కేశవ్ రెడ్డి, హెచ్ఎం రవిందర్ రావు, పీ. రమేష్, మిట్టపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఉన్నట్టా..లేనట్టా?

- ఇచ్చిన హామీ మరిచిన రాష్ట్ర ప్రభుత్వం



జగిత్యాల బ్యూరో , అక్టోబర్ 19(జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ,జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. సుంకే రవిశంకర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు ద్వారా ఎకరానికి 10000 ఇసున్నారని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే 15000ఇస్తామని చెప్పారని ఇంకా ఇవ్వడం లేదని రైతు భరోసా ఉన్నట్టా..లేనట్టా ? వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాట్లాడుతూ రైతు భరోసా వేసంగి పంటకు ఇస్తామని పేర్కొనడం విడ్డురంగా ఉందని అన్నారు.కేసీఆర్ రుణమాఫీ,నాట్లు వేయడానికి ముందు రైతు బంధు,రైతు మరణిస్తే 5లక్షల రైతు బీమా, సకాలంలో ఎరువులు అందజేశారని ,కేసీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో సంబంధిత మంత్రులతో, ఎమ్మెల్యే,కలెక్టర్ల తో సమీక్షా సమావేశము ఏర్పాటు చేసి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,గన్ని బ్యాగ్ లు అందుబాటులో ఉంచడం జరిగిందనీ అన్నారు.దావ వసంతసురేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చావు కబురు చల్లగా చెప్పిండు.దేశానికి అన్నం పెట్టే రైతన్న ఓట్లను ఎన్నికల సమయంలో వాడుకుని అధికారంలోకి వచ్చిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం,ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, మజాహిర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ మహిళా కమిషన్ నూతన చైర్పర్సన్గా విజయ కిషోర్ రహాట్కార్

అంశాలపై చట్టపరమైన సంస్కరణలపై కీలకంగా దృష్టి సారించారు. డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను ప్రమోట్ చేశారు. వీటికి తోడు నాయకత్వ ప్రతిభను కూడా ఆయన చాటుకున్నారు. నేషనల్ యూత్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షురాలిగా, మహిళ విభాగం అధ్యక్షురాలిగా ఏడళ్లు పనిచేశారు. ప్రస్తుతం నేషనల్ సెక్రటరీగా ఉన్నారు. 2007 నుంచి 2010 వరకూ ఛత్రపతి సంభాజీనగర్ మేయర్గా సేవలందించారు. హెల్త్కేర్, మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించారు. ఇంటర్నేషనల్ కల్చరల్ సెంటర్గా సిటీని అభివృద్ధి చేసేందుకు, టూరిజం ప్రోత్సాహానికి కృషి చేశారు. ప్రస్తుతం ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్-గవర్నమెంట్ అడ్వయిజరీ డైరెక్టర్గా కూడా ఉన్నారు. మహిళా సాధికారతకు చేసిన కృషికి పలు అవార్డులు అందుకున్నారు. నేషనల్ లా అవార్డు, సావిత్రభాయి పులే అవార్డులు ఆమెను వరించాయి. మహిళా లీగల్ అంశాలపై 'విధిలిఖిత్' అనే పుస్తకంతో సహా పలు పలు పుస్తకాలను రచించారు. పుణె యూనివర్శిటీలో ఫిజిక్స్లో బ్యాచిలర్ డిగ్రీ, హిస్టరీలో మాస్టర్ డిగ్రీ పొందారు.

## ఎన్డీఏ ప్రభుత్వానివి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జ్యోతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): బిజెపి ప్రభుత్వం గత రెండుసార్లు అధికారంలో ఉండి కార్పొరేట్లకై వంత పాడుతూ సామాన్య ప్రజలకు, కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ వస్తుందని, ప్రస్తుతం ఎన్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏర్పాటు చేసిన అదే తీరుగా వ్యవరిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు జ్యోతి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో శనివారం సిపిఐ ( ఎం ) పార్టీ జిల్లా మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని ఆమె అన్నారు. బిజెపి ప్రభుత్వానికి నిరుద్యోగం, మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులపై లేని శ్రద్ధ ఒకే దేశం, ఒకే ఎన్నిక పై ఉందన్నారు. హర్యానాలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో లైంగిక దాడి కేసులో అరెస్ట్ అయిన దేరా బాబాను పెరోల్ పై బయటకు పంపి ఎన్నికల ప్రచారంలో వాడుకున్నారన్నారు. ఒక కుటుంబం పై దాడి చేసి గర్భవతిగా ఉన్న మహిళలపై మానభంగం, అత్యాచారం చేస్తే అలాంటి వారికి గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టడం, బిజెపి పార్టీ ఇలాంటి వారికి వంత పడుతుందన్నారు. మహిళా బిల్లును పార్లమెంట్లో పెడితే ఆమోదించమని బిజెపి పార్టీ కరాకండిగా చెప్పిందని, ఇప్పటివరకు మహిళ బిల్లును ఆమోదించలేదన్నారు. అలాంటిది ఒకే దేశం ఒకే ఎన్నికను మాత్రం నిర్వహించాలని పేర్కొంటుం దన్నారు. రైతుబంధు రుణమాఫీ 50 శాతం మాత్రమే చేసి మళ్లీ ఆ విషయం తీయడం లేదన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వకుండా డిజిటల్ కార్డు ఇస్తామని కాలయాపన చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో కామారెడ్డి ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కావాలో వాటిపై చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ మహాసభల కు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏస్, రమ, జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మోతిరాం నాయక్, చంద్రశేఖర్, రవీందర్, సురేష్ గోండ, నర్సింలు అరుణ్, యాదగిరి గౌడ్,అజయ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



## సనాతన హిందూ ధర్మాన్ని రక్షించాలి

విహెచ్పి డిమాండ్..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): రాష్ట్రంలో సనాతన ధర్మాన్ని కాపాడాలని శనివారము వేములవాడలో వీహెచ్పీ నాయకులు నాయాబ్ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 15 రోజుల నుండి హిందూ దేవి- దేవతల ఆలయాలపై మరియు పండగలపై తీవ్రవాదులు దాడులు చేయడం వల్ల హిందూ మనోభావాలు, సనాతన హిందూ ధర్మం దెబ్బతింటుదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మతోన్మాదులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని హిందువుల ఆలయాలను ,సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలన్నారు.గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్ గౌరీశెట్టి శ్రీనివాస్,హరీష్, కొమురవెల్లి వికాస్,ఆడేపు శ్రీనివాస్,రాజేందర్ ఆందస్ శ్రీనివాస్,నాంపల్లి నర్సయ్య పాల్గొన్నారు.



## నేడే మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (జనంసాక్షి): తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించడం జరుగుతుందని బాలు తెలిపారు. చిన్నారులకు రక్తం దొరకక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారనే వారి ప్రాణాలను కాపాడాలని మంచి ఉద్దేశంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షెట్కార్,ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి లు రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి రావడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.అపోహలను వీడి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు వివరాల కోసం 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నా రు .కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్ హైమద్, డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు చంద్రశేఖర్. రమణలు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**సేవలు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలి బ్యాంకర్లతో సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



రాజన్నబ్యూరో(జనంసాక్షి):జిల్లాలోని ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ అయ్యే విధంగా చూడాలని, మారుమూల ప్రాంత గ్రామాలకు కూడా బ్యాంకు సేవలు అందాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బ్యాంకర్లతో నిర్వహించిన డి.సి.సి,డి.ఎల్.ఆర్.సి జూన్ త్రైమాసిక సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, మన జిల్లాలో ఉన్న జనాభాకు అనుగుణంగా బ్యాంకుల సంఖ్య ఉందా పరిశీలించాలని , ప్రజలకు బ్యాంకింగ్ సేవలు చేరువ చేసే దిశగా మన జిల్లాలో ఉన్న రుద్రంగి, మల్యాల, నిజామాబాద్ గ్రామంలో నూతన బ్యాంక్ లు అవకాశం మేరకు ఏర్పాటు చేయాలని, రానున్న 3 మాసాలలో జిల్లాలోని యువతీ యువకులకు స్వయం ఉపాధి రంగాలలో అభివృద్ధి చెందేలా పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి రుణాలు అందజేయాలని బ్యాంకర్లను కోరారు.బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణాలు తదితర అంశాలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, ప్రజల అనవసరంగా మైక్రో ఫైనాన్స్ కంపెనీలు, లోన్ యాప్ ల నుంచి రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి రాకుండా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇందిరా మహిళా శక్తి కింద మెప్మా తరపున వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు వచ్చే ప్రతిపాదనలు పరిశీలించి రుణాలు త్వరగా అందేలా చూడాలని అన్నారు.వేములవాడ దేవాలయం దగ్గర చిన్న చిన్న దుకాణాలు, వ్యాపారాలు నడిపే వ్యక్తులు బయట 3 శాతం, 5 శాతం వడ్డీలకు వ్యాపార నిమిత్తం అప్పులు తీసుకుంటున్నారని, వీరిని గుర్తించి పీఎం స్వానిధి క్రింద రుణాలు అందజేయాలని బ్యాంకర్లకు ప్రభుత్వ విప్ సూచించారు. నిజామాబాద్ గ్రామాలలో ఎస్బిఐ బ్యాంక్ బ్రాంచ్ లు ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వ విప్ ప్రతిపాదించగా, దానికి బ్యాంకర్లు సుముఖము వ్యక్తం చేసి చిన్న ,సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు రుణాల పంపిణీ నిర్దేశించిన లక్ష్యంలో 32 శాతం మాత్రమే పూర్తి చేశామని తెలిపారు. మహిళా సంఘాలకు అందించే రుణాల పరిమితిని 20 లక్షల వరకు పెంచడం జరిగిందని దీని ప్రకారం రుణాల పంపిణీ బ్యాంకర్లు చేయాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం రూరల్ సెర్ఫ్ ద్వారా 56.37 శాతం, మెప్మా ద్వారా 30.82 శాతం రుణాలు పంపిణీ చేశామని అన్నారు. ప్రధానమంత్రి స్వానిధి పథకం కింద వీధి వ్యాపారులకు రుణ సౌకర్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, సిరిసిల్లలో నేత కార్మికులకు, వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవాలయం పరిసరాల్లోని వ్యాపారు లను, మార్కెట్ యార్డ్ దగ్గర, ఉన్న చిన్న చిన్న వ్యాపారులను పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది సర్వే నిర్వహించి వారి రోజు అవసరాల నిమిత్తం పీఎం స్వానిధి క్రింద ఇతర రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, ఆర్.బీ.ఐ ఎల్.డి.ఓ సాయి తేజ రెడ్డి, నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర, యు .బి.ఐ. డీజీఎం అపర్ణ రెడ్డి, వివిధ బ్యాంక్ కంట్రోలర్లు, మేనేజర్లు, సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లుపాల్గొన్నారు.

### బీసీసీఐకి మరో ఆఫర్ ఇచ్చిన పీసీబీ!

వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జరగనుంది. ఐసీసీకి పీసీబీ పంపిన షెడ్యూల్ ప్రకారం.. టోర్నీ తొలి మ్యాచ్ ఫిబ్రవరి 19న, ఫైనల్ మ్యాచ్ మార్చి 9న జరగనుంది. లాహోర్, రావల్పిండి, కరాచీలను వేదికలుగా ఎంపిక చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన అధికారిక షెడ్యూల్‌ను ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్తాన్‌కు టీమిండియా వెళ్లేది లేదంటూ కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అలాంటి ఆలోచన తాము చేయడం లేదంటూ వెల్లడించింది. తాజాగా మరో ఆఫర్‌తో బీసీసీఐకి ముందుకు పీసీబీ వచ్చింది. ఓ స్పోర్ట్స్ ఛానెల్ కథనం ప్రకారం.. భద్రతా కారణాల వల్ల పాకిస్తాన్‌లో భారత జట్టు ఉండటానికి ఇష్ట పడకపోతే, ప్రతి మ్యాచ్ ఆడిన తర్వాత తిరిగి భారత్‌కు టీమ్ వెళ్లొచ్చని బీసీసీఐకి పీసీబీ ఓ లేఖ రాసిందట. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ అనంతరం న్యూ ఢిల్లీ లేదా చండీగఢ్‌కు తిరిగి వెళ్లేలా ఏర్పాట్లను చేస్తామని ప్రతిపాదించిందట.

### 'ఆర్సీబీకి వచ్చేయ్'..

ఐపీఎల్ 18వ సీజన్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఏ జట్టుకు ఆడుతాడు? అనేది ఇప్పుడు అందరికీ మిలియన్ డాలర్ల ప్రశ్న. 17వ సీజన్‌లో కెప్టెన్సీ మార్పుతో నిరాశ చెందిన హిట్‌మ్యాన్ ముంబై ఇండియన్స్‌ను వీడుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి. మెగా వేలంలో రోహిత్ భారీ ధర పలుకుతాడని మాజీ ఆటగాళ్లు చెబుతున్నారు కూడా. ఈ నేపథ్యంలో రోహిత్‌కు ఊహించని పరిస్థితి ఎదురైంది.
చిన్నస్వామి స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఈ సంఘటన చోటు చేసుకుంది. భారత జట్టు రెండో ఇన్నింగ్స్ ధాటిగా సాగుతున్న సమయంలో వర్షం అంతరాయం కలిగించింది. ఆట కాసేపు నిలిచిపోవడంతో, వాన తగ్గిందా? లేదా? అనేది చూసేందుకు రోహిత్ బయటికి వచ్చాడు. ఆ సందర్భంగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అభిమానులు అతడిని 'వచ్చే సీజన్‌లో ఏ జట్టుకు ఆడుతావు?' అని అడిగారు. ముందుగా ఓ అభిమాని 'రోహిత్ ఐపీఎల్ 18వ సీజన్‌లో ఏ జట్టుకు ఆడుతావు?' అని అడగగా.. భారత కెప్టెన్ బదులివ్వలేదు. ఆ కాసేపటికే మరో ఫ్యాన్.. 'రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు వచ్చేయ్' అని అంటాడు. అందుకు హిట్‌మ్యాన్ నవ్వుతూ.. 'మీరే చెప్పండి ఏ జట్టుకు ఆడాలి?' అని సమాధానం వాళ్లకే వదిలేశాడు.

# బౌలర్లదే.. భారం

## టీమిండియా చరిత్ర సృష్టించేనా?

- 462 పరుగులకు టీమిండియా ఆలౌట్..
- 106 పరుగుల ఆధిక్యంలో భారత్
- న్యూజిలాండ్ లక్ష్యం 107



*చిన్నస్వామి స్టేడియంలో భారత ఇన్నింగ్స్ ముగిసింది. నాలుగో రోజు సర్ఫరాజ్ ఖాన్(150) భారీ శతకం, రిషభ్ పంత్(99) విధ్వంసక బ్యాటింగ్‌తో కోలుకున్న టీమిండియా అనూహ్యంగా ఆఖరి సెషన్‌లో ఆలౌటయ్యింది. న్యూజిలాండ్ పేసర్లు విలియం ఓ రూర్కీ(9/23), మ్యాట్ హెన్రీ(102/3), విజృంభణతో టీ సెషన్ తర్వాత 462 పరుగులకే రోహిత్ సేన కుప్పకూలింది. 106 పరుగుల ఆధిక్యం సాధించిందంతే. అనంతరం న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆరంభించి ఒక్క ఓవర్ కాకముందే అంపైర్లు ఆటను నిలిపివేశారు. స్టేడియం మీద దట్టమైన నల్లని మేఘాలు కమ్ముకోవడంతో.. వర్ష సూచన, వెలుతురు లేమి కారణాలతో మ్యాచ్‌ను ఆపేశారు.*

చిన్నస్వామి స్టేడియంలో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య ఉత్కంఠగా సాగుతున్న తొలి టెస్టులో ఫలితం తేలిపో నుంది. నాలుగోరోజు భారత జట్టును 462 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్ విజయానికి చేరువైంది. మరోవైపు ఓటమి తప్పించుకోవాలంటే టీమిండియా బౌలర్లు 10 వికెట్లు తీయాలి. దాంతో, ఐదో రోజు తొలి సెషన్ ఇరు జట్లకు కీలకం కానుంది. అయితే.. టర్నింగ్ పిచ్ అయిన బెంగళూరులో 107 పరుగులను డిఫెండ్ చేయడం సాధ్యమేనని రికార్డులు చెబుతున్నాయి. గతంలో ఓసారి భారత్ సరిగ్గా ఇంతే లక్ష్యాన్ని కాపాడుకుంది. టెస్టు చరిత్రలో 107 పరుగులను టీమిండియా 2004లో కాపాడుకుంది. కాకపోతే అది ముంబైలోని వాంఖడే పిచ్ మీద. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోని భారత్.. ఆస్ట్రేలియాను నాలుగో ఇన్నింగ్స్‌లో 93కే కట్టడి చేసి 13 పరుగులతో జయభేరి మోగించింది. ఆ మ్యాచ్‌లో స్పిన్ త్రయం అనిల్ కుంబ్లే, మురళీ కార్తిక్, హర్భజన్ సింగ్‌లు విజయంలో భాగమయ్యారు. ఇప్పుడు రోహిత్ సేన కూడా అద్భుతం చేస్తే తప్ప ఓటమి తప్పదు. బెంగళూరు పిచ్ మీద 2017లో భారత్ 143 పరుగులను కాపాడుకుంది.
అయితే.. 107 రన్స్ కొట్టకుండా న్యూజిలాండ్ బ్యాటర్లను నిలువరించడం టీమిండియా బౌలింగ్ దళానికి కత్తిమీద సామే. ఆదివారం రోహిత్ సేన విజయావకాశాలు పేసర్ జస్ప్రీత్ బుమ్రా, స్పిన్ త్రయం రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్‌ల మీదనే ఆధారపడి ఉన్నాయి. కానీ తొలి ఇన్నింగ్స్‌లో 402 రన్స్ చేసిన కివీస్‌ను కట్టడి చేయడం కష్టమే. కానీ ఐదో రోజు బంతి టర్న్ అయితే కుల్దీప్, అశ్విన్, జడేజాలు చెలరేగడం పక్కా. అదే జరిగితే.. భారత జట్టు ఖాతాలో చిరస్మరణీయ విజయం చేరినట్టే.

### సర్ఫరాజ్, పంత్ విధ్వంసం

రెండో రోజు న్యూజిలాండ్ బౌలర్లు మ్యాట్ హెన్రీ(5/14), విలియం ఓరూర్కీ(4/22)ల పేస్ ధాటికి భారత బ్యాటర్లు చేతులెత్తేశారు. దాంతో, తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 46 పరుగులకే ఆలౌట్ అయి చెత్త రికార్డు మూటగట్టుకుంది. కివీస్ బౌలర్లను ఎదుర్కోలేక తంటాలు పడిన అదే పిచ్ మీద మూడో రోజు, నాలుగో రోజు టాపార్డర్, మిడిలార్డర్ దంచికొట్టారు. సర్ఫరాజ్ ఖాన్(150) మెరుపు శతకానికి తోడూ రిషభ్ పంత్(99) విధ్వంసక బ్యాటింగ్‌తో కివీస్ బౌలర్లు కుదేల య్యారు. అంతకుముందు విరాట్ కోహ్లీ(70), కెప్టెన్ రోహిత్ శర్మ(52)లు 462కు ఆలౌటయ్యింది. న్యూజిలాండ్ విజయానికి 107 పరుగులు కావాలంతే. ఐదో రోజు భారత బౌలర్లు అద్భుతం చేస్తే తప్ప ఓటమి తప్పించులోని పరిస్థితి.

### సెంచరీని మిస్ చేసుకున్న రిషబ్ పంత్

న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగుల వద్ద భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఔటయ్యాడు. దీంతో.. సెంచరీని మిస్ చేసుకున్నాడు.
గత ఆరేళ్లలో పంత్ టెస్టుల్లో ఏడోసారి 90-99 రన్స్ మధ్య ఔటయ్యాడు. నాలుగో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన పంత్.. సర్ఫరాజ్ ఖాన్ తో కలిసి నాలుగో వికెట్ కు అద్భుత భాగస్వామ్యం నెలకొల్పి భారత్ ను కష్టాల నుంచి గట్టెక్కించాడు. పంత్, సర్ఫరాజ్‌ల భాగస్వామ్యంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. శనివారం న్యూజిలాండ్ బౌలర్లను సర్ఫరాజ్, పంత్ ముప్పు తిప్పలు పెట్టారు. ఈ క్రమంలో పంత్ దూకుడుగా బ్యాటింగ్ చేసి 12వ అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీంతో.. టెస్టుల్లో అత్యంత వేగంగా 2500 పరుగులు పూర్తి చేసిన భారత వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా పంత్ నిలిచాడు. అయితే.. అభిమానులందరు పంత్ సెంచరీ చేస్తాడని అనుకున్నప్పటికీ.. 99 పరుగుల వద్ద విలియం ఓ రూర్కే బౌలింగ్‌లో ఔట్ అయ్యి సెంచరీని కోల్పోయాడు. అత్యధిక సార్లు 90లో ఔటైన మూడో భారతీయ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. టెస్టుల్లో అత్యధిక సార్లు సెంచరీ కోల్పోయిన భారత్‌కు అవాంఛిత రికార్డు సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. అతను తన కెరీర్‌లో మొత్తం 10 సార్లు 90లో ఔటయ్యాడు. ఆ తర్వాత.. రాహుల్ ద్రవిడ్ తొమ్మిది సార్లు సెంచరీ చేయడంలో విఫలమయ్యాడు. పంత్ టెస్టుల్లో 99 పరుగుల వద్ద ఔట్ అయిన 10వ భారత బ్యాట్స్‌మెన్ గా నిలిచాడు. మాజీ దిగ్గజ బ్యాట్స్‌మెన్ సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాళ్ల సరసన చేరాడు.
టెస్టులో భారత్ తరఫున గంగూలీ, ధోనీలు కూడా 99 పరుగులకే ఔట్ అయ్యారు. టెస్టుల్లో గంగూలీ రెండుసార్లు 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. కెరీర్‌లో ఇప్పటి వరకు 36 టెస్టు మ్యాచ్‌లు ఆడిన రిషబ్ పంత్.. 44.75 సగటుతో 2551 పరుగులు చేశాడు. ఇందులో 6 సెంచరీలు, 12 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని ఇన్నింగ్స్‌ల్లో 276 ఫోర్లు, 64 సిక్సర్లు ఉండటం విశేషం.



## నేడు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఫైనల్

### ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించనున్న ఇరు జట్లు

మహిళల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఆదివారం న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు తొలిసారి ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టిస్తుంది. వెస్టిండీస్‌ను ఓడించి న్యూజిలాండ్ 14 ఏళ్ల తర్వాత ఫైనల్‌లో అడుగు పెట్టగా, దక్షిణాఫ్రికా వరుసగా రెండోసారి ప్రపంచకప్ ఫైనల్ కు చేరుకుంది. సెమీ-ఫైనల్లో న్యూజిలాండ్ వెస్టిండీస్‌ను ఓడించగా, దక్షిణాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఇప్పటి వరకు రెండు జట్లూ అటు పురుషులు, ఇటు మహిళలు ప్రపంచ కప్ ను గెలవలేక పోయాయి. ఇందులో గెలిచిన జట్టు తొలిసారిగా టీ20 ట్రోఫీని సొంతం చేసుకుంటుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7:30 గంటలకు జరగనుంది. ఈ మహిళల టి20 ప్రపంచ కప్ యూఏఈలో అక్టోబర్ 3న ప్రారంభమైంది. ఇందులో మొత్తం 10 జట్లు పాల్గొన్నాయి.
ఈ క్రమంలో 2009 తర్వాత తొలిసారి ఆస్ట్రేలియా లేకుండా ప్రపంచకప్ ఫైనల్ ఆడనుంది. ఆస్ట్రేలియా జట్టు ఈ ట్రోఫీని అత్యధికంగా 6 సార్లు గెలిచింది. ఇకపోతే ప్రస్తుత టోర్నమెంట్‌లో న్యూజిలాండ్ జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. టి20 ప్రపంచ కప్‌లోకి ప్రవేశించడానికి ముందు, ఈ జట్టు 2024 సంవత్సరంలో ఆడిన 13-20 మ్యాచ్‌లలో ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. దీని తర్వాత, ప్రపంచకప్‌లో వారి ప్రదర్శన చూసి అభిమానులు కూడా ఆశ్చర్యపోయారు. ఇప్పుడు ఈ టీమ్ టైటిల్‌కు ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి చరిత్ర సువర్ణ పుటల్లో పేరు నమోదు చేసుకునేందుకు సోఫీ డివైన్ జట్టుకు సువర్ణావకాశం దక్కింది. ఇక దక్షిణాఫ్రికా విషయానికి వస్తే.. వారిని 'చోకర్స్' అంటారు. ఎందుకంటే ఈ జట్టు పెద్ద మ్యాచ్‌లలో ఓడిపోతుంది. ఈ ట్యాగ్ పురుషుల, మహిళల జట్టులకు సరిగ్గా సరిపోతుంది. దక్షిణాఫ్రికా పురుషుల జట్టు ఇటీవల భారత్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఓడిపోయింది. అయితే, టైటిల్ గెలవడం ద్వారా ఈ అపోహను బద్దలు కొట్టే గోల్డెన్ ఛాన్స్ ఇప్పుడు మహిళల జట్టుకు దక్కింది.

## బాల్య వివాహాల నిరోధానికి జిల్లాకో ప్రత్యేక అధికారిని నియమించాలి

- సుప్రీంకోర్టు స్పష్టీకరణ హర్షణీయం నేదునూరి కనకయ్య రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం



**కరీంనగర్, సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** సమాజానికి దురాచారంగా పరిణమించిన బాల్య వివాహాలు చిన్నారుల విద్య జీవన అవకాశాలను' ఆశలను చిదిమేసి వారి ఆరోగ్య హక్కును దెబ్బతీస్తున్నాయంటూ సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాల్య వివాహాల నిషేధ అధికారులను ప్రత్యేకంగా నియమించి వారికి ఈఒక్క బాధ్యతనే అప్పగించాలని కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలకుబహుముఖ కార్యాచరణతోనే సామాజిక రుగ్మతను కట్టడి చేయడానికి మార్గదర్శకాలు జారీ చేయడం హర్షనీయమని జస్టిస్ కుమారయ్య లా కాలేజీ మాజీ కరస్పాండెంట్ 'తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య స్వాగతించదగిన చర్య అని' సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు బాలికల భవితకు బంగారు బాటవేస్తుందని కొనియాడారు.
నేడు హైదరాబాద్లో తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర కార్యాలయంలో బాల్యవివాహాలుబి చట్టాలు అమలు బినిర్మూలన అనే అంశంపై జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన జస్టిస్ కుమారయ్య లా కాలేజీ కరీంనగర్ మాజీ కరస్పాండెంట్ 'తెలంగాణ ఎకనామిక్స్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు 'నేధునూరి కనకయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుబాలికల హక్కులు స్వేచ్ఛకు రక్షణ కవచం అని అభివర్ణించారు.
ప్రముఖ జీవావరణ పర్యావరణ' శాస్త్రవేత్త సి'తిమ్మారెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధానికి చట్టాలు ఉన్నప్పటికీ ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వలేదని భార్య వివాహాలు మైనర్ల జీవితాలలో తమకు నచ్చిన భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛను హరింప చేస్తాయని పేర్కొన్నాడు. వినియోగదారుల మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు 'ఎం' ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక రుగ్మతైన బాల్యవివాహాల కట్టడికి సమగ్రమైన వ్యూహాలను అమలు చేసినప్పుడే బాలికల జీవితాలలో నూతన వెలుగులు వస్తాయన్నారు.
సుప్రీం కోర్టు తీర్పు బాలికల ఉజ్జ్వలభవిష్యత్తు దారితీస్తుందని అన్నారు. డాక్టర్ ఎం 'బి రావు' ఆనంద్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ తీర్పులో బాల్య వివాహాల నిషేధం అమలులో మండల' జిల్లా' రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్లను' ఎస్పీలను భాగస్వాములు చేయాలని పౌర సమాజం' స్వచ్ఛంద సంస్థలు' బాల్యవివాహాల వల్ల కలిగే పరిణామాలు సామాజిక ప్రభావాలు నష్టాలపై ప్రజల్లో అవగాహన చైతన్యం కల్పించాలనిఅన్నారు. బాలికల హక్కుల రక్షణ సంక్షేమానికైప్రభుత్వాలు కృషి చేయాలని కోరుతూ తీర్మానం బాలికల సమగ్రాభివృద్ధికి బాలికల హక్కుల రక్షణ 'విద్య వైద్య' పోషకాహార హక్కుల రక్షణకు కేంద్ర' రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు కృషి చేయాలని కోరుతూ సమావేశం ఒక తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో తెలంగాణ ఎకనామిక్ ఫోరం సభ్యులు శ్రీధర్ 'పరుశురాం' సరోజ సుధాకర్ 'మహేష్' టివి స్వామి' సరిత' కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మిలిటరీ పెట్రోల్ బంకుగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

### చమురు కంపెనీల అధికారుల నిర్లక్ష్యం



**అచ్చంపేట సెప్టెంబర్ 19(జనం సాక్షి) :** పట్టణంలో పెట్రోల్ బంక్ యజమాని గతంలో ఆర్మీలో విధులు నిర్వహించేవాడు. ప్రస్తుతం అతను పంచాయతీ కార్యదర్శి దీంతో తన ఫోటోలను పెట్రోల్ ప్రారంభం సందర్భంగా.. ఆర్మీ ఫోటో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమంటూ అచ్చంపేట పట్టణానికి చెందిన కాజా సయ్యద్దుద్దీన్ జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్, అచ్చంపేట మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఆ వ్యక్తి తన విధులకు గైరాజరవుతూ పెట్రోల్ బంక్ నిర్వహణ కోసం అధిక సమయం కేటాయిస్తున్నాడని మిలట్రీ డ్రెస్ వేసుకొని పెట్రోల్ పంపులో సర్వీస్ చేస్తున్నారని ఆరోపణలు కూడా వెలువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆఫ్ లిమిటెడ్ వారు పోలే శ్రీనివాసులు తెలకపల్లి మండలం నెల్లికుదురు గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి సునీత పేరున అచ్చంపేట పట్టణంలో ఆయిల్ కంపెనీ వారు మంజూరు చేశారు. అంతవరకు బాగానే ఉంది కానీ.. ఆ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మిల్ట్రీ ఫిల్లింగ్ స్టేషన్ అని వ్యాపారం నిర్వహించడం తెలంగాణ సివిల్ సర్వీస్ కండక్ట్ రూల్స్ 1964 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాజా సయ్యద్దుద్దీన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పత్రంలో పేర్కొన్నాడు. భారత చట్టం ప్రకారం 20 (1)ఏ ప్రకారం ఏ ప్రభుత్వ ఉద్యోగి తమ విధుల సమయంలో ఏదైనా వ్యాపారం ఇతర వ్యాపారాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొనకూడదని ఆ చట్టం తెలుపుతుందన్నారు. సదరు పంచాయతీ కార్యదర్శి పోలే శ్రీనివాసులు ఫిల్లింగ్ స్టేషన్ ముందు ఆర్మీ డ్రస్సులో ఉన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం.. జాతీయ సాయిదా బలగాల అవమానపరిచేలా ఉండడం అంతమాత్రమే కాకుండా, తెలంగాణ పౌర సేవల కండక్టర్ రూల్స్ 1964 ను ఉల్లంఘించినందుకు, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేశాడు.



### అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్‌కు శుభాకాంక్షలు

**కాప్రా, అక్టోబర్ 19 (జనంసాక్షి)** మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ గా నియమితులైన విట్టల్ నాయక్ ను శనివారం మారుతీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు దీరావత్ శ్రీనివాస్ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విటల్ నాయక్ మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హీరాలాల్ నాయక్, కాలనీ సభ్యులు, అరవింద్ రెడ్డి, హన్మంతు నాయక్, జామ్లా నాయక్, కిషన్ నాయక్, చందు నాయక్,అవినాష్ రెడ్డి, మహేందర్,మురళి, రమణ, పవన్ కళ్యాణ్దితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల, వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా





- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పీకర్, ఎమ్మెల్యే యాదయ్య

**చేవెళ్ల, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** చేవెళ్ల, వికారాబాద్ నియోజకవర్గాలను పెద్ద ఎత్తున్న అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ప్రమాణస్వీకారమహోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. అంతకుముందు ఎమ్మెల్యే కాలే యాదయ్య నేతృత్వంలో మార్కెట్ యార్డు నుంచి ఎడ్లబండిపై రైతులతో ర్యాలీ నిర్వహించి చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్ కు చేరుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, డైరెక్టర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ...ఈ ప్రాంతానికి నీళ్లు రాకుండా చేసింది కల్వకుంట్ల కుటుం బం అని అన్నారు. ప్రాణహిత నీళ్లు ఈ ప్రాంతానికి రావని, పాలమూ రు నీళ్లే ఈప్రాంతానికి వస్తాయన్నారు. కొత్తగా ఎన్నికైన చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం మార్కెట్‌కు సంబంధించిన కోల్డ్ స్టోరేజీ, ఇతర సదుపాయాలపై తీర్మాణం చేసుకుని ఎమ్మెల్యేకు అందించాలన్నారు. హైదరా బాద్-బీజాపూర్ రహదారి నరకంగా ఉందని, నరకాన్ని భరిస్తూ ప్రయాణం చేస్తున్నానని తెలిపారు. అప్పాజంక్షన్-మన్నెగూడ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభమయ్యేలా కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీతో చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడి రోడ్డు పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూస్తానని అన్నారు. గత ప్రభుత్వం సొంత సొంత ప్రయోజనాల కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని కొంగర కలాన్‌లో నిర్మించడం వలన ప్రజలకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ...పదవీ వచ్చిందని ఇష్టం వచ్చినట్లు వ్యవహరించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవద్దన్నారు. రైతులకు సేవలందించాలన్నారు. రైతుల కష్టాలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. పార్టీకి సేవ చేస్తే పార్టీ గుర్తిస్తుందన్నారు. చేవెళ్లలో డిజిటల్ లైబ్రరీకి కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌కు విన్నవించారు. నూతనంగా ఎన్నికైన చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం అందరితో కలిసిమెలిసి ఉంటూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, మల్గారి జనార్దన్ రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగి రెడ్డి, మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, గ్రేటర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి అశ్వక్, నర్సింగ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి సుజాత, చేవెళ్ల, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి మహేందర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, మాజీ సర్పంచులు రమేష్ గౌడ్, ధావల్గారి గోపాల్ రెడ్డి, ఎండీ జహంగీర్, ముడిమ్యాల సోసైటి వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, మాజి ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, డైరెక్టర్లు మున్నూరు జనార్దన్, పడాల లలిత, మల్లేష్, అనీఫ్, సత్యనారాయణ, యాదిరెడ్డి, నరేందర్, మొయినాబాద్ పీఏసీ చైర్మెన్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పట్నం రాంరెడ్డి ఉన్నారు.

## ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు బకాయి ఉన్న డీఏలను వెంటనే ప్రకటించండి



**హైదరాబాద్, సెప్టెంబర్ 19(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్లకు ధరల సూచిక ఆధారంగా పెంచవలసిన కరువు భత్యము 5 విడతలు ప్రభుత్వం ప్రకటించవలసి ఉన్నది. గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా ఉద్యోగస్తులకు,పెన్షనర్లకు డిఏలు ఇవ్వకుండా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తునే ఉంది.ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా డిఏలు ప్రకటిస్తామని చెప్పి ఇప్పుడేమో ఇచ్చిన హామీని విస్మరిస్తున్నది. ఒకవైపు ఉద్యోగస్తులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అనేది ప్రకటనలకే పరిమితమవుతుంది. ప్రభుత్వం ఏర్పడి 10 నెలలైనా ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన డిఏల విషయమై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఉద్యోగ సంఘాలు పెన్షన్ల సంఘాలు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోకపోవడం సరైన విధానం కాదు. గతంలో కూడా 5 డిఏలు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టి ఉద్యోగస్తులను, పెన్షనర్లను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వం మనుగడ లేకుండా పోవడం జరిగింది. ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వెంటనే ప్రభుత్వ పెద్దలు డిఏల విషయం నిర్ణయం తీసుకొని దీపావళి కానుకగా తీపి కబురు అందించాలని కరీంనగర్ జిల్లా పిఆర్‌టియుటిఎస్ మాజీ అధ్యక్షులు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జాలి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మరోమారు రోడ్డెక్కిన గ్రూప్‌-1 అభ్యర్థులు

- ఆందోళనకు బండి సంజయ్‌ తదితరుల మద్దతు
- చలో సెక్రటేరియట్‌ను అడ్డుకున్న పోలీసులు
- బండి సంజయ్‌ అరెస్ట్‌..బిజెపి అఫీస్‌కు తరలింపు



**హైదరాబాద్‌, అక్టోబర్‌ 19 (జనంసాక్షి) :** గ్రూప్‌ 1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్‌ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్‌ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్‌ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్‌ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్‌ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్‌ వద్ద పోలీసులు అరెస్ట్‌ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్‌ మండిపడ్డారు. మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్‌ వన్‌ అభ్యర్థులను డీజీపీ జితేందర్‌ హెచ్చరించారు. గ్రూప్‌ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్‌ 1 మెయిన్స్‌ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే శుక్రవారం ఆందోళనను అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టు కు వెళ్ళాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ డీజీపీ జితేందర్‌ వార్నింగ్‌ ఇచ్చారు. కాగా.. గ్రూప్‌ వన్‌ మెయిన్స్‌కు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21 నుంచి 27 వరకు గ్రూప్‌ వన్‌ మెయిన్స్‌ పరీక్షలు జరగనున్నాయి. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మరోవైపు గ్రూప్‌-1 ప్రిలిమినరీ పరీక్ష తుది కీలో తప్పులు ఉన్నాయని, అందువల్ల ఆ పరీక్షను రద్దు చేసి మెయిన్స్‌ పరీక్ష నిర్వహించకుండా అడ్డుకోవాలని కోరుతూ హైకోర్టు డివిజన్‌ బెంచ్‌లో అప్పీలు దాఖలైన విషయం తెలిసిందే. ఫైనల్‌ కీలో తప్పులు ఉండటంతోపాటు వివిధ కారణాలతో ప్రాథమిక పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సింగిల్‌ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్‌ పిటిషన్లను హైకోర్టు డివిజన్‌ బెంచ్‌ కొట్టివేసింది. సింగిల్‌ బెంచ్‌ ఇచ్చిన తీర్పును డివిజన్‌ బెంచ్‌ సమర్థించింది. చివరి నిమిషంలో పరీక్ష రద్దు సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది.

# పుస్తకాలు చదివే సంస్కృతి పెరగాలి

- డిసెంబర్‌19 నుంచి 29 వరకు పుస్తక మహోత్సవం
- 37వ హైదరాబాద్‌ బుక్‌ఫెయిర్‌ పోస్టర్‌ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



**హైదరాబాద్‌, అక్టోబర్‌ 19 (జనంసాక్షి) :** నేటి సమాజంలో పుస్తకాలు చదివే సంస్కృతి మరింత పెరగాలని తెలంగాణ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన క్యాంప్‌ ఆఫీస్‌లో 37వ హైదరాబాద్‌ బుక్‌ ఫెయిర్‌ పోస్టర్‌ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏటా హైదరాబాద్‌లో జరిగే బుక్‌ ఫెయిర్‌ సమాజంలో పుస్తకాలు చదివే సంస్కృతిని పెంచుతోందన్నారు. ఈ ఏడాది డిసెంబర్‌ 19 నుంచి 29 వరకూ ఎన్టీఆర్‌ స్టేడియంలో పదిరోజుల బుక్‌ ఫెయిర్‌ జరుగుతుందని, ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అనుకూలంగా హైదరాబాద్‌ నగరంలో పుస్తక మహోత్సవం నిర్వహించే ఆనవాయితని కొనసాగించడం హర్షనీయం అని బుక్‌ ఫెయిర్‌ నిర్వహకులను అభినందించారు. పదిరోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పుస్తక ప్రియులు, విద్యార్థులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధ్యక్షులు యాకూబ్‌ మాట్లాడుతూ బుక్‌ఫెయిర్‌ నిర్వహణకు సహకారం అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుక్‌ఫెయిర్‌లో ప్రచురణ కర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బుక్‌ ఫెయిర్‌ జనరల్‌ సెక్రటరీ ఆర్‌.వాసు మాట్లాడారు. బుక్‌ఫెయిర్‌లో విజిటర్లకు, రచయితలకు, స్టాల్‌ నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సుమారు 250కు పైగా జాతీయ, అంతర్జాతీయ పబ్లిషర్లు పాల్గొంటారని, పదిలక్షలకుపై పైగా జనం విజిట్‌ చేస్తారని తెలిపారు. విద్యార్థులకు తమ ఐడీ కార్డులతో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని ఆయన వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో కోశాధికారి నారాయణ రెడ్డి, వైస్‌ ప్రెసిడెంట్లు కె. బాల్‌రెడ్డి, శోభన్‌ బాబు, జాయింట్‌ సెక్రటరీలు కె.సురేశ్‌, ఎం.సూరిబాబు, ఈసీ సభ్యులు జనార్ధన్‌ గుప్తా విజయారావు, మధుకర్‌, కోటేశ్వర రావు, శ్రీకాంత్‌, శ్రీనివాసరావు, సాంబశివరావు, స్వరాజ్‌ కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు అగ్రనేత సుజాత అరెస్టు వార్త పచ్చి అబద్దం

- మావోయిస్టు పార్టీ ప్రకటన

**వరంగల్‌, అక్టోబర్‌ 19 (జనంసాక్షి) :** మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యురాలు కామ్రేడ్‌ సుజాత ఎలియాస్‌ మైనా భాయి అరెస్టయ్యిందంటూ కొద్ది రోజులుగా జరిగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ ఖండించింది. ప్రజలపై మానసిక దాడులు చేస్తూ, భయాందోళనలు సృష్టించడానికే కా.సుజాత అరెస్టు అయినట్లుగా బూటకపు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ దక్షిణ్‌ సబ్‌ జోనల్‌ బ్యూరో అధికార ప్రతినిధి సమత ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ బూటకపు (గోదీ) ప్రచారలను ఖండించాలని, బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కగార్‌ పేరుతో జరుపుతున్న సాముహిక హత్యలకు- అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల దోపిడీ ప్రయోజనాలకు అడ్డంకిగా మారిన భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)ని నిర్మూలించడానికి కేంద్ర, చత్తీస్‌ గడ్‌ రాష్ట్రంలో బిజెపి, తెలంగాణలో కాంగ్రెస్‌ ఒక్కటై ఆపరేషన్‌ కగార్‌ ను కేంద్ర హోమ్‌ మంత్రి అమిత్‌ షా నాయకత్వంలో 11 రాష్ట్రాల ముఖ్య మంత్రులు, పోలీసు ఉన్నత అధికారులతో ప్రత్యేక సమావేశం జరిపి 2026 మార్చి వరకు మావోయిస్టులను నామ రూపాలు లేకుండా చేస్తామని డేట్‌ ప్రకటించారని, ఉద్యమంపై, ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొంటున్న వారిపై సామ, దాన, దండోపాయాలు అమలు చేస్తున్నారని, పార్టీపై దుష్ప్రచారం, అబద్దాలు, వక్రీకరణాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. అందులో భాగంగానే ప్రజలపై మానసిక దాడులు చేస్తూ, భయాందోళనలు సృష్టించడానికి కా.సుజాత అరెస్టు అయినట్లుగా బూటకపు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. అరెస్టు దుష్ప్రచారం ప్రభుత్వాలు పన్నిన కుట్ర మాత్రవేని, విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి విప్లవ ప్రజలపై పాలక వర్గాలు దాడులను కొనసాగిస్తున్నాయి. అందులో భాగమే నేడు జరగుతున్న తప్పుడు ప్రచారం. పీడిత ప్రజల నాయకత్వంపై కొనసాగిస్తున్న దుష్ప్రచారాన్ని, ప్రజల్లో గందర గోళాన్ని సృష్టించడాన్ని తక్షణం నిలిపి వేయాలని డిమాండ్‌ చేశారు.

# మక్తల్‌ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి డాక్టరేట్‌




**హైదరాబాద్‌, అక్టోబర్‌ 19 (జనంసాక్షి) :** మక్తల్‌ నియోజకవర్గం ఎమ్మెల్యే, సమాజ సేవకుడు వాకిటి శ్రీహరికి అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది. అమెరికాలోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆయన ప్రజాసేవ, రాజకీయ ప్రస్థానం, విద్యారంగంలో చేసిన కృషి, ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లు సంభవించినప్పుడు ప్రమాదంలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేస్తూ తన సొంత వాహనాల్లోనే ఆసుపత్రికి తరలించి ఎందరినో ప్రాణాలను కాపాడినటువంటి సమాజ సేవకుడు, కరోనా సమయంలో అనాథలు, పేద కుటుంబానికి సంబంధించిన ఎంతో మంది కరోనా వ్యాధితో ప్రాణాలను కోల్పోయినప్పుడు తానే సొంత ఖర్చుతో తాను దగ్గరుండి కోవిడ్‌ కిట్టు ధరించి అంత్యక్రియలు నిర్వహించిన మహోన్నత సేవకుడు, కరోనా సమయంలో రవాణా వ్యవస్థ నిర్వీరమైనప్పుడు వివిధ రాష్ట్రాలకు చెందినటువంటి వలస కూలీలకు నిత్యవసర సరుకులను అందించినటువంటి నాయకుడు, ఎంతోమంది నైపుణ్యత కలిగిన గ్రామీణ క్రీడాకారులకు చేయూతను అందించి రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభావంతులను చేసిన ఘనత ఆయనకే దక్కింది. గత దశాబ్దాల పాటు సర్పంచు స్థాయి నుండి నేటి ఎమ్మెల్యే స్థాయి వరకు ఆయన బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు పాటుపడినటువంటి నాయకుడు, రెడ్‌ క్రాస్‌ సంస్థకు ఇప్పటికీ 34 సార్లు రక్తదానం చేశారు. పేదింటి కుటుంబంలో చనిపోయినటువంటి వారికోసం దహన సంస్కారాలకు 25 సంవత్సరాలుగా ఆర్థిక సాయం అందజేయడం చేయడం జరుగుతుంది, బ్రతికున్నప్పుడే కాదు చనిపోయిన శవాలు కూడా వాసన రావద్దని దూర ప్రాంతంలో ఉన్నటువంటి వాళ్ళ కుటుంబ సభ్యులు వచ్చేంతవరకు ఎన్నో డెడ్‌ బాడీ ఫ్రీజర్‌ బాక్స్‌ లని మక్తల్‌ లో ఉంచడం జరిగింది ఫలితం కోసం ఆశించొద్దు పని చేసుకుంటూ పోతే ఫలితం దానంతట అదే వస్తుందనేది నమ్మినటువంటి నాయకుడు ఇప్పటికీ మరియు మానవతా విలువలను పరిగణనలోకి తీసుకుని ఈ గౌరవం అందించిన విశ్వవిద్యాలయ సెనెట్‌, అవార్డు కమిటీ ప్రకటించింది. సాధారణ కుటుంబంలో పుట్టిన వాకిటి శ్రీహరి కష్టపడే నైపుణ్యం, పట్టుదల, నిబద్ధతతో ఉన్నత శిఖరాలను చేరుకున్నారు. చిన్నతనం నుండి ఎదుర్కొన్న సవాళ్లను సమర్థవంతంగా అధిగమిస్తూ, ఆయన ఎంతో స్ఫూర్తిదాయకంగా ఎదిగారు. ప్రజల సమస్యలను ఎదుర్కొని వాటికి పరిష్కారాలు కనుగొనే నిబద్ధతతో వాకిటి శ్రీహరి మక్తల్‌ నియోజకవర్గంలో ఒక ప్రభావవంతమైన నాయకునిగా గుర్తింపు పొందారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆయన నేతృత్వంలో విజయవంతంగా అమలు చేయబడ్డాయి. ప్రజల పట్ల ఆయన చూపించే సేవా భావం, నిస్వార్థ ధోరణి ఆయనను ప్రత్యేక నాయకునిగా నిలిపాయి. వాకిటి శ్రీహరి విద్యాసాధన, విద్యా రంగంలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అవకాశాలు కల్పించడం, సాంఘిక సమానత్వం, వైద్యం, మహిళా సాధికారత, మరియు పేదలకు సాయం చేయడంలో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమైనది. అనేక సామాజిక కార్యక్రమాల్లో ఆయన పాత్ర ప్రముఖంగా ఉంది. ఆయన మానవతా విలువలు, సమాజానికి అందించిన సేవలు విశేషంగా నిలిచాయి.వారి సమగ్ర జీవితం, ప్రజలకు అందించిన సేవలను గౌరవిస్తూ, ఈ ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను 2024 అక్టోబర్‌ 19న పుదుచ్చేరి, తమిళనాడులో జరిగిన కన్వొకేషన్‌లో వాకిటి శ్రీహరి సత్కరించారు. ఈ గౌరవం వలన వాకిటి శ్రీహరి కృషికి మరింత గుర్తింపు లభించింది. గతంలో ఇలాంటి డాక్టరేట్‌ను నందమూరి తారక రామారావు, కమల్‌ హాసన్‌, ఇతర ప్రముఖులకు కూడా అందించారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో పథకాలు సాధించిన పారమిత విద్యార్థులు



**కరీంనగర్‌ బ్యూరో, అక్టోబర్‌ 19 (జనంసాక్షి) :** స్పోర్ట్స్‌ ఫర్‌ ఆల్‌ (యస్‌ఎఫ్‌ఎ), హైదరాబాద్‌ వారి ఆధ్వర్యంలో ఈ నెల 16 వ తేదీన హైదరాబాద్‌ లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి ఆర్చరీ (బాలికల విభాగం) పోటీలలో స్థానిక నగరంలోని పద్మనగర్‌, పారమిత హెరిటేజ్‌ పాఠశాలకు చెందిన విద్యార్థినులు టి.హరిణి, టి. హర్షితలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రజత, కాంస్య పథకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంతరావు తెలిపారు. 9వ తరగతికి చెందిన హరిణి అండర్‌ 15 బాలికల విభాగంలో రజత పథకం, 7వ తరగతికి చెందిన హర్షిత అండర్‌ 13 బాలికల విభాగంలో కాంస్య పథకం సాధించారు. రాష్ట్రస్థాయిలో పథకాలు గెల్చుకున్న విద్యార్థినులను పాఠశాల చైర్మన్‌ డా. ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్‌ ప్రసూన, అనూకర్‌ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్‌, వినోద్‌ రావు, రమణ, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్‌ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవాని, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు గోలి సుధాకర్‌, యస్‌. రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌ జిల్లాలో దారుణం

- మహిళను ఆటోలో ఎక్కించుకుని అత్యాచారం

**నిజామాబాద్‌, అక్టోబర్‌19 (జనంసాక్షి) :** నిజామాబాద్‌ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళపై నలుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆటోలో మహిళను ఎక్కించుకుని తీసుకెళ్లి వారు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. శనివారం ఉదయం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటరిగా ఉన్న మహిళను పలువురు వ్యక్తులు ఆటోలో నిజామాబాద్‌ బస్టాండ్‌ వద్ద ఎక్కించుకున్నారు. అక్కడి నుంచి డిచ్‌పల్లి ప్రాంతానికి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలు నగరానికి చేరుకుని శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఒకటో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారు డిచ్‌పల్లికి చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధిత మహిళను వెంటబెట్టుకుని ఘటనాస్థలికి తీసుకెళ్లి పోలీసులు పరిశీలించారు. బస్‌స్టాండ్‌ వద్ద ఆటోకు సంబంధించిన వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# పట్టభద్రుల ఉజ్వల భవిష్యత్తుపై తోడ్పాటునందిస్తా..



**కరీంనగర్‌ బ్యూరో, అక్టోబర్‌ 19 (జనంసాక్షి) :** పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందించి అమలు చేయడానికి కృషి చేయడంతో పాటు వారికి ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఉంటానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్‌ వి. నరేందర్‌ రెడ్డి శనివారం రోజు కరీంనగర్లో పలు పాఠశాలలను, కళాశాలలను సందర్శించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పలు ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొని మాట్లాడి రానున్నటువంటి పట్టభద్రుల శాసనసభ శాసనమండలి ఎన్నికలలో ప్రతి ఒక్క అర్హత కలిగిన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని సామాజిక వాతావరణాన్ని నెలకొల్పి అభివృద్ధికి అండగా నిలవాలని, ఉత్తమంగా వ్యవహరించి సమాజానికి తోడ్పాటు అందించే విధంగా ఎదగాలని కోరారు. ప్రస్తుత సమాజంలో పట్టభద్రులకు ఉద్యోగాల కల్పన విషయంలో ఆలస్యం జరిగిన వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తానని వారికి ఉద్యోగాలను కల్పిస్తామని తెలిపారు. ప్రవేట్‌ యాజమాన్యాలతో మాట్లాడి పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్‌ కార్డులను జారీ చేయడానికి కృషి చేస్తా అన్నారు. విద్యారంగంలో నూతన ఉరవడిని తీసుకొచ్చే అవసరం ఎంతగానో ఉందని విద్యను వ్యాపారం చేయకుండా సమాజ అభివృద్ధికై వ్యాప్తి చేయాలని కోరారు. వచ్చే జూన్‌ మాసంలో ఉమ్మడి కరీంనగర్‌, నిజామాబాద్‌, అదిలాబాద్‌, మెదక్‌ నియోజకవర్గాలలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అల్ఫోర్స్‌ విద్యాసంస్థల వారి తరఫున ఉచిత కోచింగ్‌ శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తానని చెప్పారు. అదేవిధంగా పోటీ పరీక్షల ఆశావాహుల సౌకర్యార్థమై ఈ దీపావళి పర్వదినాన ప్రత్యేక ఆప్‌ ను ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఆశావాహులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ఉద్యోగ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని వారు సూచించారు. ఉత్తర తెలంగాణను అన్ని రంగాలను అగ్రగామిగా నిలిపి హైదరాబాద్కు దీటుగా అభివృద్ధి పరిచి ఆర్థిక వనరులను పెంపొందించడంలో కీలకంగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పలు విద్యాసంస్థల యజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేవంత్‌ సర్కార్‌కు ‘బండి’ అండ

- ప్రభుత్వాన్ని కాపాడేందుకు తంటాలు
- ట్విట్టర్‌ వేదికగా కెటిఆర్‌ విమర్శలు
- మద్యం ధరలపై ధ్యా తప్ప రేవంత్‌కు మరోటి లేదని ఎద్దేవా



**హైదరాబాద్‌, అక్టోబర్‌ 19 (జనంసాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ స్పందించారు. రేవంత్‌ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్‌ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్‌ వేదికగా కేటీఆర్‌ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్‌ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌ ప్రశ్నలు సంధించారు. ముఖ్యమంత్రి సీటు నుంచి రేవంత్‌ రెడ్డిని దించేందుకు కాంగ్రెస్‌ మంత్రులే కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్‌ అన్నారు. వారు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని.. మూసీ, హైడ్రా, గ్రూప్‌- 1 విషయంలో సీఎం రేవంత్‌ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. హైడ్రా, గ్రూప్‌-1 పరీక్షల ఆందోళలను మంత్రులు తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్‌ ఘాటుగా స్పందించారు. రేవంత్‌ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్‌ తపిస్తున్నారని, తెలంగాణలో ఉన్నది బీజేపీ అనుబంధ ప్రభుత్వంలా కనిపిస్తోందంటూ కేటీఆర్‌ చురకలు అంటిస్తూ ట్వీట్‌ చేశారు. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు లేదని బీఆర్‌ఎస్‌ నేత కేటీఆర్‌ మరో ట్వీట్‌ చేశారు. మందుపై ఉన్న ధ్యాస మంచి బోధన, మందుబిళ్లలు, మూసీ బాధితులు, మంచినీళ్లపై లేదన్నారు. అలాగే పింఛన్ల పెంపుపై సీఎంకు శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతు భరోసా పెంపుపై లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్‌ఎస్‌ ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా ధరలు పెంచేస్తున్నారని కేటీఆర్‌ ఆగ్రహించారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం తీరు పెంచుకో - దంచుకో - పంచుకో అన్న చందంగా ఉందని విమర్శించారు. నేడు మద్యం ధరల పెంచారని, రేపు ఏం పెంచుతారో, ఎంతెంత వసూలు చేస్తారో చూడాలంటూ ట్విటర్‌ వేదికగా కేటీఆర్‌ విమర్శించారు.

# ముగ్గురు యువకులకు శిరోముండనం

- యువకుడి ఆత్మహత్యా యత్నం
- పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు

**నాగర్‌కర్నూల్‌, అక్టోబర్‌19 (జనంసాక్షి) :** జిల్లాలో అమానుషం చోటు చేసుకుంది. ఓ కేసు విషయంలో లింగాల పోలీస్‌ స్టేషన్‌కు వచ్చిన ముగ్గురు యువకులతో ఓ ఎస్సై దురుసుగా ప్రవర్తించాడు. తన ముందే ఓ యువకుడు తల దువ్వుకున్నాడని కోపంతో ఊగిపోయిన ఎస్సై.. ముగ్గురు యువకులకు గుండు గీయించాడు. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. నాగర్‌కర్నూలు జిల్లా లింగాల వద్ద ఓ పెట్రోల్‌ బంక్‌ సిబ్బందితో ముగ్గురు యువకులకు ఇటీవల గొడవ జరిగింది. దీనిపై పెట్రోల్‌ బంక్‌ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముగ్గురు యువకులను పోలీస్‌ స్టేషన్‌కు పిలిపించిన ఎస్సై జగన్మోహన్‌ రెడ్డి.. వారికి వార్నింగ్‌ ఇచ్చాడు. ఆ సమయంలో ఓ యువకుడు తల దువ్వుకోవడంతో ఎస్సై సీరియస్‌ అయ్యాడు. నా ముందే తలదువ్వకుంటావా అని వారిపై కోపంతో రెచ్చిపోయాడు. వెంటనే ముగ్గురు యువకులకు గుండు గీయించాడు. ఇలా అందరి ముందు గుండు గీయించడంతో ముగ్గురు యువకులు మనోవేదనకు గురయ్యారు. వారిలో నితీశ్‌ అనే యువకుడు తీవ్ర మనస్తాపం చెందాడు. తన పరువు పోయిందని భావించి ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అతడిని నాగర్‌కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నితీశ్‌ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా ఇద్దరు యువకులను ఊరు విడిచి హైదరాబాద్‌ వెళ్లిపోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. అయితే ఇంత జరిగినప్పటికీ ఆ పోలీసులు మాత్రం తమ బుద్ధిని పోనిచ్చుకోలేదు. ఈ వివరాలు ఎక్కడా వెల్లడించవద్దంటూ హుకుం జారీ చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370